
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 310, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 13 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-

## మండలిలో మాటల యుద్ధం..

### బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, మిగతా..2లో

## నిన్న 'అథెంటికేషన్', ఈ రోజు 'ప్రివిలేజ్'...

మీడియాపై రాహుల్ గాంధీ అసహనం

మీడియా ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ

ప్రివిలేజ్ మోషన్ గురించి ప్రశ్నించడంతో అసహనానికి గురి



హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ మీడియా ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అధికార పక్షం ప్రివిలేజ్ మోషన్ (సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం) ప్రవేశపెట్టే మిగతా..2లో

## బంగ్లాదేశ్ ఎన్నికలు... ఢాకాలో ఓటు హక్కును వినియోగించుకున్న ముహమ్మద్ యూనస్



మొత్తం 299 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు

షేక్ హసీనా పార్టీ లేకుండా తొలిసారి జరుగుతున్న ఎలెక్షన్స్

2లో



## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

'తెలంగాణకు బీఆర్ఎసే శ్రీరామరక్ష'

తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయి, అన్నీ గమనిస్తున్నారు

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ బలంగా ఉంది

'ఈ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏం లేదు

వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి అని పెద్దలు చెప్తారు

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయని, అన్నీ గమనిస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ మిగతా..2లో

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం



ప్రత్యేకప్రతినిధి నేటి శుభోదయ: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ శ్రీమతి సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో శ్రీ జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీ లకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## విద్యాసంస్థల్లో వసతులకు ప్రతిపాదనలు..

# త్వరలో పనులు పూర్తి

రాష్ట్రంలోని పలు విద్యాసంస్థల్లో వసతుల కోసం ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపాం

పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు, పలు కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ప్రతిపాదన లేదు



అమరావతి: రాష్ట్రంలోని పలు విద్యాసంస్థల్లో వసతుల కోసం ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపామని.. త్వరలోనే పనులు పూర్తిచేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధాన మిచ్చారు. మిగతా..2లో

## మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై

# కేసు నమోదు

సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో జగ్గారెడ్డిపై కేసు నమోదు

ఇంకా జగ్గారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదు

జగ్గారెడ్డిపై బీఎన్ఎస్ 223,351,352,132,329,191(2) సెక్షన్లతో పాటు 215(1)(బి) సెక్షన్ల కింద కేసు నమోదు




సంగారెడ్డి: ఎన్నికల సంఘం ఆదేశాలతో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై కేసు నమోదైంది. సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో జగ్గారెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారని పోలీసులకు మిగతా..2లో

## ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి

# సౌకర్యాలు కల్పిస్తాం

- అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్



- రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తామన్న మంత్రి లోకేశ్
- కేంద్ర ప్రభుత్వ 'సాస్కి' పథకం ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నాలు
- నాలుగు క్యాంపస్‌ల శాశ్వత భవనాలకు అవసరమైన నిధుల వివరాలు వెల్లడి
- పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తామని హామీ

విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి

అమరావతి: రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీ మిగతా..2లో

# మూసీలో ముందడుగు..

# నిర్వాసితులకు పరిహారం

## నిర్వాసితులకు టీడీఆర్ రూపంలో పరిహారం

ఫేజ్1 బీలో ఉస్మాన్‌సాగర్ గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి

- తొలిదశలో 21 కి.మీ. మేర సుందరీకరణ పనులు
- ఫేజ్1 ఏలో హిమాయత్ సాగర్ గాంధీ సరోవర్



హైదరాబాద్: మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇన్నాళ్లూ మూసీ అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా మారిన భూ సమీకరణకు మార్గం సుగమమైంది. నది సుందరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియను ప్రారంభించింది. హైదరాబాద్ జిల్లాలోని గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో సుమారు 55 ఎకరాల భూములను సేకరించనుంది. ఈమేరకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. భూ నిర్వాసితులకు భూ బదలాయింపు హక్కు (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్‌టీడీఆర్) రూపంలో పరిహారం మిగతా..2లో



## గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు రండి.. రాజ్‌నాథ్‌కు రేవంత్ ఆహ్వానం

దిల్లీ: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో ఆయన భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్రమంత్రిని సీఎం ఆహ్వానించారు. ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలో దీన్ని చేపడుతున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమంలో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపడుతున్నామని తెలిపారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు రాజ్‌నాథ్‌కు రేవంత్ వివరించారు.

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా

# చేదు జ్ఞాపకాలే మిగిలాయి



తెలంగాణ వచ్చినా ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం జరిగిందన్న కవిత

బడ్జెట్ లో ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్

త్వరలోనే కొత్త రాజకీయా పార్టీ పెడతామని వెల్లడి

హైదరాబాద్: కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం మిగతా..2లో

## పవన్ కల్యాణ్‌ను కలిసిన నందమూరి బాలకృష్ణ, నాగబాబు!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు వేర్వేరుగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు ప్రస్తుత పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించినట్లుగా సమాచారం. ఆ తర్వాత నాగబాబు కూడా సోదరుడిని కలిశారు. అంతకుముందు, శాసనసభలో మంత్రి లోకేశ్, నందమూరి బాలకృష్ణ పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. బాలకృష్ణ ఏదో చెబుతుండగా లోకేశ్ ఆసక్తిగా వింటున్నట్లు కనిపించింది. ఇదిలా ఉండగా, గిద్దలూరు నియోజకవర్గం సమస్యలపై పవన్ కల్యాణ్‌కు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.

## చంద్రుడిపై గల్లంతైన నాటి స్పేస్ క్రాఫ్ట్ మిస్టరీని తేల్చేసిన కృత్రిమ మేధ!

ఢిల్లీ: చంద్రుడిపై విజయవంతంగా దిగిన తొలి మానవరహిత స్పేస్ క్రాఫ్ట్ 'లూనా 9' ఆచూకీని ఎట్టకేలకు గుర్తించామని అంతరిక్ష పరిశోధకులు తాజాగా వెల్లడించారు. 1966 ఫిబ్రవరి 3న అప్పటి సోవియట్ యూనియన్ ఈ స్పేస్ క్రాఫ్ట్ ను అంతరిక్షంలోకి పంపించింది. చంద్రుడిపై విజయవంతంగా దిగిన ఈ వ్యోమనౌక.. చంద్రుడి ఉపరితలానికి సంబంధించి కీలకమైన వివరాలను పంపించింది. అయితే, ఇది కేవలం మూడు రోజుల పాటే పనిచేసింది. ఆ తర్వాత ఆచూకీ లేకుండా పోయింది. ఈ స్పేస్ క్రాఫ్ట్ 'ఓసియానస్ ప్రొసెల్లారమ్' రీజియన్ లో ల్యాండైందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే, వ్యోమనౌక దిగిన కచ్చితమైన లొకేషన్ ను గుర్తించేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. 1966 నుంచి ఈ విషయంపై శాస్త్రవేత్తలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తాజాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఈ చిక్కుముడిని విప్పేసిందని యూకే, జపాన్ పరిశోధకులు తెలిపారు. నాసా తీసిన చిత్రాలను పరిశీలించి.. లూనా 9 చంద్రుడిపై దిగి గల్లంతైన చోటును ఏఐ గుర్తించిందని వివరించారు. ఓసియానస్ ప్రొసెల్లారమ్ రీజియన్ లో లూనా 9 దిగినట్లు భావిస్తున్న కొన్ని లొకేషన్లను ఎంపిక చేసిందని, ఈ ఫలితాలపై మరిన్ని పరిశోధనలు జరిపి కచ్చితమైన లొకేషన్ ను గుర్తిస్తామని ధీమా వ్యక్తం చేశారు. భారత్ కు చెందిన చంద్రయాన్ 2 ఆర్బిటర్ ద్వారా ఈ లొకేషన్లను పరీక్షించి చూస్తామని వివరించారు.

## బంగ్లాదేశ్ ఎన్నికలు... ఢాకాలో ఓటు హక్కును వినియోగించుకున్న ముహమ్మద్ యూనస్

బంగ్లాదేశ్ : ఏడాదికి పైగా తీవ్ర రాజకీయ అనిశ్చితిలో ఉన్న బంగ్లాదేశ్ లో ఈరోజు సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఏడాదిన్నర క్రితం షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆ దేశం రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. అప్పటి నుంచి ఆ దేశ పాలనను మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. మహమ్మద్ యూనస్ ఢాకాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల తర్వాత బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. మొత్తం 299 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1,981 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సుమారు 12.7 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. షెక్ హసీనా పార్టీ అవామీ లీగ్ ను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించిన సంగతి తెలిసిందే. దీంతో, ఆ పార్టీ లేకుండానే తొలిసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, జమాతే ఇస్లామీ కూటమి మధ్య ఉంది. షేక్ హసీనా ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత ఆ దేశంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు పలువురు హిందువులను దారుణంగా హత్య చేశారు. ఈ ఎన్నికల్లో జమాతే ఇస్లామీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే హిందువులపై దాడులు మరింత పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## హసీనా శకం ముగిశాక బంగ్లాదేశ్‌లో తొలిసారి నేడు ఎన్నికలు

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో 13వ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రారంభమైంది. గత 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న షేక్ హసీనా ప్రభుత్వం 2024లో భారీ విద్యార్థి ఉద్యమంతో కూలిపోయిన తర్వాత జరుగుతున్న తొలి జాతీయ ఎన్నికలు ఇవి. ప్రస్తుతం నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలు బంగ్లాదేశ్ భవిష్యత్తుతో పాటు భారత్‌కు కూడా అత్యంత కీలకంగా మారాయి. ఈ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), ఇస్లామిస్ట్ పార్టీ అయిన జమాతే ఇస్లామీ నేతృత్వంలోని కూటముల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. 17 ఏళ్ల ప్రవాసం తర్వాత తిరిగి దేశానికి వచ్చిన తారిఖ్ రెహమాన్ బీఎన్‌పీకి నాయకత్వం వహిస్తూ ప్రధాని పదవికి ప్రధాన పోటీదారుగా ఉన్నారు. ఉగ్రవాద నిరోధక చట్టం కింద షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడంతో ఆ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. హసీనా ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. హసీనా ప్రభుత్వ పతనం తర్వాత బంగ్లాదేశ్‌తో భారత్ సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2024 నాటి ఆందోళనల్లో నిరసనకారుల మృతికి సంబంధించిన కేసులో హసీనాకు మరణశిక్ష విధించినా, ఆమెను తమకు అప్పగించేందుకు భారత్ నిరాకరించడం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. మరోవైపు, యూనస్ మధ్యంతర ప్రభుత్వం చైనా, పాకిస్థాన్‌లతో సంబంధాలను బలోపేతం చేసుకుంటోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ ఎన్నికలను భారత్ నిశితంగా గమనిస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7:30 గంటలకు పోలింగ్ మొదలైంది. మొత్తం 300 స్థానాలకు గాను, ఒక అభ్యర్థి మరణంతో 299 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. దాదాపు 12.7 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల భద్రత కోసం సుమారు 9 లక్షల మంది సిబ్బందిని మోహరించారు. ఈ ఎన్నికలతో పాటే 'జులై చార్టర్'గా పిలిచే రాజకీయ సంస్కరణలపై ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరుగుతోంది. సాయంత్రం 4:30 గంటలకు పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభించి, శుక్రవారం నాటికి ఫలితాలు ప్రకటించే అవకాశం ఉంది.

## అదే ఊపుతో ముందుకెళ్లాలి

న్యూఢిల్లీ: రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతుందని, మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. దీంతో ఇదే ఊపుతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ముందుకెళ్లాలని ఖర్గే చెప్పారు. బుధవారం ఢిల్లీ వచ్చిన ఆయన నేరుగా తుగ్లక్ రోడ్డులోని అధికార నివాసానికి చేరుకున్నారు. సాయంత్రం 7 గంటల సమయంలో రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, మున్సిపల్ ఎన్నికలు, విజయావకాశాలపై సుమారు 30 నిమిషాల పాటు నేతలు చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ వంటి అంశాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని, మున్సిపల్ ఎన్నికల్లో ఈ అంశాలు పార్టీకి కలిసివస్తాయని రేవంత్ వివరించారు. 70 శాతానికిపైగా స్థానాల్లో విజయం సాధిస్తామని, మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటామని చెప్పారు. గెలిచిన మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ల పదవుల్లో బీసీ సామాజిక వర్గం, మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై కూడా ఖర్గే, రేవంత్ చర్చించినట్లు సమాచారం. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా కొద్దిసేపు ఖర్గే, రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయినట్లు తెలిసింది.

ఇటీవల రాజకీయ, పాలనా పరమైన అంశాలు బయటకు రావడంపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. పార్టీ యంత్రాంగం, ప్రభుత్వం మధ్య సమన్వయం దెబ్బతినకుండా చూసుకోవాలని, నేతల మధ్య విభేదాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని రేవంత్‌కు ఖర్గే హితబోధ చేసినట్లు సమాచారం. అదే సమయంలో బీఆర్ఎస్, బీజేపీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. ఒకవైపు బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూనే, మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ ఖర్గే దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి: కవిత

మొదటి పేజి తరువాయి

బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్ ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాతనం తెలంగాణ తత్వమని చెప్పారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్టేనని అన్నారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.

## ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం

అమరావతి: "నాపై విమర్శలు చేయాలనుకుంటే ఒక్క విషయంలో చేయవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిసినప్పుడు ఆయన బాంబే హౌస్‌లో ఒక కప్పు టీ ఇచ్చారు. దావోస్‌లో నా పుట్టినరోజున కాగ్నిజెంట్ వారు ఒక కేక్ ఇచ్చారు. అంతకుమించి మేం లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక కప్పు టీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం" అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వైసీపీకి సవాల్ విసిరారు. పరిశ్రమలకు భూముల కేటాయింపుల్లో ఎలాంటి అవినీతికి తావులేదని, తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆరోపణలకు ఆయన ఈ విధంగా ధీటుగా బదులిచ్చారు.

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలకు 99 పైసలకే భూముల కేటాయింపు అంశంపై వాడీవేడి చర్చ జరిగింది. గత 20 నెలల్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంవోయూలు), వాటి ధరల వివరాలపై వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు ప్రశ్నలు లేవనెత్తారు. విశాఖలో కోట్ల రూపాయల విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు 99 పైసలకే ఎలా ఇస్తారని వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై మంత్రి లోకేశ్ సమగ్రంగా సమాధానమిచ్చారు.

విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూమి

రాష్ట్రంలో కేవలం ఐదు విశ్వసనీయమైన (క్రెడిబులిటీ) కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఐజూ), కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు మాత్రమే ఈ ధరకు భూములు ఇచ్చామన్నారు. ఈ ఐదు కంపెనీల ద్వారా రాష్ట్రంలో సుమారు 65,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. ఉదాహరణకు, కాగ్నిజెంట్ మొదట 8,000 ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, భూమిపూజ సమయంలో ఆ సంఖ్యను 25,000కు పెంచిందని గుర్తుచేశారు.

ఏపీకి పరిశ్రమలు రాకూడదన్నదే వైసీపీ లక్ష్యం

వైసీపీ తీరుపై మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీకి పరిశ్రమలు రాకూడదని, పెట్టుబడులను తరిమేయాలనే ఏకైక లక్ష్యంతో వైసీపీ పనిచేస్తోందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని, అమర్ రాజా వంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారని విమర్శించారు. తాము 17 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి తీసుకొచ్చామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో రాబోతోందని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం

విశాఖలో బలమైన ఐటీ ఎకోసిస్టమ్ లేదని, దాన్ని నిర్మించడానికే ప్రభుత్వం తక్కువ ధరకు భూములు కేటాయిస్తోందని లోకేశ్ వివరించారు. 1994-2004 మధ్య చంద్రబాబు హైదరాబాద్‌లో ఐఎస్‌బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలకు తక్కువ ధరకే భూములు ఇవ్వడం వల్లే నేడు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందన్నారు. గుజరాత్‌లో టాటా నానో ఫ్యాక్టరీకి అప్పటి సీఎం నరేంద్ర మోదీ 99 పైసలకే భూమి ఇచ్చి మొత్తం ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో విశాఖను ఐటీ, జీసీసీ హబ్‌గా మార్చాలనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

ఆరోపణలు నిరూపించలేక వైసీపీ వాకౌట్

చర్చ సందర్భంగా, అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి ప్రభుత్వం భూములు కట్టబెట్టాలని చూస్తోందని వైసీపీ సభ్యులు ఆరోపించారు. ఈ ఆరోపణను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. తాము కేవలం ఐదు కంపెనీలకే 99 పైసలకు భూములు ఇచ్చామని, ఆరో కంపెనీ అయిన ఉర్సాకు భూములు కేటాయించినట్లు ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో వైసీపీ సభ్యులు, బొత్స సత్యనారాయణ నేతృత్వంలో నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు.

విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలే మా లక్ష్యం

విపక్ష సభ్యులు వాకౌట్ చేసిన అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. 2029 నాటికి ఒక్క విశాఖలోనే ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఒక ఐటీ ఉద్యోగం ద్వారా పరోక్షంగా మరో ఐదారుగురికి ఉపాధి లభిస్తుందని, దీనివల్ల విశాఖ ఆర్థిక వ్యవస్థకు ఏటా 10 బిలియన్ డాలర్ల మేర మేలు జరుగుతుందని వివరించారు. ప్రభుత్వానికి రెండు రూపాయల ఆదాయం తగ్గినా పర్వాలేదు కానీ, యువతకు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

ప్రతిపక్ష ఆరోపణలు సత్యదూరం

వైసీపీ సభ్యులు సత్యదూరమైన మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఛాలెంజ్ చేస్తే సమాధానం చెప్పలేక పారిపోవడం వారికి అలవాటేనని లోకేశ్ ఎద్దేవా చేశారు. భూముల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, అధికారుల కమిటీ, ఎస్ఐపీబీ, కేబినెట్ ఆమోదం తర్వాతే కేటాయింపులు చేస్తున్నామని తెలిపారు. క్లస్టర్ విధానంలో పరిశ్రమలను అభివృద్ధి చేస్తామని, ప్రతి పరిశ్రమ గ్రౌండింగ్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## మూసీలో ముందడుగు.. నిర్వాసితులకు పరిహారం

మొదటి పేజి తరువాయి

అందించాలని నిర్ణయించారు. సుందరీకరణలో సీఎం రేవంత్ లక్ష్యానికి అనుగుణంగా.. బాపూఘాట్ ప్రాంతాన్ని గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలి దశలో జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌ల నుంచి బాపూఘాట్ వరకు అభివృద్ధి చేయనున్నారు. ఫేజ్1ఏలో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కి.మీ, ఫేజ్1బీలో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్ల పరిధిలో భూసేకరణ చేపట్టి.. నదికి రెండు వైపులా మొత్తం 21 కి.మీ. మేర అభివృద్ధి చేయనున్నారు. పరీవాహక ప్రాంతంలో సరైన రెవెన్యూ పత్రాలు, పట్టా భూములున్న వారికి టీడీఆర్ సర్టిఫికెట్లను అందజేయనున్నారు. ఘన, జల వ్యర్థాలతో నిండిపోయిన నదిని మొదట శుభ్రం చేస్తారు. 2 మీటర్ల లోతు వ్యర్థాలు, పూడిక తీస్తారు. ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మిస్తారు. చుట్టూ మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను మళ్లించి.. 24/7 నదిలో పారేలా సుందరీకరిస్తారు. నడక మార్గాలు, సైకిల్ ట్రాక్‌లు, భూగర్భ జలాల రీచార్జ్ కోసం పార్కులు, వర్షపు తోటలు, గ్రీన్‌రూఫ్‌లు, బ్యాటరీ వాహనాలు, ఎలక్ట్రిక్ రిక్షాలు వంటివి ఉంటాయి. నైట్ ఎకానమీలో భాగంగా అమ్యూజ్‌మెంట్‌పార్క్, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్స్ వాటర్ స్పోర్ట్స్, వీధి వర్తకుల వ్యాపార సముదాయాలు, వంతెనలు, వినోద కేంద్రాలు, రెస్టారెంట్లు, క్రీడా సౌకర్యాలు, వాణిజ్య, రిటైల్ స్థలాలను అభివృద్ధి చేస్తారు.

## ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

అమరావతి: రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ) క్యాంపస్‌లలో పూర్తిస్థాయి, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. శాసనసభలో దీనిపై మాట్లాడిన ఆయన, ఈ క్యాంపస్‌ల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నిధుల కోసం ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రితో చర్చలు జరిపామని లోకేశ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'సాస్కీ' పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్‌లు) సిద్ధం చేస్తున్నామని, తద్వారా కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న నాలుగు క్యాంపస్‌లకు అవసరమైన నిధుల వివరాలను మంత్రి సభకు తెలియజేశారు. నూజివీడు క్యాంపస్‌లో పనులు పూర్తి చేయడానికి రూ.60 కోట్లు, అరకు వ్యాలీలో నిర్మాణాలకు రూ.40 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. అదేవిధంగా, ఒంగోలు క్యాంపస్‌కు రెండు దశల్లో కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పనులు పూర్తి చేయడానికి రూ.300 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శాశ్వత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలో తాత్కాలిక అకాడమీల కోసం వేర్వేరు జిల్లాలకు వెళ్లాల్సి వస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే విద్యార్థులు అక్కడే తమ కోర్సును పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని లోకేశ్ స్పష్టం చేశారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి, శాశ్వత సౌకర్యాలను ఏర్పాటు చేసి, విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో, పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేసే అవకాశంపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి, తగిన పరిశీలన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన సభకు హామీ ఇచ్చారు.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీబిజీ.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ

హైదరాబాద్: దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడుపుతున్నారు. ఈరోజు ఆయన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల అభివద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ క్రమంలో తదుపరి పనులు చేపట్టాలని కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పాల్వంచలో స్థలం గుర్తించామని తెలిపారు. ఓఎల్ఎస్ సర్వే, ఫీజబిలిటీ స్టడీ నిర్వహించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి, అదనంగా 249.82 ఎకరాలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కూడా కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి నిన్న రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తదితరులతో భేటీ అయ్యారు.

## మండలిలో మాటల యుద్ధం..

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. "మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు. అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "నేను ఛాలెంజ్ చేస్తున్నా. రండి చెక్ చేద్దాం" అంటూ బొత్సను చర్చకు ఆహ్వానించారు. ఈ చర్చలో పింఛన్ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో ఒక్క పింఛనూ తొలగించలేదని స్పష్టం చేశారు. 4.7 లక్షల మరణాల కారణంగా 2.7 లక్షల పింఛన్లు ఆగిపోయాయని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63.2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. మొత్తం మీద, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇరుపక్షాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో మండలిలో రాజకీయ వేడి కొనసాగుతోంది.

## నిన్న 'అథెంటికేషన్', ఈ రోజు 'ప్రివిలేజ్'...

మొదటి పేజి తరువాయి

(సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం) ప్రవేశపెట్టే అవకాశం ఉందన్న వార్తలపై ప్రశ్నించడంతో ఆయన అసహనానికి గురయ్యారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాలంటూ జర్నలిస్టులకు హితవు పలికారు. పార్లమెంట్ ప్రాంగణం వెలుపల తన కారు వద్దకు వస్తున్న రాహుల్‌ను మీడియా ప్రతినిధులు చుట్టుముట్టారు. ప్రివిలేజ్ మోషన్ గురించి స్పందన కోరగా, ఆయన ఒక్కసారిగా ఆగ్రహంతో స్పందించారు. "ప్రివిలేజ్ అనేది ఈరోజు మీ కోడ్ వర్డా? ఈ పదాన్ని మీకు ఈరోజే ఇచ్చారా? నిన్న 'అథెంటికేషన్' అన్నారు, 'ప్రివిలేజ్' అంటున్నారు. మీరేమీ పూర్తిగా బీజేపీ ఉద్యోగులు కాదు కదా. కాస్త నిష్పక్షపాతంగా పనిచేయడానికి ప్రయత్నించాలి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. "మీడియాగా మీకు ఒక బాధ్యత ఉంది, వృత్తి గౌరవాన్ని కాపాడాలి" అని ఆయన సూచించారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. భారతమాతను, దేశ ప్రయోజనాలను విదేశీ శక్తులకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఆధారం లేని ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ ఆయనపై ప్రివిలేజ్ మోషన్ తెస్తామని బీజేపీ ఎంపీలు హెచ్చరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ రాహుల్‌కు అండగా నిలిచింది. ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందంలో ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించే హక్కు ప్రతిపక్ష నేతకు ఉందని స్పష్టం చేసింది. కాగా, రాహుల్‌పై ప్రివిలేజ్ మోషన్ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, దీనికి బదులుగా ఆయనపై సబ్‌స్టాంటివ్ మోషన్ (వ్యక్తిగత ప్రాతిపదికన ఇచ్చే నోటీసు) ప్రవేశపెట్టే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచార

## విద్యాసంస్థల్లో వసతులకు ప్రతిపాదనలు.. త్వరలో పనులు పూర్తి: మంత్రి లోకేశ్

అమరావతి: రాష్ట్రంలోని పలు విద్యాసంస్థల్లో వసతుల కోసం ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపామని.. త్వరలోనే పనులు పూర్తిచేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానమిచ్చారు. పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు, పలు కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అక్కడి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు. దీనికి మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ప్రతిపాదన లేదని.. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తిరుపతిలో భక్తుల రాక పెరిగినందున తాగునీరు మరింత అవసరమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరు అందించే విషయాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. దీనికి మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్లు నీటిసరఫరాను పెంచుతామని చెప్పారు. బొబ్బిలి నియోజకవర్గంలో లోచర్ల శివదావలస ఎత్తిపోతల పథకంపై ఎమ్మెల్యే బేబినాయన ప్రశ్నించగా.. వైకాపా హయాంలో టెండర్లు రద్దు చేసి పనులు నిలిపివేశారని మంత్రి రామానాయుడు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగుల బదిలీపై పోలవరం ఎమ్మెల్యే బాలరాజు ప్రశ్నించారు. దీనికి మంత్రి సంధ్యారాణి సమాధానం చెప్పారు. వైకాపా ప్రభుత్వ హయాంలో కోర్టు కేసుల పరిష్కారానికి చొరవ తీసుకోనందువల్ల సమస్యలు వచ్చాయన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై కేసు నమోదు

మొదటి పేజి తరువాయి

కలిగించారని నిన్న(బుధవారం) రాత్రి 9గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారి వినయ్ కుమార్. జగ్గారెడ్డిపై బీఎన్ఎస్ 223,351,352,132,329,191(2) సెక్షన్లతో పాటు 215(1)(బి) ఫైర్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఏ1గా జగ్గారెడ్డి, ఏ2గా అడ్డు అలియాస్ హమీద్‌లను చేర్చారు. దీనిపై సీఐ శివకుమార్ వివరణ ఇచ్చారు. అడ్డు అలియాస్ హమీద్ అనే వ్యక్తి పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ తీసుకుని తరచుగా వస్తుండటంతో రావొద్దని చెప్పామని సీఐ శివకుమార్ స్పష్టం చేశారు. అయినా మాట వినకుండా ఎన్నికల సిబ్బందిని బెదిరించి ప్రశాంత వాతావరణానికి ఇబ్బంది కలిగించారని, గేటు వద్ద కూడా పోలీసులు, సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడన్నారు. విధి నిర్వహణలో ఉన్న సీఐ శివకుమార్ అతన్ని వారించడంతో తాను జగ్గారెడ్డి మనిషినని చెప్పాడని, తననే ఆపుతావా.. ఎన్నికలు ఎలా జరుగుతాయో చూస్తానని బెదిరించాడన్నారు. విషయం జగ్గారెడ్డికి తెలియడంతో ఆయన తన అనుచరులతో ఇంద్రానగర్ పోలింగ్ కేంద్రానికి వచ్చారని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అక్కడ విషయాన్ని పెద్దది చేశారన్నారు. అంతటితో ఆగకుండా తనపై దాడి చేసేందుకు యత్నించారని సీఐ శివకుమార్ తెలిపారు.

ఇంకా జగ్గారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదు

జగ్గారెడ్డిని పోలీసులు ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ ప్రశ్నించారు. నిన్న జగ్గారెడ్డితో ఉన్నది గోల్కొండ రౌడీ షీటర్లేనని, కౌంటింగ్ సందర్భంగా తమపై దాడులు జరిగే ప్రమాదముందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు రక్షణ కల్పించలని డీజీపీని కోరామన్నారు.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.

మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని అన్నారు. శేరిలింగపల్లి నియోజకవర్గం నుంచి విజయ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడాన్ని కేటీఆర్ స్వాగతించారు. దీనిలో భాగంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీ మారినా, కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే లేనప్పటికీ హైదరాబాద్ మొత్తంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ బలంగా ఉందన్నారు కేటీఆర్. 'ఈ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏం లేదు. వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి అని పెద్దలు చెప్తారు. అందుకే ఈ రాష్ట్రానికి శ్రీ రామ రక్ష బిఆర్ఎస్ మాత్రమే. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఒకే ఒక విషయం చెప్పాను. ఓటు ఎవరికి వెయ్యాలి, ఎందుకు వెయ్యాలో ఆలోచన చెయ్యండని. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో ఎగిరేది మాత్రం గులాబీ జెండానే. గ్రేటర్ హైదరాబాద్ లో కొందరు నాయకులు పార్టీ మారిన, కార్యకర్తలు మాత్రం బిఆర్ఎస్ లోనే ఉన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ లేదు. కేసీఆర్ హయంలో శాంతి భద్రతలు అద్భుతంగా ఉండేవి' అని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన బండ్ల గణేశ్

అమరావతి: సినీ నిర్మాత బండ్ల గణేశ్ గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తాను మొక్కుకున్న మొక్కును ఇటీవల తిరుమలకు పాదయాత్రగా వెళ్లి చెల్లించుకున్న నేపథ్యంలో, ఈ భేటీ జరిగింది. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును కలిసిన బండ్ల గణేశ్, ఆయనకు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టు చేసి జైలుకు పంపినప్పుడు బండ్ల గణేశ్ ఒక సంకల్పం తీసుకున్నారు. చంద్రబాబు జైలు నుంచి విడుదలై, తిరిగి ముఖ్యమంత్రి అయితే తిరుమలకు నడిచి వస్తానని మొక్కుకున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించి, చంద్రబాబు నాలుగోసారి సీఎం కావడంతో తన మొక్కు తీర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో 'సంకల్ప యాత్ర' పేరుతో జనవరి 19న షాద్‌నగర్‌లోని తన ఇంటి నుంచి పాదయాత్ర ప్రారంభించారు. మొత్తం 23 రోజుల పాటు 535 కిలోమీటర్లు నడిచి, ఫిబ్రవరి 10న తిరుమల చేరుకున్నారు. రెండు రోజుల క్రితం శ్రీవారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం నేడు సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ ను ఆయన ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. పాదయాత్ర సాగిన తీరును, దారిపొడవునా పార్టీ కార్యకర్తలు తనకు అండగా నిలిచి ప్రోత్సహించారని బండ్ల గణేశ్ ముఖ్యమంత్రికి వివరించారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు

## మద్యం దుకాణాలు బంద్ : పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫిబ్రవరి 13 న (శుక్రవారం) మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు 13వ తేదీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ విధించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నిషేధిత కర్రలు, లాఠీలు, పేలుడు పదార్థాలు, ఆయుధాలతో తిరగడాన్ని నిషేధించారు. మైకులు, మ్యూజిక్ సిస్టమ్, ప్రసంగాలు చేయడం, నిషేధిత ఫోటోలు, సింబల్స్, ప్లకార్డులు ప్రదర్శించకూడదని ఆదేశించారు. ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలు, సమావేశాలు నిషేధమని, ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని పేర్కొన్నారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలలో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, డీజేలు పెట్టి కోవడం,టపాసులు కాల్చడంపై నిషేధం విధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు, మిలటరీ, ఎలక్షన్ అధికారులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. అదే విధంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

# జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు

### ఎలాంటి సభలు,సమావేశాలు,విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

### ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు : ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం సభలు,సమావేశాలు,విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు.డీజేల వినియోగం,బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బిఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మహా అన్నదానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 47వ డివిజన్ మంచి కంటి నగర్‌లో ఉన్న శ్రీ శివదుర్గా దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర పాలక సంస్థ



మేయర్ పునుకొల్లు నీరజ హాజరై భక్తులకు అన్న ప్రసాదాలను సమర్పించారు. ఆలయ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపమేయర్ ఫాతిమా జోహార, మార్కెట్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, ఉప చైర్మన్ తల్లాడ రమేష్, 48 వ డివిజన్ కార్పొరేటర్ గోవిందమ్మ పాల్గొన్నారు. అలాగే డివిజన్ నాయకులు నాళం సతీష్, జాకీర్, తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు.

# మేయర్ పునుకొల్లు నీరజ కు ఆహ్వాన పత్రిక అందజేత



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సుగ్గులవారి తోట, ఎన్.ఎస్.పీ ఆఫీస్ రోడ్, ఖమ్మం నందు గల శ్రీ అన్నపూర్ణాంబ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం లను వారి నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిసి మహాశివరాత్రి మహోత్సవాలకు విచ్చేసి పాల్గొనవలసిందిగా ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఫిబ్రవరి 15, 2026న జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం, జాగరణ, భజనలు, లింగోద్భవ కాల పూజలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తదుపరి రోజు స్వామివారి ఊరేగింపు కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహ అధికారి వెంకట నరసింహారావు వంశపార ధర్మకర్త శుక్ల పూర్ణచంద్రరావు ఆలయ ప్రధాన అర్చకులు బాదంపూడి పార్వతీశ శర్మ ఆలయ కమిటీ సభ్యులు భాగం అజిత తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో విద్యార్థుల సందడి

## సభా కార్యకలాపాల వీక్షణ



అమరావతి, నేటి శుభోదయ ::: రాష్ట్ర శాసనసభలో గురువారం విద్యార్థులు సందడి చేశారు. సుమారు 150 మంది విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. సభ సాగే తీరును, ప్రజాప్రతినిధుల చర్చలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా గమనించారు. సభా విరామ సమయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు విద్యార్థులను కలిసి మాట్లాడారు. విద్యార్థులతో కలిసి వారు గ్రూపు ఫోటోలు దిగారు. విద్యార్థులు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా చూడటం తమకు ఎంతో ప్రేరణనిచ్చిందని విద్యార్థులు ఈ సందర్భంగా తెలిపారు. తమకు ఈ అరుదైన అవకాశం కల్పించిన స్పీకర్ కు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) ఉత్పత్తి లక్ష్య సాధనకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?

## 3జీ ఎథనాల్ ప్రోత్సాహంపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖల సహాయ మంత్రి

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం అమలు, లక్ష్య సాధనపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెట్రోల్‌లో 20 శాతం ఎథనాల్ మిశ్రమం (ఈ 20) లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? 3వ తరం (3జి) ఎథనాల్ ఉత్పత్తికి ప్రత్యేక బ్లూప్రింట్ ఉందా? లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత ఉత్పత్తి సామర్థ్య పెంపుపై చేపట్టిన చర్యలేమిటి? అని వివరాలు కోరారు.

దీనికి కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖల సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



### 20 శాతం లక్ష్య సాధన దిశగా చర్యలు

దేశంలో ఎథనాల్ మిశ్రమాన్ని దశలవారీగా పెంచుతూ 20 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెరకు మొలాసిస్‌తో పాటు ధాన్యాలు, ఎఫ్‌సీఐ బియ్యం, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ ఫీడ్‌స్టాక్‌లను అనుమతించడం ద్వారా ఉత్పత్తి విస్తరణకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

ఎథనాల్ కొనుగోలుకు కేంద్రం నిర్ణయించిన ధరల విధానాన్ని అమలు చేస్తున్నట్లు, డిస్టిలరీల స్థాపన--విస్తరణకు వడ్డీ సబ్సిడీ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

### జీఎస్టీ తగ్గింపు, దీర్ఘకాల ఒప్పందాలు

ఈబీపీ కింద సరఫరా చేసే ఎథనాల్‌పై జీఎస్టీని 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందాలు కుదుర్చడం ద్వారా సరఫరా స్థిరత్వం కల్పిస్తున్నట్లు వివరించారు.

అడ్వాన్స్ బయోఫ్యూయెల్స్, 3జీ ఎథనాల్ ప్రాజెక్టులకు 'ప్రధాన మంత్రి జీ-వాన్' యోజన కింద ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.

### 2జీ--3జీ ఎథనాల్ పరిశోధనలకు ఊతం

లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికి పరిశోధనలకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

రోజుకు 10 టన్నుల బయోమాస్ ప్రాసెసింగ్ సామర్థ్యంతో యూనిట్ ఏర్పాటు చేసి సుమారు 3,000 లీటర్ల ఎథనాల్ ఉత్పత్తి సాధ్యమవుతోందని చెప్పారు. అదేవిధంగా ఐఓసీఎల్ ఆర్ అండ్ డి విభాగం 2జీ ఎథనాల్ సాంకేతికత అభివృద్ధి చేసి పనిపట్‌లో డెమన్‌స్ట్రేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సంస్థలు కూడా లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత 2జీ ఎథనాల్ సాంకేతికత అభివృద్ధిపై చర్యలు చేపట్టినట్లు సమాధానంలో వెల్లడించారు.

# విజ్ఞాన్ లో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి

ఖమ్మం , నేటి శుభోదయ ::: ఆంగ్ల భాషలో అద్భుతమైన కవిత్వం రాసిన గొప్ప కవయిత్రి సరోజినీ నాయుడు అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందులోని 13 వ నెంబర్ బస్తీలో గల 'విజ్ఞాన్' విద్యా సంస్థలో గురువారం సరోజినీ నాయుడు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ సరోజినీ నాయుడు రాసిన కవితల మాధుర్యానికి మెచ్చి ఆమెను' నైటింగేల్ ఆఫ్ ఇండియా' ( భారత కోకిల) అని పిలుస్తారని, పాశ్చాత్య కవితా రూపాలను ఉపయోగించి భారతీయ ఇతివృత్తులు, సంస్కృతిని ప్రపంచానికి ఆంగ్లభాష ద్వారా చాటిచెప్పిన మొదటి భారతీయ కవయిత్రులలో ఆమె ఒకరని అన్నారు. సరోజినీ నాయుడు 12 ఏళ్ల వయసులోనే ఆంగ్లంలో ప్రావీణ్యం సంపాదించి మద్రాసు విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్ పూర్తి చేసి రికార్డు సృష్టించారని,ఆమె ప్రసంగాలు, రచనలు ఆంగ్లభాషపై ఆమెకున్న అపారమైన పట్టును ప్రతిబింబిస్తాయని పేర్కొంటూ ఆమె రాసిన కవితలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందాయని తెలియజేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన 'విజ్ఞాన్ 'విద్యాసంస్థ ప్రిన్సిపాల్



సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ సరోజినీ నాయుడు ఉన్నత విద్యను కేంబ్రిడ్జ్ లో అభ్యసించి భారతదేశానికి తిరిగి వచ్చిన పిదప స్వాతంత్ర సమరంలో గాంధీజీతో కలిసి ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని జైలుకు వెళ్లారని వివరించారు. 'ది గోల్డెన్ త్రెషోల్డ్', 'ది బర్డ్ ఆఫ్ టైమ్', 'ది బ్రోకెన్ వింగ్ ' మొదలగు రచనలు ఆమెలోని సృజనాత్మకత, భాషా ప్రావీణ్యత, లోతైన అవగాహన, సుందరమైన శైలికి అద్దం పడతాయని తెలిపారు. విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి. నర్సయ్య తన ప్రసంగంలో సరోజినీనాయుడు పుట్టినరోజును జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటారని పేర్కొంటూ ఆంగ్ల భాష పై ఆమెకున్న అపారమైన పరిజ్ఞానం నేటి తరం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని , ఆమె కవితలు భారతీయ సామాజిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయని తెలుపుతూ సాహితీనివేశం, అభ్యుదయభావాలు, దేశభక్తి కలగలిపిన ఉన్నతవ్యక్తిత్వం గల సరోజినీనాయుడు స్వతంత్ర భారతదేశంలో గవర్నర్ గా కూడా తమ సేవలు అందించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా భాసిల్లారని పేర్కొంటూ ఇలాంటి గొప్ప వ్యక్తి తెలుగు నేల హైదరాబాద్ లో జన్మించటం తెలుగు వారందరికీ గర్వకారణమని, ఆమె జీవితం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో

## 'తెలుగు భాషాభివృద్ధి'పై ప్రత్యేక చర్చ జరపాలి : స్పీకర్‌కు వినతి



అమరావతి, నేటి శుభోదయ ::: రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజంతా 'తెలుగు భాషా అమలు – తెలుగు భాషాభివృద్ధి' అనే అంశంపై సభ్యులందరితో ప్రత్యేక చర్చ నిర్వహించాలని మండలి వెంకటకృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) కోరారు. గురువారం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా త్రివిక్రమరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా అయ్యన్నపాత్రుడు ఎంతో హుందగా, ప్రజాస్వామ్య విలువలతో సభను నడిపిస్తున్న తీరు ఒక నూతన అధ్యాయమని ప్రశంసించారు. తెలుగు భాషాభిమానిగా మాతృభాష పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఒక రోజును తెలుగు భాషా అంశంపై చర్చకు కేటాయించి, సభలో సభ్యులు అందించే విలువైన సలహాలను పరిగణనలోకి తీసుకుని, వాటిని అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని ఆయన స్పీకర్‌ను కోరారు. అదేవిధంగా, మీ నేతృత్వంలో సాగే సభా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడూ తప్పనిసరిగా తెలుగులోనే మాట్లాడేలా ప్రోత్సహించాలని, శాసనసభ జారీ చేసే ఉత్తర్వులు, పాలనా వ్యవహారాలన్నీ మాతృభాషలోనే సాగేలా తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విన్నవించారు. తెలుగు భాషా వికాసం కోసం స్పీకర్ చొరవ చూపాలని ఆయన ఆకాంక్షించారు.

# కవిత డిగ్రీ కాలేజి విద్యార్థికి ఘనంగా సన్మానం







ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ అండ్ పిజి కళాశాల విద్యార్థి జె అఖిల్ (బీకాం) జనవరి 26న ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రధానమంత్రి సమక్షంలో పాల్గొని గురువారం ఖమ్మం కు రావడం జరిగింది. అందుకుగాను ఈరోజు కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అఖిల్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా సిహెచ్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు పూర్వ సంవత్సరములో కూడా ఇలాంటి క్యాంపులకు వెళ్లడం జరిగిందని, ముందు ముందు ఇంకా ఇలాంటి కార్యక్రమాలకు తోటి ఎన్ సి సి విద్యార్థులు కూడా వెళ్లడానికి కృషి చేయాలని, ఇది ఎన్ సి సి విద్యార్థి దశలో కీలక ఘట్టం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా పి రోజా రాణి, ఎన్ సి సి కోఆర్డినేటర్ సురేష్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. సయ్యద్ ఆసిఫ్



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి12.: నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి జన్మదిన సందర్భంగా సిరికొండ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. సయ్యద్ ఆసిఫ్ హృదయపూర్వకంగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలకు, పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

## మంగళవారం అమావాస్య సందర్భంగా కాలసర్ప దేవాలయంలో రాహు కేతు సహిత సర్పదోష నివారణ పూజలు



భక్తులకు మనవి తేదీ 17 2 2026 మంగళవారం అమావాస్య సందర్భంగా కాలసర్ప దేవాలయంలో రాహు కేతు సహిత సర్పదోష నివారణ పూజలు జరుపబడుచున్న వి, ఇందులో భాగంగా ఉదయం 9 గంటల నుండి 1, వరకు విశేష పూజా కార్యక్రమంలో భాగంగా నవగ్రహ ఆరాధన సర్ప సూక్త పారాయణము నవగ్రహ హోమము దత్త హోమము సర్పహోమము కుజ గ్రహ కుజదోష నివారణకు హోమము రాహుకేతు హోమము నక్షత్ర హోమము వివిధ దేవత మూలమంత్ర మాల మంత్ర సహిత హోమములు మరియు మానసా దేవి సహిత ప్రత్యంగిరా హోమము జరుపబడుచున్నది ఈ పూజలో పాల్గొను భక్తులు మీ గోత్రము పేరు తెలియజేసి సంప్రదించగలరు. తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట 9010892893 టెంపుల్ నెంబర్

# మహిళా డిగ్రీ కళాశాల లో ప్రారంభించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం తేదీ 12 ఫిబ్రవరి 2026 ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యందు ఎంట్రీ ప్రిన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ తరపున డిగ్రీ విద్యార్థినులకు, ఖమ్మం పట్టణ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి తెలిపారు. ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కన్వీనర్ అయిన డాక్టర్ బొంద్యాలు మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ వారికి ఉపాధిని కల్పిస్తుందని వినియోగించుకోవాలని ఉపన్యసించారు. అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ బానోతు రెడ్డి ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని అందుకు ప్రతి ఒక్కరూ పక్కాగా కుట్టుమిషన్ శిక్షణ పొందాలని శిక్షణ అనంతరం ముద్ర స్టాండప్ ఇండియాలో భాగంగా 50వేల రూపాయల నుంచి అంతకు పైగా ఎంత పెద్ద యూనిట్ నెలకొల్పాలన్న కూడా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు ప్రతి ఒక్క మహిళ ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండి స్వతహాగా ఎదగడం అనేది చాలా ముఖ్యమని అందుకు ప్రతి ఒక్క మహిళ కుట్టు మిషన్ శిక్షణను పూర్తిస్థాయిలో నేర్చుకొని స్వంతంగా ఉపాధి పొందుతూ కుటుంబంలో, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ కాలేజీ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని, 30 రోజుల శిక్షణ తర్వాత సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ మధ్యాహ్నం 1:00గంటల నుండి సాయంత్రం 4:00 వరకు జరుగుతుందని అందరు వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ బానోతు రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చేకూరి రమేష్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రవీణ్,రవి శంకర్, రామ కుమార్ స్వామి, మల్లేశం, పేరెల్లి శ్రీను, శ్రీనివాస్ రావు, రమాదేవి, శ్యామల దేవి, జానకి రామ్ మరియు విద్యార్థినులు , ఖమ్మం పట్టణ మహిళలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## ప్రజాభిమాని , డైనమిక్ లీడర్ ప్రేమ కుమార్ పుట్టిన రోజు వేడుకలు





సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఫిబ్రవరి 12, 2026.: ఈరోజు కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లో గల కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీస్ వద్ద జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గారి పుట్టినరోజు వేడుకల సంధర్భంగ కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు ప్రేమ కుమార్ గారిని జన సైనికులు , వీర మహిళలు , మిత్రులు ,శ్రేయోభిలాషులు , వివిధ రాజకీయ పార్టీ నాయకులు , కాలనీవాసులు , వెల్ఫేర్ అసోసియేషన్ వారు , శాలువాలు , పూలమాలలు వేసి పూల బొకేలు ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ప్రేమ కుమార్ తనను ఫోను ద్వారా ,ప్రత్యక్షంగా , పరోక్షకంగా , వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.



## లేబర్ కోడ్స్ రద్దుకై కదం తొక్కిన కార్మిక సంఘాలు

### సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్




మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-12 నేటి శుభోధయ: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని లో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగ కార్మికులు కదం తొక్కారు. మంథని మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రదర్శనతో తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజాస్వామికంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఆసరగ ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించడం చాలా అన్యాయమని అన్నారు జి రాంజీ పథకాన్ని రద్దుచేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు అలాగే 2025 విద్యుత్ సవరణ బిల్లును రైతు చట్టాలను ఉపసంహరించుకోవాలని అన్నారు అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్ చేసి కానీస వేతనం అమలు చేయాలని హాస్పిటల్ కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలు పెంచి నెల నెల నేరుగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్,సీఐటీయూ నాయకులు మల్లేష్,చందు, గట్టయ్య, భాగ్య,పోచమ్మ, సుగుణ, సుజాత,భాగ్య, రజిత, శ్రావణ్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ జి.ఓ.కు మద్దతు

### సమగ్ర అమలుకు ఆర్పీవీ విజ్ఞప్తి



ఖమ్మం రూరల్ , ఖమ్మం , నేటి శుభోదయ ::: మైనారిటీల సంక్షేమ శాఖ జారీ చేసిన జి.ఓ. నెం.10 ప్రకారం రంజాన్--2026 సందర్భంగా ఇఫ్తార్, డిన్నర్ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్పీవీ) ఫౌండర్ అండ్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ స్వాగతించారు. ఈ నిర్ణయం మైనారిటీల పట్ల ప్రభుత్వ కట్టుబాటును ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు.అయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల హెడ్‌క్వార్టర్లలో సమానంగా ఇఫ్తార్ విందులు నిర్వహించేలా మరింత స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని నియోజకవర్గాల్లో మండలాల సంఖ్యకు తగ్గట్టు కేటాయింపులు జరగకపోవడం వల్ల అసమానత భావన కలగవచ్చని, 33 జిల్లాలు, 612 మండలాల్లో ఎక్కడా వ్యత్యాసం లేకుండా సమగ్ర అమలు జరగాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మసీదుకు కనీసం రూ.50 వేల ఇఫ్తార్ నిర్వహణ నిధులు, అలాగే రూ.1 లక్ష మరమ్మతుల నిధులు రాష్ట్రవ్యాప్తంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మసీదులు, ఈద్గా స్థలాల వద్ద పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. అదనంగా, మౌజన్లు మరియు ఇమామ్‌ల గౌరవ వేతనాలు తక్షణమే విడుదల చేసి, రంజాన్ పర్వదినాలు శాంతి, సౌహార్ద వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సయ్యద్ సాలిక్ అలీ కోరారు. ప్రభుత్వం ఈ సూచనలను సానుకూలంగా పరిగణించి సమగ్ర నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మల్కాజిగిరిలో సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సీపీఐ--సీపీఎం ర్యాలీ

### కార్మిక చట్టాల రద్దు, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్......




నేరేడ్ మెట్, ఫిబ్రవరి 12:(**నేటి శుభోదయ**): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా, కార్మిక--కర్షక--శ్రమజీవుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా మల్కాజిగిరిలో సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించిన నాయకులు, మల్కాజిగిరి చౌరస్తా వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కోమటి రవి, మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్, సీపీఐ మండల కార్యదర్శి టి. యాదయ్య గౌడ్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల నాగరాజు సంయుక్తంగా మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని, కాంట్రాక్టు కార్మికులకు “సమాన పనికి సమాన వేతనం” సూత్రాన్ని అమలు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు బి. యాదగిరి, ఎస్.కే. అజీజ్, సయ్యద్ యూసఫ్, జె. వెంకటరమణ, విజయ్ కుమార్, కె. యాదగిరి, సట్ల ప్రభాకర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు జీడి నవీన్ గౌడ్, టీడీపీ నాయకులు వగ్గు చంద్రశేఖర్, కరణం గోపి, బీఎస్పీ నాయకుడు గౌతమ్ రాజ్ హాజరై మద్దతు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరెడ్మెట్‌లో ఉచిత సామూహిక ఉపనయన సంస్కారం



నేరెడ్ మెట్, ఫిబ్రవరి 12: (**నేటి శుభోదయ**): శ్రీ బాసర సరస్వతి స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరం మరియు శ్రీ శైవ మహా పీఠం (జంట నగర శాఖ) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉచిత సామూహిక ఉపనయన సంస్కారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీన్ దయాళ్ నగర్‌లోని శ్రీ విజయ వినాయక దేవాలయంలో బ్రాహ్మణ వటువులకు ఈ కార్యక్రమం నిర్వహించబడనుంది. ఆసక్తి గల వారు ఫిబ్రవరి 17లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు కోసం 9948643494 లేదా 9849215645 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ విషయాన్ని కార్యనిర్వాహకులు నిర్మల అంబికానాథ శర్మ, సంధ్య దంపతులు మరియు శ్రీ శైవ మహా పీఠం జంట నగర శాఖ కార్యదర్శి ఎస్పీ కోటేశ్వర ప్రసాద్ తెలిపారు.

## మండల విద్యుత్ శాఖ అధికారిని కలిసిన పంచాయతీ పాలకవర్గం




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 12.: సిరికొండ మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ మల్లెల చిన్న సాయిలు (సాయిచరణ్) ఆధ్వర్యంలో మండల విద్యుత్ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించాడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ మండలకేంద్రంలో చాల సంవత్సరల నుండి లోవోల్టేజ్ విద్యుత్ సమస్య, మరియు ఞాదీ స్విచ్ కేబుల్ ఉన్నచోట థర్డ్ వైర్ బిగించుట గురించి, అలాగే గ్రామంలో ఇండ్ల మధ్యలో ప్రమదకరంగా ఉన్న 33కెవి కరెంటు లైన్ గ్రామశివారు అవతల వైపు వేయుటకు మెయిన్ రోడ్డుకు ఇరువైపుల కామరెడ్డి రోడ్డు చర్చి వద్ద నుండి దొడ్ల వాగు వరకు రెండువైపుల పోల్స్ వేస్తూ కరెంటు లైన్ వేయుటకు సిరికొండ విద్యుత్ శాఖ అధికారి ఏఈ చంద్రశేఖర్ ని కలసి ఈ సమస్యలను పరిష్కరించుటకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు కనగందుల మురళి, చిట్యాల రంజిత్, కొలిప్యాక అశ్వినిసుమన్, బోల్గం హారికశివకుమార్ గౌడ్, కారబర్ ప్రవీణ్, గ్రామ కార్యదర్శి వినీల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న టియుసిఐ నాయకులు

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి12.: సిరికొండ మండలంలో జాతీయ సార్వాత్రిక సమ్మె విజయవంతం కేంద్రం తెచ్చిన 4లేబర్ కోర్ట్స్ ప్రతుల దగ్ధం. ఐక్య పోరటలతో కేంద్రప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానలను తిప్పికొడదమని. ట్రేడ్ యునియన్ సెంటర్ అఫ్ ఇండియ (టియుసిఐ) రాష్ట్ర సహాయకార్యదర్శి ఆర్. రమేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్ట్స్ రద్దు చేయలని, రైతంగ విధానలకు నిరసనగ కార్మిక, రైతంగ, ప్రజాసంఘలు ఇచ్చిన జాతీయ సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా ట్రేడ్ యునియన్ సెంటర్ అఫ్ ఇండియ (టియుసిఐ) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వాంచి, తెలంగాణ చౌరస్తాలో రాస్త రోఖ నిర్వహించి కేంద్రం కొత్తగ తెచ్చిన లేబర్ కోర్ట్స్ పత్రలను దగ్ధం చేశరు. ఈ సందర్భంగా ట్రేడ్ యునియన్ సెంటర్ అఫ్ ఇండియ (టియుసిఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.రమేష్ మాట్లడుతు దేశన్ని నిలబెట్టేది కార్మికుడి చెమట, రైతు రక్తం, ప్రజల శ్రమ అని అది మరిచిన దేశ ప్రధాని ఎవరి తరపున నిలుస్తోంది ? అని, శ్రమ జీవుల తరపున ? లేక కొద్ది మంది కార్పొరేట్ గుత్తధిపతుల తరపున?అని ఆయన ప్రశ్నించరు. గత కొన్ని సంవత్సరలుగ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానలను చూస్తే సమాధనం స్పష్టంగ కనిపిస్తోందిన్నరు. ఇది ప్రజరాజ్యం కాదు,పెట్టుబడిదారుల రాజ్యమని ఇది సంక్షేమన్ని మరిచి, కార్పొరేట్ సంస్థలకు లాభాలను అందించే ప్రభుత్వం అన్నారు. కేంద్రప్రభుత్వం వందల ఏళ్ల కార్మిక పోరటల ఫలితంగా సాధించిన శ్రామిక చట్టాలను ఒక్క కలంతో రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల పొట్టకొట్టరు అన్నరు. సంస్కరణలు అనే పేరుతో తీసుకొచ్చిన ఈ కోడ్లు, వాస్తవనికి కార్మికుల హక్కులను కుదించే చట్టలు. సమ్మె చేసే హక్కును పరిమితం చేయడం, సంఘలు ఏర్పరచుకునే హక్కుపై అడ్డంకులు సృష్టించడం, పని గంటలను పెంచే అవకాశలను యజమనులకు ఇవ్వడం, భద్రత ప్రమణలను సడలించడం ఇవన్ని చూస్తే పెట్టుబడిదారుల మెప్పు కోసమే పని చేస్తున్నట్టుగ కనిపిస్తుంది అన్నారు. ఇది కార్మిక హక్కుల నిర్మూలన పిఎఫ్, ఇపిఎఫ్, గ్రాట్యుటీ, బోనస్ వంటి హక్కులు నిర్వీర్యం చేయడమేన అన్నారు. ఇప్పటికే సంక్షేమ బోర్డుల నిధులు దారి మళ్లించా బడుతున్నయని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానలు పెరిగి శాశ్వత ఉద్యోగలే కనుమరుగైపోతున్నయి, అని ఇది కార్మికుల జీవితలను అస్థిరతలోకి అభద్రతలోకి నెట్టే విధనమన్నరు. ఇది ఆధునిక రూపంలో బానిసత్వన్ని తిరిగి నెలకొల్పే ప్రయత్నం తప్పమరొకటి కాదు అన్నరు. రైతాంగం పరిస్థితి కూడ అంతే దుర్భరంగా మరుతోందని, ముడు నల్ల చట్టలపై దేశవ్యాప్తంగా రైతులు చరిత్రాత్మక పోరటం చేసి వాటిని రద్దు చేయించుకున్నరు.




కాని అదే కార్పొరేట్ అనుకుల విధానలు ఇప్పుడు కొత్తపేర్లతో మళ్లీ అమలు చేయబడ్డయన్నరు. నూతన విత్తన చట్టం ద్వార విత్తనలపై కార్పొరేట్ ఆధిపత్యన్ని పెంచే ప్రయత్నం జరుగుతోంది. విద్యుత్ సవరణ బిల్లుతో రైతులపై అదనపు భారం మోపుతున్నారు. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందల పేరుతో దేశీయ వ్యవసాయన్ని అంతర్జాతీయ కంపెనిలకు అప్పగించే దిశగా అడుగులు వేస్తున్నరు. ఇది వ్యవసాయ సంక్షోభన్ని పరిష్కరించే మార్గం కాదు. ఇది రైతును కార్పొరేట్ కబంధహస్తాల్లో బంధించే విధానం ప్రభుత్వ రంగ పరిశ్రమలను విక్రయించడం, ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరవడం, పబ్లిక్ రంగాన్ని బలహీన పరచడం ఇవన్ని ఒకేదిశలో సాగుతున్నయి. దేశసంపదను కొద్ది మంది కంపెనీల చేతుల్లో కేంద్రీకరించే విధనం కేంద్రం అమలు చేస్తుంది అన్నరు. ఇది మన హక్కుల కోసం, మన గౌరవం కోసం, మన భవిష్యత్తు కోసం చేసే పోరటమని కార్మికులు సమరశిల పోరటలకు సిద్ధం కావాలి. అని ఆయన పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయలని, "VBGRAMG" చట్టన్ని రద్దు చేయలని, "MGNREGA" ను పునరుద్దరించాలని, కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వలని, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, సంక్షేమ బోర్డుల నిధులను రక్షించాలని, రైతు వ్యతిరేక చట్టలను ఉప సంహరించుకోవలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అనిస్, నాయకులు కె.రాజన్న, ఎస్.లింగం, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్.దామోదర్, జి.సాయరెడ్డి, మండల నాయకులు ఇ.రమేష్, జె.బాల్ రెడ్డి, కె.ఆశిన్, బి.సర్పంచ్, జి.బాబురావు, ఎల్.గోపి, ఎస్.కె రఫిక్,తదితరులు పాల్గొన్నారు.

## “బంగారు పళ్ళెంలో గెలుపునిస్తాం

### పోలింగ్ మేనేజ్మెంట్ మాదే

### లీకైన ఆడియోలో ఉద్యోగ సంఘాల నేతల బేరసారాలు

### రాజ్యాంగం సాక్షిగా, రహస్య మంతనాలు

### మంత్రి పొంగులేటితో ఉద్యోగుల ‘పొలిటికల్’ కాన్ఫరెన్స్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

### వార్డుల వారీగా ఉద్యోగుల చిట్టా విప్పిన నేతలు

### ప్రజాస్వామ్యానికి పాతర వేస్తున్న వైనంపై భగ్గుమన్న బీజేపీ

### ‘మీరు మా వెనుక ఉంటే చాలు, 100 శాతం పోలింగ్ వేయిస్తాం”

### ఎన్నికల కోడ్ కు తూట్లు పొడిచిన ఉద్యోగులు

### ప్రభుత్వ ఉద్యోగులా? పార్టీ ఏజెంట్లా? ఆడియో సాక్ష్యంతో కలెక్టరేట్ మెట్లెక్కిన బీజేపీ నేతలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: అధికార కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఏకంగా ఎన్నికల క్షేత్రంలోకి దిగి పావులు కదుపుతున్నారన్న ఆరోపణలకు బలం చేకూర్చేలా బయటకు వచ్చిన ఆడియో సంభాషణ జిల్లాలో పెను దుమారం రేపుతోంది. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవో , టీజీవోస్ ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులతో జరిపిన రహస్య టెలికాన్ఫరెన్స్ వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు నేతృత్వంలో పార్టీ బృందం జిల్లా కలెక్టర్ ను కలిసి, ఆడియో సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసింది. లీకైన ఈ ఆడియో క్లిప్ లలో ఉద్యోగ సంఘాల నేతల గొంతులో ప్రభుత్వ ఉద్యోగికి ఉండాల్సిన తటస్థ వైఖరి కన్నా, ఒక రాజకీయ కార్యకర్తకు ఉండే ఆవేశం స్పష్టంగా వినిపిస్తోందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఒక ఉద్యోగ సంఘ నేత మంత్రి తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బంగారు పళ్ళెంలో పెట్టి గెలిపిస్తామని, మంత్రి ఇచ్చిన హామీని తాము మర్చిపోలేదని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇది కేవలం మద్దతు తెలపడం మాత్రమే కాదని, స్పష్టమైన రాజకీయ ఒప్పందం లాగా ఉందన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అంతేకాకుండా మరొక నేత ఏకంగా వార్డుల వారీగా ఉద్యోగుల గణాంకాలను చదివి వినిపించడం విస్మయానికి గురిచేస్తోంది. రెండవ వార్డులో 252 మంది, ఆరవ వార్డులో 402 మంది అంటూ క్షుణ్ణంగా లెక్కలు చెబుతూ, ప్రభుత్వ రికార్డుల్లో ఉండాల్సిన ఉద్యోగుల వ్యక్తిగత డేటాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఇప్పుడు కూడా పోలింగ్ బూత్ లకు అందరినీ తరలించి పోలింగ్ మేనేజ్మెంట్ బాధ్యతను తామే భుజాన వేసుకుంటామని ఉద్యోగ సంఘాల నేతలు మంత్రికి హామీ ఇవ్వడం ఆడియోలో స్పష్టంగా రికార్డ్ అయ్యింది. ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా ఉండాల్సిన ఉద్యోగులే ఇలా మాట్లాడటం ఎన్నికల కమిషన్ నిబంధనలను నేరుగా ఉల్లంఘించడమేనని బీజేపీ నేతలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ప్రతిస్పందనగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగులను వారించకపోగా, బాధ్యత తీసుకుని గెలిపించుకురండని, రేపు పొద్దున ఏ అవసరం వచ్చినా అన్నగా తానుంటానని వారికి అభయహస్తం ఇవ్వడం ప్రలోభపెట్టే చర్య కిందకే వస్తుందని బీజేపీ మండిపడింది. కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడిన రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు , రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు ఇలా దిగజారి వ్యవహరించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఆడియోలో మాట్లాడిన జయపాల్, వేలాద్రి, శోభన్ బాబు తదితర ఉద్యోగ సంఘ నేతలను తక్షణమే సర్వీస్ నుండి సస్పెండ్ చేయాలని, మంత్రి పొంగులేటిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్ముకోవడం మానేసి ఉద్యోగుల ఓట్లను దొంగిలించి గెలవాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. ఒకపక్క ఫోన్ ట్యాపింగ్ లపై గగ్గోలు పెట్టే మంత్రులే ఇప్పుడు ఇలాంటి రహస్య మంతనాలు జరపడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని, జిల్లా యంత్రాంగం స్పందించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల సత్యనారాయణ, నున్నా రవి, గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరెల్లి రాజేష్, రవి రాథోడ్, అల్లిక అంజయ్య, దొడ్డ అరుణ, రవి గౌడ్, కొణతం లక్ష్మీనారాయణ, బోయినపల్లి సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక శక్తిని తాకట్టు పెట్టేందుకే లేబర్ కోడ్స్

### మోడీ పాలనలో హక్కుల హననం

### కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతల హెచ్చరిక

### ఖమ్మంలో ప్రదర్శన

ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశంలోని కార్మిక శక్తిని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ను అమల్లోకి తీసుకు వచ్చిందని అఖిలపక్ష, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్స్తో పాటు విద్యుత్, విత్తన సవరణ బిల్లులు, విబిజీరాంజీ చట్టం కూడా దేశ ప్రజల పాలిట శాపంగా మారాయని వాటిని తక్షణం రద్దు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఖమ్మంలోని పెవిలియన్ మైదానం నుంచి జెడ్పి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగ సంఘాలు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చాయి. పెవిలియన్ మైదానంలో వివిధ కార్మిక సంఘాల అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, నరాల నరేష్ నాయుడు, కళ్యాణం వెంకటేశ్వరరావు, కె. శ్రీనివాస్, వెంకన్న, ఎండివై పాషా అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, కాంగ్రెస్ నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు ఎస్ కె ఖాసీం, గుండాల కృష్ణ తదితరులు ప్రసంగించారు. బ్రిటిష్ పాలన కాలంలో సైతం కార్మికులు పోరాడి కార్మిక చట్టాలను, హక్కులను సాధించుకున్నారని దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని ఆరోపించారు. 50 కోట్ల కార్మిక హక్కులను ఒక శాతం జనాభా కలిగిన కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు లేబర్ కోడ్స్ను తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. ఏ ప్రభుత్వం ఇంత వరకు కార్మికులకు అనుకూల చట్టాలు చేయలేదని కార్మికుల పోరాట -ఫలితంగానే పాలకులు చట్టాలు తీసుకు వచ్చారని వారు తెలిపారు. ఇప్పటికే ప్రైవేటీకరణ వేగం పెంచిన మోడీ ప్రభుత్వం యావత్ దేశ -సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే క్రమంలోనే 29 కార్మిక చట్టాలను మార్చారన్నారు. మోడీ తీసుకు వచ్చిన చట్టాలలో సంక్షేమం, హక్కులు లేకపోగా ఆ చట్టాలకు సంక్షేమ చట్టాలని పేరుపెట్టడం నేతి బీరకాయలో నేతి చందమేనన్నారు. తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేసి పాత చట్టాలను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెకు వచ్చిన స్పందన చూసిన తర్వాతనైనా తమ నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం మార్చుకోవాలన్నారు. లేని పక్షంలో తగిన ఫలితాన్ని అనుభవించక తప్పదని వారు హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో వివిధ సంఘాల -నేతలు కొండపర్తి గోవిందరావు, శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, వై. విక్రం, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మోహన్రావు, -పిల్లి రమేష్, జాకీరుద్దీన్, పోటు కళావతి, విష్ణువర్ధన్, భూక్యా శ్రీను, సంగయ్య, పాల్వంచ కృష్ణ, రాజేష్, రవి, సైదా, మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ను మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్ రాగం..





శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..: నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో పిఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , కృష్ణారెడ్డి లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించిన రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు ఆమె తెలిపారు అని రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను కలిసిన ప్రముఖులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను గురువారం ఢిల్లీలో ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పర్ అసోసియేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జిడిఎస్ కార్యదర్శి డాక్టరేట్ అవార్డు గ్రహీత పి ఎల్ ఐ ఆల్ ఇండియా టిఓపి రెండో అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రముఖులు కేంద్రమంత్రికి వారి సమస్యలను పరిష్కరించాలని పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర మంత్రిని కలిసినటువంటి పోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు చాలా సంతృప్తి వ్యక్తపరిచారు. వారి సమస్యలను వారి డిమాండ్లను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు. వారిని కలిసిన వారిలో తెలంగాణ సర్కిల్ తపాలా సిబ్బంది ఉన్నారు.



## దయానంద సరస్వతి జయంతి సందర్భంగా విద్యార్థులకు విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ..



మియాపూర్ నేటిశుభోదయ: మహర్షి దయానంద సరస్వతి జయంతిని పురస్కరించుకొని గురువారం రోజు ఉదయం 11 గంటలకు స్థానిక మియాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు, చైర్మన్ అట్టేపల్లి లక్ష్మీనారాయణ ట్రస్ట్ వారు ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు,పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, స్కేల్స్ తదితర పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి, రాబోయే కాలంలో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్పి టీమ్ సభ్యులతో పాటు ముఖ్య అతిథిగా స్థానిక నాయకులు, సంఘ సేవకులు ఓంప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే పాఠశాల హెడ్మాస్టర్ వసుంధర దేవి , ప్రీ-ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ హుస్సేన్ గారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు అందుకుంది.

## గొరిగె హరీష్ మెమోరియల్ క్రికెట్ కప్ 2026ని ప్రారంభించిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: యువకుడు, అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ కానరాని లోకాలకు చేరిన గొరిగె హరీష్ స్మారకంగా కురుమ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గొరిగే హరీష్ మెమోరియల్ క్రికెట్ కప్ 2026 ను ఈరోజు ఉదయం మన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మొదటి మ్యాచ్ కి టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆట మొదలుపెట్టారు. ఈ సందర్భంగా గొరిగె హరీష్ ని స్మరిస్తూ తను మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, కల్మషం లేని వ్యక్తిగా పరోపకారం చేస్తూ తన జీవితం కొనసాగించాడని, అతని లేని లోటు తీర్చలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు ఎమ్మె రామకృష్ణ నిర్వాహకులు ఎమ్మె రాంబాబు, గొరిగే సందీప్, ఏనుగు వినయ్ కూనపురి మధు తదితరులు పాల్గొన్నారు.

## కావ్య హాస్పిటల్స్ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ లో ఉన్న కావ్య హాస్పిటల్ నాలుగోవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . దీని సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు . వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు . సుమారుగా 150 మంది పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకుని విజయవంతం చేశారు . కావ్య హాస్పటలను ఇంతగా ఆదరించి నందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . అత్యాధునిక వైద్యం అతి తక్కువ ధరలకే యావత్ ప్రజానీకానికి అందజేయడమే లక్ష్యం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సీఈవో డాక్టర్ కావ్య యలమూడి , చైర్మన్ రవీందర్ యలమూడి , ప్రసన్న పారుపల్లి , రామ సాయిరాం , సిబ్బంది పాల్గొన్నారు .



## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నిడుదవెల్లిలో నూతన విద్యుత్ లైన్ ప్రారంభం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని నిడుదవెల్లి గ్రామం 4వ వార్డులో నూతన విద్యుత్ లైన్ ప్రారంభించారు. గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న లోఓల్టేజీ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా స్పందించి అవసరమైన నిధులు, అనుమతులు మంజూరు చేయించారు. గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్ చొరవతో విద్యుత్ శాఖ సిబ్బంది వేగంగా పనులు పూర్తి చేశారు.నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు కావడంతో గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడింది. అలాగే వ్యవసాయ మోటార్లకు సరైన వోల్టేజీ అందడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయాలు తగ్గి గ్రామంలో సాధారణ జీవనం సులభతరమైంది. సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి, కృషి చేసిన సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్‌లకు 4వ వార్డు ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## జెల్ పల్లి లో కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె విజయవంతం




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జెల్ పల్లి సర్కిల్ జిహెచ్ఎంసి పరిధిలో మున్సిపల్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొని మున్సిపల్ ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జలపల్లి సర్కిల్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జల్పల్ సర్కిల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలను పెంచాలని వారానికి ఒక రోజు సెలవు అదేవిధంగా ఎస్ఐపిఎఫ్ మొదలైన అంశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు సిఐటియు బాలాపూర్ మండల ఉపాధ్యక్షులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నా వాళ్ళు లేబర్ కోడ్లను చట్టవిరుద్ధం అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాదగిరి చారి కిషన్ ఎస్ రాజు, జంగయ్య అంజయ్య ప్రేమ్ కుమార్ శ్రీనివాస్ శ్రీదేవి అరుణమ్మ రమేష్ తదితరులు నాయకులు కార్మికులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు

## భక్తుల సమక్షంలో కళ్యాణ పత్రిక అందజేత



కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి కి భక్తుల సమక్షంలో ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా మహోత్సవానికి విచ్చేసి స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందాలని సంఘ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం భక్తి, శ్రద్ధ, సంప్రదాయ వాతావరణంలో జరిగింది. సంఘ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. స్వామివారి కళ్యాణోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ భక్తుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపుతోంది.

## బొక్కల గడ్డ శ్రీ శివ దుర్గా మందిరంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తోట రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న 47వ డివిజన్ బొక్కలగడ్డ లో శివ దుర్గా మందిరం 5వ వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు మందిరంలో ధ్వజస్తంభం ఏర్పాటు చేసి ఐదు రోజులు పలు భక్తి పర్వ కార్యక్రమాలను వేలాదిమంది భక్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు దంపతులు పాల్గొని భక్తులతో మమేకమై శివనామ స్వరాన్ని తిలకించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అనేకమంది దాతల సహాయ సహకారాలతో అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్న వితరణ కార్యక్రమానికి తోట రామారావు దంపతులు 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాటేటి నాగేశ్వరరావు అరుణ,కిషోర్, దయాకర్, డింగి రవి, గోపాల్ మరియు భక్తి బృందం పాల్గొన్నారు.





## పేదల ప్రభుత్వం కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.

### ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే బాధ్యతగా అధికారులు చొరవ తీసుకోవాలి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 12: గురువారం రోజున అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవిన్యూ పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఏమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందని అన్నారు.అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. సుమారు 225 మంది కల్యాణ లక్ష్మీ.షాదీ ముబారక్ లబ్ధిదారులకు సుమారు 2 కోట్ల 25 లక్షల 26 వేల 100 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు..రానున్న రోజుల్లో అతి తక్కువ సమయంలోనే చెక్కులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి ఎంపీడీవో శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర చారి, మాజీ జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కొత్త కుర్మ మంగమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండ్ల పల్లి ధన్ రాజ్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎం ఆర్ ఆర్ యువసేన అధ్యక్షుడు బుర్ర మహేందర్ గౌడ్, తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## బి. సి. సింహాగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పట్టణ, గ్రామాలలో ప్రచారం చేయాలి

### బి. సి. వై. పార్టీ రాష్ట కో-కన్వీనర్ భిక్షు యాదవ్



గుడివాడ, ఫిబ్రవరి 12 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బీసీ సింహగర్జన "చరిత్ర సృష్టించడానికి భారీ బహిరంగ సభకు నాంది పలికిన బోడె రామచంద్రన్నకు ప్రతి ఒక్కరూ సహకరించాలని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర యూత్ కో- కన్వీనర్ బోయిన భిక్షు యాదవ్ కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ పట్టణాల నుండి గ్రామాల వరకు మన కార్యక్రమం వెళ్లాలంటే, అందరూ తమ కార్లు, బైక్ ల మీద బీసీ సింహ గర్జన స్టిక్కర్స్ తో శుక్రవారం నుండే తిరగాలని అన్నారు. రాజకీయ సంభాషణలు ఎక్కువగా టీ కొట్టుల దగ్గర జరుగుతాయి కాబట్టి, అక్కడ స్టిక్కర్స్ అంటించాలాన్నారు. మండల ప్రధాన కూడళ్ళలో బ్యానర్స్ కట్టించాలని, .స్థానిక న్యూస్ పేపర్ ఏజెంట్స్ తో మాట్లాడి పాంప్లెట్స్ అన్ని ప్రధాన పత్రికల్లో వచ్చేలా చూడాలని కోరారు.పత్రిక ప్రతి ఇంటికి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. మైక్ పర్మిషన్ తో ఆటోకి బ్యానర్స్ కట్టించి ప్రచారం చేయాలన్నారు.. పర్మిషన్ కి మీ సేవ కేంద్రంలోదరఖాస్తు చేసి, వచ్చిన చల్లాన్ ని స్థానికి పోలీస్ స్టేషన్లో ఎస్. ఐ. కి ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఈ నెల 15వ తారీఖున శివరాత్రి పర్వదినాన అన్ని ప్రధాన శివాలయాల దగ్గర మన పాంప్లెట్స్ అందించేలా చూడాలన్నారు.బీసీ సింహ గర్జన అనేది ఒక కార్యక్రమం మాత్రమే కాదు మన ఐక్యతను, ఆత్మగౌరవాన్ని, అధికారం వైపు ముందడుగు వేయిస్తుందన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ చట్టాలు చేసింది: కెఎల్ఆర్

### మోడీ సర్కార్ కర్షకుల సంక్షేమాన్ని తుంగలో తొక్కుతుంది.

### పరిశ్రమలకు కూలీలే శ్రీరామరక్షా: కిచ్చెన్న

### ఐఎన్టియుసి సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న లక్ష్మారెడ్డి




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమాన్ని తుంగలో తొక్కి... కార్పొరేట్ వ్యవస్థలకు లాభం చేసే 4 కేంద్ర చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గ ఐఎన్టియుసి అధ్యక్షుడు నడకుడ శివ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్షకనేత, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్.. ప్రధాని మోడీపై విమర్శలు చేశారు. కార్మిక, కర్షక, కూలీలు లేనిదే పరిశ్రమలకు మనుగడ లేదని అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం... నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన చట్టాలను ప్రధాని నరేంద్రమోడీ రద్దు చేశారని కిచ్చెన్న మండిపడ్డారు. కార్మికులు, రైతుల పొట్టకొట్టే చట్టాలను వెంటనే రద్దు చేయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. కొత్త చట్టాలను రద్దు చేసే వరకు బీజేపీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. వీబీ జీరామ్ జీని వెంటనే రద్దు చేసి... మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కిచ్చెన్నగారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు ఐఎన్టియుసి నేతలు సహా వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## గోరీగ హరీష్ మెమోరియల్ 2026 క్రికెట్

### టోర్నమెంట్ ప్రారంభించిన తోట రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సారథి నగర్ ప్రాంతంలోని బీరప్ప గుడి ప్రక్కన గోరిగా హరీష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2026 గురువారం ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిఆర్ ఎస్ నాయకులు తోట రామారావు పాల్గొని ఆటలో పాల్గొంటున్న వివిధ టీమ్లను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది. తదనంతరం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వివిధ టీమ్ల ప్రతినిధులు బౌలింగ్ చేయగా జిల్లా బిఆర్ ఎస్ నాయకులు తోట రామారావు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట రామారావు మాట్లాడుతూ యువత అత్యంత ఉత్సాహంగా పాల్గొనే ఆట క్రికెట్ అని ఈ క్రికెట్ పోటీల్లో అనేకమంది దాతలు ముందుకొచ్చి ప్రోత్సహిస్తుంటారని, మన ప్రాంతంలో ప్రతి సంవత్సరం అనేక టీముల ఆధ్వర్యంలో మన సారథి నగర్ ప్రాంతంలో ఈ టోర్నమెంట్ క్రికెట్ నిర్వహించటం చాలా శుభ పరిణామం అని వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఈ కార్యక్రమంలో మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్ , చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, మధు, మహేష్ రవీందర్, వీరేందర్ ఆకుల సత్యం, నిమ్మల నవీన్, షమ్మీ, బాజీ, తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి అండగా ప్రజా ప్రతినిధులు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని ధేవునిగుడితాండ గ్రామానికి చెందిన కెతావత్ దేస్య ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.అలాగే గ్రామ సర్పంచ్ సుజాత హన్మంత్ రూ.3,000, మాజీ డిప్యూటీ సర్పంచ్ వాంక్డావత్ కిషన్ నాయక్ రూ.2,000 చొప్పున సాయం చేసి తమ మానవతా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఇలాంటి క్లిష్ట సమయంలో గ్రామం మొత్తం వారి వెంట ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## కల్లూరు మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్బంగా పటిష్టమైన చర్యలు : కల్లూరు ఏసీపీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: కల్లూరు మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా పారదర్శకంగా ఉండేలా గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24x7 పోలీసు నిఘాతో మూడు అంచెల భద్రతా వ్యవస్థ అమలులో ఉందన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు,



పెన్నులు, ఇంక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, ఇతర అనధికార వస్తువులు నిషేధించబడ్డాయని, ఐడీ కార్డులు కలిగిన ఎన్నికల సిబ్బంది, ఆమోదించబడిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, కౌంటింగ్ కేంద్రాల దగ్గర సమావేశాలు, నినాదాలు, ఆటంకాలకు అనుమతించబడదని అన్నారు. ఉల్లంఘనలపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఫార్మాసిటీ రోడ్డుపై సరస్వతి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

### - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 12:): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఫార్మాసిటీ రోడ్డుపై సరస్వతి ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్,పి.ఎస్.ఎస్ మాజీ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇంద్రర-దేవేందర్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుయ్యాని సామయ్య,యూత్ అధ్యక్షులు తాళ్ల కార్తీక్ పాల్గొన్నారు.అలాగే సర్పంచులు మేఘనాథ్ రెడ్డి,లలితా కుమార్,మాజీ సర్పంచ్ కాకి ఇందిరా,దశరథ ముదిరాజ్, మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి,పొట్టి ఆనంద్,స్పోర్ట్స్ కన్వీనర్ వెంకటేష్,సబితమ్మ సోషల్ మీడియా ప్రతినిధులు బొక్క దీక్షిత్ రెడ్డి,కాకి రవీందర్ ముదిరాజ్,గోరింకల రామకృష్ణ,దాసు తదితర పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం సార్వత్రిక సమ్మె

### - నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమం-బి.దత్తు నాయక్.



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 12:): కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ మరియు ఐఎన్‌టీయూసీ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు నడికుడి శివ తెలిపారు.గురువారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా మహేశ్వరం మండల కేంద్రం,మహేశ్వరం పారిశ్రామిక ప్రాంతం,మంకల్,ఫ్యాబ్ సిటీ,తుక్కుగూడ,హార్డ్‌వేర్ పార్క్ తదితర ప్రాంతాల్లో ర్యాలీలు,బహిరంగ సభలు,బైక్ ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బి.దత్తు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు.బ్రిటిష్ కాలం నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక చట్టాలు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో కాకుండా కార్మిక వర్గం చేసిన పోరాటాల ఫలితంగా వచ్చాయని,ప్రస్తుతం వాటిని బలహీనపరచడం అన్యాయమని అన్నారు.2019 సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై యుద్ధం చేస్తోందని, ఈ యుద్ధంలో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి విజయం సాధించాలని పిలుపునిచ్చారు.పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోవడం,కనీస వేతనాలు అమలు కాకపోవడం తీవ్ర ఆందోళనకరమని తెలిపారు. కార్మిక సమస్యలను పర్యవేక్షించాల్సిన లేబర్ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరింత బలమైన ఆందోళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు,ఐఎన్‌టీయూసీ నాయకులు రాకేష్, నరసింహ,నవీన్,గణేష్,వైట్ క్లిప్ జనరల్ సెక్రటరీ ఎన్.యాదగిరి,సీపీఐ మండల సహాయ కార్యదర్శి డి.బ్రహ్మాచారి,సాయి,కల్పన,వెంకటమ్మ, సుందరయ్య, శివ,నరసింహ,రవి,అంజి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే కేంద్ర బిజెపి ప్రభుత్వం పై కార్మికులు జంగ్ సైరన్ మోగిస్తాం: సి ఐ టి యు




నారాయణఖేడ్ ఫిబ్రవరి 12 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ పట్టణం లోని పంచగామ కమాన్ వద్ద గురువారం సి ఐ టి యు ధర్నా నిర్వహించారు 4 లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు పోరాటాలు ఆగవు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి




ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి: చిరంజీవి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప కార్యదర్శి చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యతిరేకంగా నిదానాలు చేశారు. 4 లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు పోరాటాలు ఆగవు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి అని అన్నారు ఇవన్నీ సమస్యలు పరిష్కారమయ్యే వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కూడా చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా: నాయకులు మంగలి నర్సింలు, సి ఐ టి యు డివిజన్ బాధ్యులు రమేష్, అంగన్వాడి యూనియన్ నాయకురాలు నాగేశ్వరి, స్వరూప ఆశ వర్కర్ లక్ష్మి ఎలిషా గ్రామపంచాయతీ బాలయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ సాంకేతికతలపై ఏఐ శిక్షణ శిబిరం

### ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ , మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంతో, ఐబీఎం స్కిల్ బిల్డ్ స్పాన్సర్‌గా గురువారం బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థినులకు ఏఐ ఫండమెంటల్స్‌పై ఒకరోజు వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్న అత్యంత ముఖ్యమైన రంగమని, విద్యార్థులు ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై మౌలిక అవగాహన పొందడం ద్వారా భవిష్యత్‌లో ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే స్థితికి చేరుకుంటారని , ఐబీఎం స్కిల్



బిల్డ్ వంటి అంతర్జాతీయ సంస్థల సహకారంతో నిర్వహించబడుతున్న ఈ ఏఐ ఫండమెంటల్స్ వర్క్‌షాప్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ శక్తిని పెంపొందించి, పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా తీర్చిదిద్దుతాయని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం, ఐఐసీ సమన్వయకర్తలు, అధ్యాపకులు మరియు సహకారం అందించిన మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగంలో కృత్రిమ మేధస్సు ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తోందని, విద్యార్థులు ఏఐ ఫండమెంటల్స్‌పై మౌలిక అవగాహనతో పాటు ఆవిష్కరణ దృక్పథాన్ని అలవర్చుకోవడం అత్యంత అవసరమని, విద్యార్థులు పాఠ్యప్రణాళికలో నేర్చుకునే సిద్ధాంత జ్ఞానాన్ని పరిశ్రమ అవసరాలకు అనుసంధానించగలిగినప్పుడే వారు పోటీ ప్రపంచంలో ముందంజలో నిలుస్తారని, ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు ఏఐ యొక్క మౌలిక సిద్ధాంతాలు, డేటా ఆధారిత ఆలోచన విధానం, సమస్య పరిష్కార దృక్పథం, నైతిక విలువలపై స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతుందని, ఐఐసీ మార్గదర్శకత్వంలో విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథం, ఆవిష్కరణ ఆలోచనలు, స్టార్టప్ దృక్పథాన్ని పెంపొందించే ప్రయత్నం జరుగుతోందని, ఇది వారి అకాడమిక్




ప్రాజెక్టులు, మినీ ప్రాజెక్టులు మరియు భవిష్యత్ పరిశోధనలకు బలమైన పునాది వేస్తుందని, ఐబీఎం స్కిల్ బిల్డ్ వంటి పరిశ్రమ ఆధారిత శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల పాఠ్యాంశాలకు అదనపు విలువను చేకూర్చి, ఉద్యోగోపాధి సామర్థ్యాన్ని పెంచుతాయని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల అకాడమిక్ ప్రగతితో పాటు వృత్తి నైపుణ్యాలను సమతుల్యంగా అభివృద్ధి చేస్తాయని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తరగతి బోధనతో పాటు వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు అత్యంత అవసరమని, ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో సాంకేతిక అవగాహనను పెంపొందించి,




పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానం, సమస్య పరిష్కార దృక్పథం, ఆత్మవిశ్వాసాన్ని పొందుతారని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇటువంటి విలువైన శిక్షణలు వారికి బలమైన పునాదిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మొదటి సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థ ప్రైవేటికరణ బిల్లు ను వ్యతిరేకిస్తూ ధర్నా

### జేఏసీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా ఎస్ఈ ఆఫీస్ వద్ద ధర్నా




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో విద్యుత్ సంస్థల ప్రైవేటికరణ బిల్లు కు వ్యతిరేకం గా గురువారం రోజు దేశవ్యప్త సమ్మెలో భాగంగా తెలంగాణా స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా ఎస్ఈ ఆఫీస్ వద్ద జరిగిన భోజన విరామ సమయంలో నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పవర్ జేఏసీ నాయకులు




పాల్గొని విద్యుత్ సంస్థల ప్రైవేటి కరణకు వ్యతిరేకంగా ప్రసంగించి కార్మికులకు, సామాన్య ప్రజలకు, రైతులకు,జరిగే నష్టాలను కార్మికులకు వివరించారు, ఈ నిరసన కార్యక్రమం లో పవర్ జేఏసీ నాయకులు టీ. శేషగిరి రావు, ఎం. సత్యనారాయణ రెడ్డి, వై. వి. ఆనంద్ కుమార్, నాగమల్లేశ్వరావు, ఎం. ప్రసాద్, ముడిక. శ్రీనివాస్, ఖాదర్ బాబు, నాగేశ్వరావు ఏఈ, రామకృష్ణ, నరేష్, కృపాకర్, మురళి, తదితరులు, మరియు కార్మికులు,అధికారులు,మహిళా కార్మికులు, ఆర్టిజన్స్, అన్ మ్యాన్డ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్ ఎక్కిన జూకల్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

### ప్లేట్ లలో అన్నం తీసుకువచ్చి రోడ్డు పై పడేసిన విద్యార్థులు

### ఖేడ్-బీదర్ నేషనల్ హైవేపై బైఠాయింపు



నారాయణఖేడ్ ఫిబ్రవరి 12 నేటి శుభోదయ ప్రతినిధి:: ఖేడ్ మండలం జూకల్ శివారులోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గురువారం రోడ్డు ఎక్కారు. ఉదయం ఇచ్చిన అన్నం ప్లేట్ లతో రోడ్డుపైకి వచ్చి అన్నం పడేసి నిరసన వ్యక్తం చేశారు. వసతి గృహంలో మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా, ఉడకని అన్నం పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ లో పురుగులు ఉన్న అన్నం, కుళ్లిపోయిన కూరగాయలతో వంట చేసి ఇస్తున్నారని వాపోయారు. మెనూ ప్రకారం భోజనం



పెట్టకుండా ఇష్టానుసారంగా వడ్డిస్తూ, తినలేని పరిస్థితి కల్పిస్తున్నారని తెలిపారు. గత నెల రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పులుసు, చారు తోనే అన్నం పెడుతున్నారని, తినలేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ప్రతిరోజూ ఉడకని అన్నం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బాత్రూములు కూడా సరిగా లేవని, హాస్టల్ చుట్టూ అపరిశుభ్రత నెలకొందని ఆరోపించారు. ఈ విషయం పై నెలరోజులుగా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదని విద్యార్థులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు విద్యార్థులను శాంతింపజేశారు. డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులకు న్యాయం జరుగుతుందని హామీ ఇవ్వడంతో వారు నిరసన విరమించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులను సబ్ కలెక్టర్ ఉమా హారతి వద్దకు తీసుకెళ్లారు.

## స్ట్రాంగ్ రూమ్ సెంటర్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఎదులాపురం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ , స్ట్రాంగ్ రూమ్ ను అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ కు రక్షణ






కల్పిస్తున్న ఆర్మ్డ్ ఫోర్స్ గార్డు ను తనిఖీ చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఏదులాపురం మున్సిపల్ వార్డుల ఓట్ల లెక్కింపు

### రెండు రౌండ్లు, 16 టేబుళ్లు

### మున్సిపల్ ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

### ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఈ నెల 11న జరిగిన ఏదులాపురం మున్సిపల్ వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు రెండు రౌండ్లలో 16 టేబుళ్ల యందు ప్రక్రియ పూర్తి కానుంది. ఇప్పటికే ఓట్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ కు చేరుకోవడం జరిగింది.మొత్తం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 32 వార్డులు ఉండగా ఒక వార్డు ఏకగ్రీవం కావడంతో 31 వార్డులకు ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే పోలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరగనుంది. ఓట్ల లెక్కింపునకు సంబంధించిన ప్రక్రియ ఏర్పాట్లను సంబంధిత మున్సిపల్ ఎన్నికల అధికారులు పూర్తి చేశారు. ఒక్క రౌండ్‌లో 16 టేబుళ్ల ద్వారా 16 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరగనుంది. రెండవ రౌండ్‌లో 15 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు చేపట్టే విధంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఉదయం 7 గంటల లోపు ఆయా వార్డులలో పోటీలో ఉన్న అభ్యర్థులు వారికి సంబంధించిన ఏజెంట్లు కౌంటింగ్ హాలుకు చేరుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అనంతరం 8 గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే 16 టేబుళ్ల ద్వారా 16 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. రెండు రౌండ్లు ఓట్ల లెక్కింపు ఇంచుమించు మధ్యాహ్నం లోపు పూర్తి అయ్యే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇటు ఎన్నికల అధికారులు అటు పోలీస్ అధికారులు పూర్తి బందోబస్తు నిర్వహించనున్నారు. సాయంత్రం లోగా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు అధికారికంగా వెల్లడి కానుంది.

## ప్రకృతిని కాపాడుకుంటూ వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

### - ప్రముఖ రచయిత గాయకులు జయరాజ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో గల స్థానిక కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల కాళోజి నారాయణరావు సెమినార్ హాల్ నందు గురువారం విజ్ఞాన దర్శిని నెహ్రూ సెంటర్ నేచర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రకృతి వైజ్ఞానిక యాత్ర 2026 లో భాగంగా సైంటిఫిక్ తెలంగాణ స్ట్రాంగర్ ఇండియా 80 ఇయర్స్ ఆఫ్ సైంటిఫిక్ టెంపర్ సెలబ్రేషన్స్ పేరిట జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత గాయకుడు జయరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రకృతిని కాపాడుతూ సైన్స్ పట్ల






అవగాహన కలిగి ఉండాలని సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నిత్యం విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని తద్వారా యువత ఉన్నత స్థితికి చేరుకోవచ్చునని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కే.వి రమణారావు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఎం రంగారావు, ఆర్ పాపారావు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి నిర్వాహకులను అభినందించారు.

## మండలకేంద్రంలో రూరల్ శాసన సభ్యులు రేకులపల్లి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 12.: సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బకారం రవి ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేశామని తెలిపారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి వద్ద సన్నిహితంగా ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న వ్యక్తి మన రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా కూడలి జాతరకు ప్రత్యేక బస్సులు

### టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని జరిగే కూడలి జాతరకు భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది అని ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. ఆదివారం (15-02-2026) మహాశివరాత్రి సందర్భంగా శనివారం సాయంత్రం (14-02-2026) నుంచే ఖమ్మం పాత బస్టాండ్ మరియు కాల్వోడ్డు నయాబజార్ స్కూల్ వద్ద నుండి దాదాపు 25 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సులు మొత్తం 200 ట్రిప్పులు నిర్వహించనున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులన్నీ కామాంచికల్ మీదుగా తీర్థాల శివాలయం వరకు భక్తులను చేర్చనున్నట్లు వెల్లడించారు. శివరాత్రి జాతరకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

చార్జీ వివరాలు,

పెద్దలు:- 30 రూపాయలు

పిల్లలకు:- 20 రూపాయలు మాత్రమే.

ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ శివప్రసాద్ కోరారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం సురక్షితమని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించడం ప్రమాదకరమని సూచించారు. భక్తులందరూ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఉపయోగించి సురక్షితంగా జాతరకు వెళ్లి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెద్దపులినాగారం గ్రామంలో..

### తెలంగాణ అమరవీరుడి సిరిపురం యాదయ్య విగ్రహ ఏర్పాటు

### ఈనెల17న తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య విగ్రహావిష్కరణ

### ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో తెలంగాణ అమరవీరుడైనటువంటి




సిరిపురం యాదయ్య జన్మదిన సందర్భంగా.. సొంత గ్రామంలో విగ్రహావిష్కరణ ఏర్పాటు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన పెద్దపులి నాగారం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య విగ్రహం ప్రైమరీ స్కూల్ ముందు ఏర్పాటు చేయనట్టుగా గ్రామ సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్ తోపాటు పిఎసిఎస్ మాజీ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, చెన్నా సంజీవ, చేన్న తిరుపతయ్య, ఆయిల యాదయ్య గౌడ్, చాన్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు ఆయిల శివ గౌడ్, పల్నాటి అశోక్, దాస వెంకటయ్య, దాస శ్రీను, దాస రామ్, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే రాన్నట్టుగా తెలియజేశారు

## చాకలిదానిగుట్ట తాండలో లోవోల్జేజీ సమస్య తీరింది

### సిడి తాండ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్

### 100 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన సర్పంచ్ గబ్రు చౌహాన్,పాలకవర్గం

### ఎమ్మెల్యే శంకరన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ సాబ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 12 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని చాకలిధని గుట్ట తండ గ్రామంలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లోవోల్జేజీ సమస్య తీరుతుందని చాకలి దాని గుట్ట తాండ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ అన్నారు. గురువారం నందిగామ మండలంలోని చాకలిదానిగుట్ట తాండ కొత్తగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్పార్మర్‌ను సర్పంచ్ గబ్రు చౌహాన్ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ అన్న తో చాకలిదాని గుట్ట తాండ గ్రామంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన అన్నారు.ఎమ్మెల్యేకు చాకలి దాని గుట్ట తాండ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడవత్ రవీందర్ నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్,జటావత్ రాజేష్ నాయక్,జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్,పాత్లావత్ బుజ్జి శంకర్ నాయక్,ముడావత్ శాంతి శ్రీనివాస్,మెగావత్ నాగేష్ నాయక్,మెగావత్ పత్తి శ్రీను, లైన్మెన్ రవి యాదవ్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## గడ్కోల్ కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి12.: సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ సర్పంచ్ లతశంకర్, సర్పంచ్ సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి మర్యాదపూర్వకంగ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ గడ్కోల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు లతశంకర్, సంపత్ రెడ్డి పాప గంగారెడ్డి, లింబన్న, భానుచందర్, కొచర్ గంగారెడ్డి, సత్యం, నవీన్, సీనియర్ నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభకాంక్షలు తెలపడం జరిగింది.**

# “బూర్గుల” వైద్య కేంద్రంలో ప్రక్షాళన..

### డాక్టర్ రాఘవేందర్ పై బదిలీ వేటు..

### ఇర్విన్ ఆరోగ్య కేంద్రానికి కు బదిలీ ఉత్తర్వులు

### సూపర్ వైజర్, రెండవ ఏఎన్ఎంలకు సైతం స్థాన చలనం

### బదిలీ ఆర్డర్స్ తీసుకోకుండా సెలవుపై వెళ్లిన డాక్టర్..?



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 12: ప్రభుత్వ వైద్యుడికి, సిబ్బందికి మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలి వానలా మారి చివరకు ఆరోగ్య కేంద్రాన్ని ప్రక్షాళన వైపు ఉన్నత అధికారులను నడిపించింది. షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాఘవేందర్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి ప్రక్షాళన చర్యలు చేపట్టారు. విశ్వసనీయ కథనం ప్రకారం బూర్గుల వైద్య ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ రాఘవేందర్ ను రంగారెడ్డి జిల్లాలోని ఇర్విన్ ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. అయితే ఈ ఉత్తర్వులు వెలువడగానే డాక్టర్ రాఘవేందర్ ఉత్తర్వులు తీసుకోకుండా సెలవుపై వెళ్ళిపోయినట్లు తెలుస్తుంది. అదేవిధంగా ఈ ఆరోగ్య కేంద్రంలో సూపర్వైజర్ గా పని చేస్తున్న అమృతను తిరిగి నందిగామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. అదేవిధంగా రెండవ ఏఎన్ఎం శ్రీలతను రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు బదిలీ చేశారు. బూర్గుల వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తోపాటు మరో ఇద్దరు సిబ్బంది పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం గమనార్హం. డాక్టర్ రాఘవేందర్ పై పిహెచ్సి సిబ్బంది చేసిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి విచారణ బృందాన్ని నియమించారు. విశాల బృందం బూర్గుల వైద్య ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని పలువురిని విచారణ జరిపిన సందర్భంగా నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. అయితే ఈ నివేదికను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి పంపించడంతో కలెక్టర్ సిబ్బందిపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అయితే ఈ బదిలీలపై స్థానిక అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫిబ్రవరి 5న ఉన్నతాధికారులు బదిలీ ఉత్తర్వులు ఆరోగ్య కేంద్రాలకు పంపించినట్లు సమాచారం..

# ఈ లోకాన్ని చల్లగా చూడు శివయ్య..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య

### రామలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులు

### శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం

### శివయ్యకు అభిషేకం చేసిన ఎమ్మెల్యే శంకర్, అనురాధ దంపతులు



షాద్నగర్ నియోజకవర్గం నేడు శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 12 : తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత మహిమానిత్వమైన, స్వయంభూ లింగం శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఆయన సతీమణి అనురాధ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం రామేశ్వరంలో స్వామి వారి



బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ నిర్వహణ అధికారి శివ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ దంపతులతో స్వామి వారికి అభిషేకం చేయించారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ దంపతులు, కృష్ణ దంపతులు, నవీన్ దంపతులు, బుడ్డ నరసింహా దంపతులు, మంకాళి శ్రీశైలం దంపతులు, అలాగే కాంగ్రెస్ నేతలు అగ్గనూరు బస్వం, చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, భార్గవ కుమార్ రెడ్డి, సంపత్ కుమార్, పినమోని శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ లోకాన్ని చల్లగా చూడు శివయ్య

ఈ లోకాన్ని చల్లగా చూసే స్వామి ముక్కంటి శివయ్య అని ఆయన ఆశీసులు భక్తులపై ఎల్లవేళలా ప్రసరిస్తాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఆయన కరుణా కటాక్షాలతో ప్రభుత్వం ప్రజలను చల్లగా పాలిస్తుందని అన్నారు. శివరాత్రి మహాదిన పర్వాన బ్రహ్మోత్సవాలు ప్రభుత్వ అత్యంత వైభవంగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి ఆయనను సన్మానించారు.

### ఉత్సవాలు ఇలా..

ఫరూక్ నగర్ మండలం రామేశ్వరంలో ఈనెల 11వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయనీ ఆలయ కార్య నిర్వహణ అధికారి శివకుమార్ తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగే ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి మొదటి రోజు గణపతి పూజ, రుద్ర హోమం, ధ్వజారోహణం ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు ఉంటాయి. 12వ తేదీన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. 13న నంది సేవ, అగ్ని గుండాలు తదితర కార్యక్రమాలు ఉంటాయి. 14న రుద్రాభిషేకం, విశేష అలంకరణ నిర్వహిస్తారు. 15వ తేదీన మహాశివరాత్రి ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయి. 16న రుద్రహోమం పూర్ణాహుతి కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. 17వ తేదీన ఉదయం 9 గంటలకు శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం జరుగుతుంది. 18న శివతీర్థంతో కార్యక్రమాలు ముగుస్తాయని నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..

# ఘనంగా గాయని మాలతి ఈవెంట్ ప్రారంభం

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం పొందడానికి గాయని వంజా మాలతినాయుడు సారథ్యంలోని వియంయన్ కల్చరల్ ఆర్గనైజేషన్ -ఖమ్మం చేపట్టిన 116 మంది గాయనీగాయకులచే 116 సినీ గీతాల వేడుక ఘనంగా ప్రారంభమైంది. గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని సరెగా మ్యూజికల్ స్టూడియోలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్ ఒక






ఉత్సవాన్ని తలపించింది. ఉభయ ఖమ్మం జిల్లా నుంచి 40 మంది గాయనీ గాయకులు మాలతితో కలిసి పాడడం విశేషం. స్వరమాధురి అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు,ఆరేపల్లి పున్నయ్య, కార్యదర్శి యస్ ప్రకాష్,ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు డి.దేవీప్రియ,మొగిలి ఎంటర్టైన్మెంట్స్ అధినేత గుణకర్,ఎన్ ఎస్ ఎంటర్టైన్మెంట్స్ అధినేత నాగసాయి,స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ అధ్యక్షులు కుటుంబరావు తోపాటు గాయకులు గణపతిరాజు,మేకల ఇశ్రాయేలు,శేఖర్ బాబు,జనార్ధన్,సంగయ్య,కాలె జనార్ధన్,భౌమిక్ సాయి జయరాజు, లక్ష్మణ్, శ్యాంసుందర్, బిక్షం,కళ్యాణి,ఉలవపుడి లక్ష్మీ నారాయణ, స్వప్న,కావేరి రామారావు, లక్ష్మీనారాయణ, వి.మోహన్ తదితరులు సినిమా గీతాలు ఆలపించారు.

### ప్రధాన ఆకర్షణగా కొప్పోలు ప్రవీణ్

పాడుతా తీయగా ఫేం,ప్రముఖ గాయకుడు కొప్పోలు ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. మాలతితో కలిసి గువ్వా గోరింకతో ,తెలిసిందిలే తెలిసిందిలే నెలరాజ నీ రూపు తెలిసిందిలే అనే యుగళ గీతాలను ఆలపించి కార్యక్రమానికి నిండుదనం తెచ్చారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ పూర్వ సభాపతి మధుసూదనాచారి,వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త బింగి నరేందర్ గౌడ్,గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త,దక్షిణ భారత సమన్వయకర్త పద్దు వెంకట్,సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్

### కౌంటింగ్ ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిబంధనల ప్రకారం మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పై గురువారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 5 మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మెష్ ఏర్పాట్లతో, కౌంటింగ్ విధుల అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్తుతో, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, ప్రతి కౌంటింగ్ కేంద్రంలో రూట్ మ్యాప్ బోర్డులు ఏర్పాట్లు చేసినట్లు అన్నారు. కౌంటింగ్ హాల్స్ లో కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, వీరందరికి సంబంధిత పాసులు జారీ చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రారంభ మవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని అన్నారు. కౌంటింగ్ తర్వాత రిజెక్ట్ ఐనా బ్యాలెట్ పత్రాలతో సహా మొత్తం ఎన్నికల సామాగ్రి సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఏదులా పురం లోని 31 వార్డులు, మధిరలోని 22 వార్డులకు, సత్తుపల్లి లోని 23 వార్డులకు, వైరా, కల్లూరు లోని 20 వార్డులకు రెండు రౌండ్ లలో కౌంటింగ్ పూర్తయ్యేలా టేబుల్స్ వేసి కౌంటింగ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికల కౌంటింగ్ సంబంధించి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్స్ తరలించే ప్రక్రియ గురించి ముందుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందించి, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ విధుల అధికారులు విధుల్లో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వవద్దని, అప్రమత్తంగా ఉంటూ, తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. మునిసిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉంటూ, ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, అధికారులు, కౌంటింగ్ సిబ్బందిని గైడ్ చేస్తూ, ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లుదా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఖమ్మం కోర్టులో ఇంకుడు గుంతల నిర్మాణం





ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణం లో ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ కోర్టు ఆవరణలో అనుకూలమైన ప్రదేశాన్ని ఎంపిక చేసి ఇంకుడు గుంత నిర్మాణం కోసం జిల్లా జడ్జి రాజగోపాల్ , జాల సత్యనారాయణ, స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది చల్లా కోటయ్య తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ డి రమేష్ కుమార్ విశ్రాంత ఉపసంచాలకులు భూగర్భ జలవనరుల శాఖ, న్యాయమూర్తులు, న్యాయవాదులు, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ రాజగోపాల్ మాట్లాడుతూ సహజ వనరుల సంరక్షణ కోసం స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చల్లా కోటయ్య చేస్తున్న సేవలు నేడు అవసరమని, అమూల్యమైనవి అభినందనీయం అన్నారు. సమాజం స్వచ్ఛంద సేవకులను ఎల్లప్పుడూ ఆదరిస్తుంది అన్నారు. మంచి





కార్యక్రమాలకు మా వంతు సహకారం ఉంటుంది అన్నారు. సమాజోద్ధరణ కార్యక్రమాలకు కొంత సమయాన్ని భవిష్యత్ తరాల కోసం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం మరియు వాటి నిర్వహణ పద్ధతులు సాంకేతిక సలహాలు సూచనల కోసం డాక్టర్ జాల సత్యనారాయణ 9989985102, లేదా డాక్టర్ డి రమేష్ కుమార్ 9866631720 చరవాణి ద్వారా సంప్రదించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి దిలీప్ , వెంకట్ గుప్తా, నేరేళ్ల శ్రీనివాస్, కొల్లి సత్యనారాయణ, ఎం నిరంజన్ రెడ్డి, ఆకుల శేఖర్ బాబు, ఆర్. ఎన్. స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బూడిదంపాడు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసర శ్రీను




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో భారతి రియల్ ఎస్టేట్ అధినేత గుడిబండ్ల దీపక్ బావమరిది అమర్లపూడి వేణు వివాహ వేడుకలో పాల్గొన్న ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్, జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, కామా ప్రభాకర్, కరాటే వేణు, దాసరి శ్రీను, దామల్ల సత్యం, కొట్టే నరేందర్, జమ్మి వీరబాబు, చింతపల్లి వెంకటేశ్వర్లు, బిందె రమేష్ తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## నూరు శాతం సర్వే పూర్తి చేయాలి ఆర్డీఓ గ్లోరియా అన్నారు



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 12 : నూరు శాతం సర్వే పూర్తి చేయాలని ఆర్డీఓ గ్లోరియా అన్నారు. బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ లొ బిఎల్ఓ లతో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలిమ ఆధ్వర్యంలో రీ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బంది కి కేటాయించిన రీసర్వే పనులలో నూటికి నూరు శాతం పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పూర్తిచేయాలని ఆర్డీవో గ్లోరియా సిబ్బందికి ఆదేశించారు.

## మచిలీపట్నం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా

### మాజీ కౌన్సిలర్ శొంఠి రామకృష్ణ

### శుభాకాంక్షలు తెలిపిన బూరగడ్డ శ్రీకాంత్



గుడివాడ, ఫిబ్రవరి 12 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ) ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు చేసిన మంచి వ్యక్తి తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, 29వ వార్డు మాజీ కౌన్సిలర్ శొంఠి రామకృష్ణ అని జనసేన పార్టీ గుడివాడ నియోజకవర్గఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. గురువారం రామకృష్ణ ఇంటికి వెళ్లి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ

**శాసనసభ్యులు వెనిగండ్ల రాము**

శొంఠి రామకృష్ణకి పార్లమెంటు పరిధిలో పదవి ఇవ్వటం చాలా సంతోషమన్నారు. భవిష్యత్తులో రామకృష్ణ మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని కోరుతూ, కూటమి నాయకులకు ఎల్లప్పుడూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయుకులు తిరుపతిరావు, చీకటి సూర్యనారాయణ, మొక్కపాటి సూర్యం, నీలిశెట్టి శ్రీను, జనసేన నాయుకులు విగ్నేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ సాయన రాజేష్, బుడమా రాజు, బూరగడ్డ వెంకటేశ్వర రావు,కంచనపల్లి నాగేశ్వరావు, రవికుమార్, సాయిపవన్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగిని సత్కరించిన సి.జి.హెచ్.ఎస్ డాక్టర్లు



నేటి శుభోదయ: పోస్టల్ డిపార్ట్మెంట్ లో మూడున్నర దశాబ్దాలు విశేష సేవలందించి, ఉద్యోగ విరమణ చేసిన పోస్టల్ అసిస్టెంట్ దేసు సుబ్బారావును సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ ( సిజిహెచ్ఎస్ ) డాక్టర్లు, ఉద్యోగులు సన్మానించారు. గురువారం నగరంపాలెం లోని సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో దేసు సుబ్బారావు దంపతులను సిజిహెచ్ఎస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ టి.సిహెచ్.కోటేశ్వరరావు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ కొండా నాగార్జున తదితరులు పట్టు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ..పోస్టల్ శాఖకు, సిజిహెచ్ఎస్ కు ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. గుంటూరు సిజిహెచ్ఎస్ ఏర్పాటుకు దేసు సుబ్బారావు ఎన్నో సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. సీనియర్ మెడికల్ ఆఫీసర్ కె.నాగార్జున మాట్లాడుతూ.. పోస్టల్ శాఖ ఇచ్చిన ప్రోత్సాహం, సహకారంతోనే సిజిహెచ్ఎస్ వైద్యశాలలన్నీ పోస్టల్ శాఖ భవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు. దేసు సుబ్బారావు మాట్లాడుతూ..తనను సొంత స్టాఫ్ గా భావించి, ఘనంగా వీడ్కోలు చెబుతున్న సిజిహెచ్ఎస్ డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిజిహెచ్ఎస్ లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు గుమ్మడి సీతారామయ్యచౌదరి, ఉద్యోగులు అయేషా బేగం, సునీల్, పేరేశ్వరరావు, మురళీ, రామారావు, మక్బూల్, వెంకటేశ్వర్లు, రత్నరాజు, నందమణి పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చింతూరులో కదం తొక్కిన కార్మికులు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం చింతూరు లో ఏర్పాటు చేసిన సభ కారం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. గిరిన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ సమ్మెను ఉద్దేశించి మాట్లాడినారు. ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్లు ప్రవేశపెట్టి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పని గంటల విధానాన్ని మార్చివేసి దోపిడీ వ్యవస్థను ప్రవేశ పెట్టేందుకే లేబర్ కోడ్లను ముందుకు తెస్తుందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పేరు మార్చుతూ జి రామ్ జి పేరుతో ఉపాధి పథకాన్ని ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల్లో బంధించే ప్రయత్నం చేస్తుందని దీనికి ప్రతి ఒక్కరు వ్యతిరేకించి ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికుల కనీస



వేతనాలు పెంచకుండా ఏళ్ల తరబడి వెట్టిచాకిరి చేయిస్తూ బానిసలుగా కార్మికుల బ్రతుకులు మారుస్తుందని ప్రశ్నించే గొంతుకలను నొక్కేసే విధంగా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని ఇటువంటి ప్రభుత్వానికి పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్పాలన్నారు. మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మడివి శ్రీదేవి మాట్లాడుతూ మోడీ పాలనలో కూటమి ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచుతూ ఉందని విద్యుత్ బిల్లులు సవరణ పేరుతో భారం మోపుతుందన్నారు. రోజు రోజుకు నిత్యాసర వస్తువులు పెరుగుతున్నాయని మహిళలకు కూటమి ప్రభుత్వం 18 వేల రూపాయలు అధికారంలోకి వస్తే ఇస్తామని చెప్పిన హామీ మరిచిందన్నారు. 50 ఏళ్లకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి పింఛను అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరములు కావస్తున్న నేటికీ అమలు చేయలేదన్నారు. యూటీఎఫ్ జిల్లా నాయకులు పండా కృష్ణయ్య మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఎరువుల సబ్సిడీ కూడా నామమాత్రం గానే ఇచ్చిందని ప్రైవేటీకరణ పేరుతో నేడు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించాలని యు టి ఎఫ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ బడిలోనే చదవాలి విద్యలో ఎదగాలని కార్యక్రమం ప్రారంభించిందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివిస్తూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యాభ్యాసం ఎలా జరుగుతుందో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తూ పాఠశాలలలో తరచూ వెళ్లి పరిశీలించాలన్నారు. అనంతరం ఎర్రంపేట ఆర్టీసీ బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్, అంబేద్కర్ సెంటర్ ఇందిరా , రాజీవ్ సెంటర్ వరకు 400 మంది మహిళలు సిఐటియు జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొట్టం రాజయ్య, మడకం చిన్నయ్య, మహిళా సంఘం నాయకులు మల్లం సుబ్బమ్మ, అంగనవాడి రంగం, ఆశ వర్కర్స్ రంగం, వెలుగు వివో ఏ రంగం, స్కూల్ శానిటేషన్, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం, విఆర్ఓ రంగం, జిసిసి రంగం నుండి నాయకులు సోడి దుర్గారావు, నూక రత్నం, రవ్వ వీరమ్మ, పుష్ప, సురేష్, రాములమ్మ, కుంజ రామయ్య, సోడి సుబ్బయ్య, స్వామి పాల్గొన్నారు.

## అక్షర స్కూల్ లో జిజ్ఞాస-2026 ఎగ్జిబిషన్

### సైన్స్ ఫెయిర్ లు విజ్ఞాన భండాగారాలు

### ది జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి.

### ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి



తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి లోని అక్షర హైస్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిజ్ఞాస-2026 ఎగ్జిబిషన్ సైన్స్ ఫెయిర్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా




గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థి దశలో శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో ఈ విజ్ఞాన ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని , ఈ ఆధునిక కాలంలో ఎంతో విజ్ఞన ప్రగతి జరిగినప్పటికీ ఇంకా కొన్ని మూఢ నమ్మకాలు సమాజంలో ఉన్నాయని,అవి బాల్యంలోనే పిల్లలకు మూఢ నమ్మకాలు అని అర్థమయ్యేలా చేయగలిగేవి ఈ సైన్స్ ఫెయిర్ లే అని చెప్పారు.వీటి ద్వారా హేతుబద్ధత పెరిగి పిల్లల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తుందని చెబుతూ ఇలాంటి సైన్స్ ఫెయిర్ ను వరుసగా పదోసారి నిర్వహిస్తున్న అక్షర పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. పాఠశాలలో జిజ్ఞాస 2026 సైన్స్ ఎగ్జిబిషన్ కోసం 240 పై గా మోడల్స్ విద్యార్థులు సిద్ధం చేశారు. ప్రీ ప్రైమరీ కేటగిరి, ప్రైమరీ కేటగిరి,హై స్కూల్ కేటగిరి వారిగా ఓటింగ్ విజేతలను ఎంపిక చేయడం జరిగింది. ఓటింగ్లో ఎగ్జిబిషన్ విసిట్ చేసిన వారందరూ పిల్లలకు ఓటు వేసి సహకరించడం జరిగింది.ఓటింగ్ లో గెలిచిన విద్యార్థులకు మోడల్స్, సర్టిఫికెట్స్ తో అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంఈఓ చంప్లా నాయక్ ,తలకొండపల్లి,రాంపూర్ సర్పంచ్ లు కటికల శేఖర్, వట్టెల శ్రీశైలం, ఆమనగల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి , పి డి జి చెన్నకిషన్ రెడ్డి , క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య , కేబినెట్ ట్రెజరర్ బి ఆర్ రాంరెడ్డి ,జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య ,పి ఆర్ కె నాగరాజు , పి ఎస్ ఎన్ రాజు ,గంప శ్రీను ,కండె ఓంకారం,జూలూరి రమేష్ ,జి శ్రీనివాస్ రెడ్డి ,చేగూరి వెంకటేష్ ,జల్కం రమేష్ ,పిప్పళ్ల వెంకటేష్ ,గూడ రాజు ,రావుల కుమార్ గౌడ్ , జహంగీర్ ఆలీ ,ఆప్టోమెట్రిస్ట్ రాజేందర్,క్లబ్ పి ఆర్ ఓ పాషా, రమేష్ ,శ్రీకాంత్ రెడ్డి మరియు ట్రస్మా ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ గోలి శ్రీనివాస్ రమేష్ లక్ష్మణ్



,పాత్రికేయులు విష్ణువర్ధన్ ,వెంకట్ రెడ్డి , తిరుపతయ్య , శేఖర్ ,విజయ్, మహేష్ , సురేందర్ ,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

## వైద్యశాలలో సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి

## రోగులు పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ.



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) ఫిబ్రవరి 12 : బాపట్ల: పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారిని ఆరోగ్యం వంతులుగా తీర్చిదిద్దుతున్నామని బాపట్ల ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ అన్నారు. గురువారం ఏరియా వైద్యశాలలో సిబ్బంది పనితీరు, ఎక్సరే, స్కానింగ్, రక్త పరీక్షలు, మందులు పంపిణీ చేసే గది, ఎమర్జెన్సీ వార్డ్, సాధారణ వార్డులు క్షుణంగా పరిశీలించి వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి సిబ్బంది పనితీరు రోగులతో ప్రవర్తిస్తున్న విధివిధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం వైద్యశాలలో ఓపి శాతం పెరిగిందని చాలామంది ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను సంప్రదించి వైద్యశాలలో అందించే నాణ్యమైన మందులను వాడుతూ రోగులు వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారన్నారు.

**సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలి**

ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఎదురైతే నేరుగా తనను కలిసి సమస్యను తెలపాలని



ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే సమస్యను పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతామన్నారు. వైద్యశాలలో 21 మంది నిపుణులైన వైద్యులు ఉన్నారని ఒక్కొక్క ఆరోగ్య సమస్యకు ఆ వైద్యులు సమస్యను బట్టి రోగానికి వైద్యం అందించడంతో పాటు నాణ్యమైన మందులు ఇచ్చి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత తమపై ఉందన్నారు. 21 డాక్టర్ల పర్యవేక్షణలో 89 మంది నర్సుల బాధ్యతతో కూడిన విధి నిర్వహణ చేస్తూ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

**రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవు**

పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులు, ఓపి విధానంలో వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చూపించి వారికి సరైన సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తే వారిపై విచారణ చేసి నిర్లక్ష్యం వహించినట్లు రుజువైతే వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోగుల పట్ల సిబ్బంది ఓపికతో ఉంటూ సరైన సమాధానం చెప్పి ఆరోగ్యం వంతులుగా చేయాలని సూచనలు చేశారు. రోగులు కూడా విధి నిర్వహణలో ఉన్న వైద్యులను సిబ్బంది పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా దురుసుగా వ్యవహరించకుండా ఒత్తిడి లేని వైద్యాన్ని వైద్యుల నుండి పొందాలని రోగులకు సూచనలు చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చిన, స్పెషల్ పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి కె. జయంతి.

### నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 12 నేటి శుభోదయ ప్రతినిధి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నం. 04/2019 సెక్షన్లు 366(ఎ), 376 మరియు పోక్సో చట్టం 2012లోని సెక్షన్లు 5,6. ఈ కేసులో నిందితుడు వద్దెరాజు మైనర్ బాలికను అపహరించి, అత్యాచారం చేసిన కేసులో పూర్వ పరాలు విన్న స్పెషల్ పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి కె. జయంతి. నిందితుడు చేసిన నేరం నిరూపితమైనందున ఐపిసి సెక్షన్ 376(2)(అ), 366(ఎ), 506, పోక్సో చట్టంలోని సెక్షన్ 5(శ్రీ), 6 ప్రకారం దోషిగా నిర్ధారించి, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక సంవత్సరం సాధారణ కారాగారశిక్షఅనుభవించవలసి ఉంటుందని తీర్పు ఇచ్చారు. నిందితుని వివరాలు: వద్దెరాజు ఏ భీమంగొడ్డెన్ల రాజు, తండ్రి వీరయ్య, వయస్సు 28 సంవత్సరాలు, వృత్తి ట్రాక్టర్ డ్రైవర్, చిట్కుల్ గ్రామం, పటాన్చెరు మండలం, సంగారెడ్డి జిల్లా కేసు విచారణలో భాగంగా కృషి చేసిన అధికారులు: స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. సురేందర్ రెడ్డి, దర్యాప్తు అధికారి ఎ. మోహన్ రెడ్డి ఎస్ఐ, వట్‌పల్లి పోలీస్ స్టేషన్. తదుపరి దర్యాప్తు అధికారి పి. శ్రీధర్ రెడ్డి, అప్పటి డిఎస్పీ, సంగారెడ్డి. ప్రస్తుతం ఎస్‌హెచ్ఓగా ఎన్. లవకుమార్, ఎస్ఐ, వట్‌పల్లి పోలీస్ స్టేషన్. భరోసా లీగల్ టీమ్ కోర్ట్ డ్యూటి అధికారి బి. భాస్కర్, స్పెషల్ పోక్సో కోర్టు లైజనింగ్ అధికారి: బి.శంకర్, హెడ్ కానిస్టేబుల్, జిల్లా లైజనింగ్ అధికారి: కె. సత్యనారాయణ ఎస్ఐ లను ఎస్పీఅభినందించారు.

## శ్రీవారి పాదయాత్రీకులకు అన్న ప్రసాద వితరణ



పులిచెర్ల, ఫిబ్రవరి 12,(నేటి శుభోదయ) :కర్ణాటక రాష్ట్రం ములభాగల్ నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న భక్తులకు శ్రీ విరుపాక్షమ్మ ఆలయ ధర్మకర్త, క్యాటరింగ్ నిర్వాహకులు గురు స్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిపారు. పాదయాత్ర భక్తులకు పులిచెర్ల మండలం కొత్తపేట ఘాట్ మార్గంలో వెలసిన శ్రీ గుండాలమ్మ ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి అరుణ దంపతులు, విజయ్ కుమార్, చంద్రబాబు, పుట్ట రమేష్ శెట్టి, దాక్షాయని, మల్లికార్జున, రామిరెడ్డి, ముని రెడ్డి, రెడ్డి సుధా, భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలి



పులిచెర్ల, ఫిబ్రవరి 12,(నేటి శుభోదయ) :అంగన్వాడి సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలని పులిచెర్ల ఐ సి డి యస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ యూనియన్ నాయకులు, సిబ్బంది డిమాండ్ చేశారు.పులిచెర్ల లో గురువారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు అంగనవాడి సిబ్బంది సార్వత్రిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా పులిచెర్ల పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం జరిపి, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ, అంగన్వాడీ సిబ్బంది పోషణా కార్యక్రమాలు, ప్రీ-స్కూల్ విద్య, గర్భిణీ స్త్రీలు మరియు బాలల ఆరోగ్య సేవలు వంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ తగిన పారితోషికం అందడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ. 26 వేలు, పెన్షన్ రూ. 10 వేలు అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి యూనియన్ నాయకురాలు ప్రేమలత, సరస్వతి, అలివేలు, మొబీనా తాజ్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కోసం సెక్షన్ 163 ఆదేశాలు - ఫ్యూచర్ సిటీ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్

### ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ సురక్ష ప్రతినిధి



తేదీ: 12-02-2026 షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 12: తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతి భద్రతలు కాపాడుటకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ జి. సుధీర్ బాబు, ఐపీఎస్, భారతీయ నాగరిక సురక్షా సంహిత (దీమీూా) సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు జారీ చేశారు. 13-02-2026 తేదీన ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు సంబంధిత కౌంటింగ్ కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో 5 మందికి మించిన గుంపులు కూడకుండా నిషేధం అమల్లో ఉంటుంది. ఈ ఆదేశాలు ఆమనగల్, ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మరియు చేవెళ్ల ప్రాంతాల్లో అమలులో ఉంటాయి. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేయబడింది. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

## ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్‌లకు ప్రోత్సాహం


### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, ఢిల్లీ , నేటి శుభోదయ ::: ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజన (పిఎం కేఎస్ వై ) పథకంలో భాగంగా వ్యవసాయ ప్రాసెసింగ్ క్లస్టర్లను స్థాపించడానికి పెట్టుబడిదారులకు గ్రాంట్-ఇన్-ఎయిడ్/సబ్సిడీ రూపంలో ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్ వెల్లడించారు. గత ఐదు సంవత్సరాలలో ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2 వ్యవసాయ ప్రాసెసింగ్ క్లస్టర్లను ఆమోదించినట్లు తెలిపిన కేంద్ర మంత్రి అందులో ఒకటి ఏలూరు జిల్లాకు, మరొకటి విజయనగరం జిల్లాలోనూ మంజూరు చేశామని చెప్పారు. రూ 25.85 కోట్ల వ్యయంతో ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేయబోయే క్లస్టర్ (రమణ్ సింగ్ గ్లోబల్ ఫుడ్ పార్కు -నూజివీడు మండలం మొర్సపూడి)కు ఇటీవలే శంకుస్థాపన కూడా జరిగిన విషయం తెలిసిందే. 2017 నుండి దేశంలో క్లస్టర్ విధానం ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వ్యవసాయ ప్రాసెసింగ్ క్లస్టర్లలో మౌలిక సదుపాయాల సృష్టి (ఏపిసి) కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆమోదించబడిన ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసేందుకు కూడా తగిన సహాయ సహకారాలు అందించాలని కేంద్ర మంత్రిని కోరారు.

## ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న.....

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని రూరల్, ఫిబ్రవరి-12 నేటి శుభోదయ: మంథని మండలం రచ్చపల్లి గ్రామ సర్పంచ్ కనవేన స్వప్న- శ్రీనివాస్, శ్రీనివాస్ తల్లి రాజమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.ఆయన వెంట తగరం శంకర్ లాల్, రవీందర్, రాఘవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రి పర్మిషన్ లేకుండా శివాజీ విగ్రహం ఏర్పాటు

## శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడంతో అడ్డుకున్న ఎస్సీ సంఘం నాయకులు

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రాత్రికి రాత్రి రెండు గంటల ప్రాంతంలో మహేశ్వరం





పోలీస్ స్టేషన్ ముందు ఉన్నటువంటి సర్కిల్ లో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది, ఇవి విగ్రహాన్ని బిజెపి నాయకులు శివాజీ విగ్రహాన్ని తీసుకువచ్చి చౌరస్తాలో ఉన్న. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాలు పక్కన పెట్టడంతో దళిత వర్గాలు అందరూ హుటాహుటిన వచ్చేసి ఈ యొక్క విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం జరిగింది. ఈ ఒక విగ్రహం ఏర్పాటు వెంట ఎవరి హస్తము ఉన్నదని తెలుపాలని దళిత వర్గాలు అందరూ ధర్నాకు దిగడం జరిగింది, దళితులంతా ఏకమై మహేశ్వరం పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలో పాల్గొని ఈ యొక్క విగ్రహం ఇంకా ఎవరెవరున్నారు మాకు తెలియాలని పట్టుబట్టి కూర్చోవడం జరిగింది, అలాగే శివాజీ విగ్రహం పెట్టడం మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కాకపోతే బాబు జగ్జీవన్ రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఉన్న వారి పక్కనే పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు, శివాజీ విగ్రహాన్ని పెట్టండి మహేశ్వరంలో కానీ జగ్జీవన్ రామ్ ప్రక్కన అంబేద్కర్ ప్రక్కన పెట్టకుండా మరి ఎక్కడైనా పెట్టండి వారికి మా యొక్క సహాయ సహకారాలు అందిస్తామని ఆర్థికంగా మేము కూడా సహాయం చేస్తామని ముందుండి విగ్రహం పెట్టడానికి కృషి చేస్తామని తెలిపారు. కానీ రాత్రికి రాత్రి ఎవరు పర్మిషన్ లేకుండా గ్రామపంచాయతీ అలాగే పోలీసువారి పర్మిషన్ తీసుకొని పెట్టాలని తెలియజేశారు, ఇందులో భాగంగా శివాజీ విగ్రహం పెట్టిన నాయకుల దగ్గరికి పోలీస్ బృందం వెళ్లి మీరు చేసిన పని చాలా తప్పు అని వెంబడే ఆ విగ్రహాన్ని అక్కడ నుండి తీసి వేరే దగ్గర పెట్టాలని తెలియజేశారు,ఈ విషయంలో మేము తగ్గేది లేదు అని బిజెపి నాయకులు తెలిపారు, మీరు ఇలా ప్రవర్తిస్తే మీపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, పోలీసులు నాయకులకు తెలియజేశారు,



బిజెపి సీనియర్ నాయకులకు పోలీసులు సర్దు చెప్పడంతో చెప్పడం మీ అక్కడినుండి విగ్రహం తీస్తాం కానీ మాకు తొందరలోనే న్యాయం జరిగేలా చూడండి శివరాత్రి బ్రహ్మోత్సవ లు ఉండడంవల్ల మేము ఎలాంటి ఘర్షణలు చేయొద్దని, మహేశ్వరం మండల కేంద్రంలోని ఈనెల 20వ తేదీన మా నాయకుల సమావేశంలో మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది ఆ తర్వాత మేము ఎక్కడ స్థలం చెప్తే గ్రామపంచాయతీ అలాగే పోలీస్ పర్మిషన్ తీసుకొని పెద్దల సమక్షంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు, చౌరస్తా ఏర్పాటు చేసినటువంటి శివాజీ విగ్రహాన్ని తీసుకు వెళ్లడం జరిగింది, ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బారీ ప్రదర్శన..

హైదరాబాద్ నేటి శుభోదయ : చిక్కడపల్లి టియుజేఏసి కార్యాలయం నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్డు మీదుగా లేబర్ కార్యాలయం వరకు మతోన్మాద, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా నినదిస్తూ కదం తొక్కిన కార్మికవర్గం.మతతత్వ కార్పొరేట్, పెట్టుబడి దారి శక్తుల ప్రయోజనాలకు అనుకూలంగా ప్రధాని మోదీ బీజేపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, మరియు విద్యుత్ సవరణ చట్టం-2025, వి.బి జి-రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్బిసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతిచడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని 2026, ఫిబ్రవరి-12, గురువారం రోజున చేపట్టిన అఖిల భారత సమ్మె సందర్భంగా టియుజేఏసి అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి అధ్యక్షతన బహుజన, వామపక్ష కార్మిక సంఘాలలోని బాగస్వామ్య సంస్థలు పెద్ద ఎత్తున సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమ్యూనిస్టు జే.ఏ.సీ కోలా జనార్ధన్, కె.హెచ్.పి.ఎస్. చర్చల చంద్రన్న ప్రసాద్, ఏ.ఐ.సి.టి.యు. అనిల్ కుమార్, శివాణి,ఎం.రాజు వై.రాంబాబు, పల్లె మురళి, కన్నా శ్రీనివాస్ , యాదగిరి రావు,తిరుమలయ్య,ఎస్.బి.ఎన్.కె.ఎస్. ఎస్.కుమార్, గడిపే చంద్రమౌళి, ఏ.ఐ.ఎఫ్.డి.డబ్ల్యూ. ఏ.పుష్ప, తాండ్ర కళావతి కుంభం సుకన్య, ఏ.ఐ.డబ్ల్యూ. టి.యు. ఝాన్సీ, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, టియుజేఏసి రంగారెడ్డి, హరిప్రసాద్, అడ్వకేట్ దామోదర్ రెడ్డి, జర్నలిస్ట్ మోహన్ బైరాగి, సీనిమా వేదిక లారా, టియుసిఐ ఖాశీం, బుజేందర్, లలిత, సుజి, కళాకారులు రాజేష్, రాణి, సుచరిత, రేణుక ఇతర ప్రజా సంఘాలకు చెందిన నేతలు పాల్గొన్న వారిలో ఉన్నారు. అనంతరం లేబర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యిందని ప్రకటించారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి అమలు




పరచడం కార్మికవర్గానికి తీవ్ర హానికరమన ఎత్తిచూపారు. కంపెనీ యజమానులకు, పెట్టుబడి దారులకు లాభదాయ కరమైన ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక చర్యలను, చట్టాలను వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నంపెట్టె రైతు వ్యతిరేక చట్టాల అమలులో వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ మయం చేసే కుట్రలోనే బాగం అని స్పష్టం చేశారు. ఇది దేశ ప్రజల ఆహారభద్రతకు పెను ప్రమాదకరమని, ఇలాంటి రైతు, ప్రజా వ్యతిరేక చర్యలను యావత్ ప్రజానీకం ముక్త కంఠంతో తిప్పి కొట్టాలని దేశ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లు-2025, రైతు వ్యతిరేక చట్టాల రద్దుకై సంఘటితంగా పోరాడాలని కోరారు. ఉద్యోగ, ఉపాధి భద్రతకు, 8 గంటల పనివిధానం అమలుకు, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, కనీస వేతనాల పెంపుదలకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. మణువాద బ్రాహ్మణీయ, కార్పొరేట్ విధానాలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు, అసంఘటిత కార్మిక హక్కుల పరిరక్షణ, మెరుగైన జీవన ప్రమాణాల పెరుగుదలకు ఐక్య ఉద్యమాలాను తీవ్ర పర్చాల్సిన అవసరం నేడు యావత్ భారత సమాజంపై ఉందని గుర్తు చేశారు.

# ఏపీలో వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, అభివృద్ధికి ప్రాధాన్యం

### దేశవ్యాప్తంగా 273 ప్రాజెక్టులకు అనుమతి

### ఏపీలో 5 ప్రాజెక్టులు చేపట్టిన ఎన్ ఎం ఈటి

### ఏపీ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరిన ఏలూరు ఎంపీ


ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఎన్ ఎం ఈటి ) కింద ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా, అనేక గనుల అన్వేషణ మరియు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.



కిషన్ రెడ్డి తెలిపారు. దేశ అభివృద్ధికి కీలకమైన వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, అభివృద్ధి (ఎన్ ఎం ఈటి ) పనులపై వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. కేంద్ర మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా మొత్తం 289 ప్రాజెక్టులు చేపట్టగా వీటిలో 273 ప్రాజెక్టులకు ఇప్పటికే అనుమతివ్వగా, మరో 16 ప్రాజెక్టులు ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల కోసం మొత్తం 1729.35 కోట్ల నిధులు కేటాయించగా 922.83 కోట్ల నిధులు ఇప్పటికే విడుదల చేశారు. ఏపీకి సంబంధించిన 5 ప్రాజెక్టులకు అనుమతివ్వగా, మరొక ప్రాజెక్టు ప్రతిపాదన దశలో ఉన్నదని తెలిపారు. ఏపీకి సంబంధించిన ప్రాజెక్టుల్లో ప్రభుత్వ సంస్థలతోపాటు మూడు ప్రైవేటు సంస్థలకు కూడా అనుమతి ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఇచ్చిన సమాధానంలో మంత్రి తెలిపారు. వీటిలో జియో మెరైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, క్రిటికల్ మినరల్ ట్రాకర్, మైనింగ్ టెక్ కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఉన్నాయి. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఎన్ ఎం ఈటి) కింద చేపట్టిన ఈ ప్రాజెక్టులలో 43 ప్రాజెక్టులతో గుజరాత్ దేశంలో మొదటి స్థానంలో ఉండగా, 32 ప్రాజెక్టులతో మధ్యప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఏపీలో అనుమతించిన ప్రాజెక్టులకు 66.67 కోట్లు కేటాయించగా 30.15 కోట్లు ఇప్పటికే విడుదల చేశారని, ఆయా ప్రాజెక్టులు కార్యాచరణలో ఉన్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ఏపీలో వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

## వైద్య సంస్థల్లో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయండి

### పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం అన్ని స్వయం ప్రతిపత్తి గల వైద్య సంస్థలలో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయాలని, ఈ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరిండానికి పారదర్శక అంతర్ - సంస్థాగత బదిలీ విధానం ఏర్పాటు చేయాలని గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్‌సభలో జీరో అవర్‌లో పార్లమెంట్ దృష్టికి తెచ్చారు. లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి వైద్య సంస్థలలో పనిచేస్తున్న ఆరోగ్య సంరక్షణ నిపుణులకు, ముఖ్యంగా మహిళలకు, ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం లేకపోవడం బాధేస్తోందని అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ఉమ్మడి విధానం లేకపోవడం వల్ల చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి తమ జీవిత భాగస్వాముల నుండి విడివిడిగా జీవించాల్సి వచ్చిందని, దీనివల్ల రాజీనామాలు, వృత్తిపరమైన అస్థిరత, పరోక్ష లింగ వివక్షకు దారితీసిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభ దృష్టికి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వాన్ని అన్ని స్వయంప్రతిపత్తి గల వైద్య సంస్థలలో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానాన్ని అమలు చేయాలని, ఈ దీర్ఘకాలిక కష్టాన్ని పరిష్కరించడానికి పారదర్శక అంతర్-సంస్థాగత బదిలీ విధానాన్ని ఏర్పాటు చేయాలని లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం



ఏన్కూర్, (నేటి శుభోదయ):: ఏన్కూరు మండలంలో నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏన్కూర్‌లోని సీఐటీయూ కార్యాలయం నుంచి కార్మికులు ర్యాలీగా బయలుదేరి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస సౌకర్యాలు అందించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు మాట్లాడుతూ.... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు లేబర్ కోడ్ ల ను కార్మికుల జీవన విధానంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు.కార్మికల వ్యతిరేక విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేబర్ కోడులను రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా కార్మికులు మరింతగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రావని, సుశీల, ఇందిరాగాంధీ, విజయకుమారి, కమలమ్మ, ముత్యాలరావు, బిక్షమయ్య, వెంకటేశ్వర్లు, లెనిన్, నాగేశ్వరరావు , హమాలి కార్మికులు, సివిల్ సప్లై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు



వైరా, నేటి శుభోదయ ::: మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన వైరా బస్టాండ్ నుండి వైరా మండలం స్నానాల లక్ష్మీపురం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేదీ(ఆదివారం )తెల్లవారుజామున ఉదయం 3:00 గంటల నుండి వైరా బస్టాండ్ నందు ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా స్నానాల లక్ష్మీపురం నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదావకాశాన్ని వైరా మరియు పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.భక్తులు రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

## డార్విన్ జయంతి సందర్భంగా సహజ వ్యవసాయానికి శాస్త్రీయ ఆధారం గుర్తింపు




పులిచెర్ల, ఫిబ్రవరి 12,(నేటి శుభోదయ) :ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త చార్ల్స్ డార్విన్ జయంతి (ఫిబ్రవరి 12, 1809) సందర్భంగా ఆయన ప్రతిపాదించిన "నేచురల్ సెలెక్షన్" సిద్ధాంతం ప్రకృతి వ్యవసాయానికి శాస్త్రీయ పునాది అని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధి షాలి పేర్కొన్నారు. డార్విన్ జీవుల పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ "సర్వైవల్ ఆఫ్ ది ఫిట్టెస్ట్" అనే భావనను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్రకృతికి అనుగుణంగా మారిన జీవులే నిలబడతాయని ఆయన వివరించారు. ఇదే సూత్రం సహజ వ్యవసాయ విధానాలకు వర్తిస్తుందని బోధి షాలి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డార్విన్ జయంతి రోజు మనం గుర్తుంచుకోవాల్సింది ప్రకృతి సమతౌల్యం. స్థానిక విత్తనాలు, జీవ వైవిధ్యం, నేలలోని సూక్ష్మజీవులు -- ఇవే పంటల ఆరోగ్యానికి ఆధారం. రసాయనాల కంటే ప్రకృతి పద్ధతులే స్థిరమైన వ్యవసాయానికి మార్గం" అని అన్నారు.డార్విన్ జీవ వైవిధ్యానికి ఇచ్చిన ప్రాధాన్యత సహజ వ్యవసాయంలో కూడా ప్రతిఫలిస్తుందని, మిశ్రమ పంటలు, జీవామృతం వంటి పశువుల ఆధారిత ఇన్పుట్లు, నేల సజీవత్వాన్ని కాపాడే విధానాలు రైతులకు దీర్ఘకాల ప్రయోజనాలను అందిస్తాయని ఆయన వివరించారు."ప్రకృతి తన నియమాల ప్రకారం పనిచేస్తుంది. మనం ప్రకృతితో కలిసి సాగు చేయాలి గాని, దానికి వ్యతిరేకంగా కాదు" అని, డార్విన్ జయంతి సందర్భంగా సహజ వ్యవసాయంపై అవగాహన పెంపు అవసరమని బోధి షాలి పేర్కొన్నారు.

## వెంకటాపూర్ లో శివ స్వాముల జ్యోతి ఇరుముడి

### హాజరైన సర్పంచ్ సర్పంచ్ బూజ్జూరు పుష్పమ్మ అంజన్ రెడ్డి

### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం నూతన చైర్మన్: కుమ్మరి జగన్





తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో శివ స్వాముల జ్యోతి ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బూజ్జూరు పుష్పమ్మ అంజన్ రెడ్డి హాజరయ్యారు. శివ స్వాముల ఇరుముడి కార్యక్రమానికి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం నూతన చైర్మన్ కుమ్మరి జగన్ 10,000 వేల రూపాయలు శివ స్వాములకు అందజేయడం జరిగింది.జగన్ మాట్లాడుతూ శివ స్వాములు 41 రోజుల కఠిన దీక్షా నియమాలతో,ఇరుముడి (జ్యోతిర్ముడి) ధరించి శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి చేసే ఒక పవిత్రమైన యాత్ర.శివరాత్రి/కార్తీక మాసంలో వీరు పసుపు/కాషాయ వస్త్రాలు ధరించి,నల్లమల అడవుల గుండా శ్రీశైలం చేరుకుని,భ్రమరాంబికా మల్లికార్జున స్వామిని పూజిస్తారు. గ్రామంలో 12 మంది శివ మాల ధరించి శ్రీశైలం చేరుకోవడానికి గురువారం ఘనంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించిన స్వస్థములకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ మూడవ వార్డు సభ్యుడు గొర్రె మల్లేష్ స్వామి, హరీష్ గురుస్వామి, హరీష్ కన్నె స్వామి, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కీసర యువతి తేజశ్రీకి అల్లూరి పురస్కారం..!





నేటి శుభోదయ: తేజశ్రీ తన ప్రతిభతోనే కాకుండా తన క్రమశిక్షణ, అంకితభావంతో కూడా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఒక యువతిగా కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, వృత్తిపరంగా ముందుకు సాగడం సులభం కాదు. అయితే, తేజశ్రీ తన కృషి, పట్టుదలతో ప్రతి సవాల్‌ను అవకాశంగా మలుచుకుంది. వీడియో ఎడిటింగ్ రంగంలో ఆమె చూపుతున్న నైపుణ్యం, సృజనాత్మక దృష్టికోణం ఆమెను ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయి. ప్రతి వార్తా కథనాన్ని సమాజానికి చేరే విధంగా భావోద్వేగంతో, నిబద్ధతతో తీర్చిదిద్దడం ఆమె ప్రత్యేకత. ఆమె చేసిన ప్రతి పని సమాజానికి ఒక సానుకూల సందేశాన్ని అందిస్తోంది. యువతులు తమ ప్రతిభను నమ్ముకుని ముందుకు సాగితే ఎంతటి శిఖరానికైనా చేరగలరని తేజశ్రీ తన ప్రయాణంతో నిరూపించింది. ఈ అవార్డు ఆమె సాధనకు మాత్రమే కాదు, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు నాంది కూడా అని ముఖ్య అతిథులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రతిభావంతురాలిని సత్కరించడం తమకు గౌరవంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. తేజశ్రీ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకుని తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన గుర్ల తిరుమలేష్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ : శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు, సీనియర్ నేత గుర్లతిరుమలేష్ జన్మదిన సందర్భంగా గురువారం నందినగర్ లో మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ కి మీలాంటి యువకులదే ప్రధాన పాత్ర ఉంటుందని రాబోయే రోజుల్లో మంచి మంచి అవకాశాలు మీలాంటి యువకులకే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, సాగర్, సోమేశ్వర్ రెడ్డి, ప్రసాద్ బాబు, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జోలికొస్తే తరిమికొడతాం

## కాంగ్రెస్ ఓటమికి భయపడి కొనుగోలుకు తెరలేపింది.



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 (నేటి శుభోదయ)యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ పదవి మాదే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎన్టీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి. ఓటమి పాలుకాబోతున్న కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీ అభ్యర్థుల కొనుగోలుకు తెరలేపిందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎన్టీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జోలికొస్తే తరిమికొడతామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో మీడియా సమావేశంలో పాల్గొని పట్టణ ఓటర్లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 10వ వార్డులో ఓడిపోతామని భావించే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆవుల మమతాసాయియాదవ్ను అప్రజాస్వామికంగా కొనుగోలు చేశారన్నారు. ప్రత్యక్ష ఓటింగ్లో పాల్గొనే దమ్ములేక స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇలా డబ్బులతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కొనుగోలు చేయాలని ఇప్పటికే వ్యూహాలు పన్నుతున్నట్లుగా సమాచారం వచ్చిందన్నారు. ఏ ఒక్క అభ్యర్థిని కొనుగోలు చేస్తే యాదగిరిగుట్ట అగ్నిగుండంగా మారుస్తామని చెప్పారు. శవయాత్రలు చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను ఎండగడతామన్నారు. దమ్ముంటే పోటీలో గెలిచినిలవాలన్నారు. ఇలా సిగ్గులేకుండా డబ్బులతో కొనుగోలు చేస్తామంటే చూస్తు ఉదుకునే ప్రసక్తేలేదన్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ పదవి మాదేనని, ఇందుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ ను గెలుచుకుని తీరుతామన్నారు. 11 వార్డుల్లో ఎన్నికలు జరుగుతుండగా 10 వార్డుల్లో పోటీలో నిలిచామని 3 వార్డుల్లో గులాబీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2,3,4,5,7,8,9, 11, 12 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తున్నారని తెలిపారు. అభ్యర్థుల మంచితనంతోపాటు కేసీఆర్ను ప్రజలు కోరుకోవడం, గత ప్రభుత్వ హాయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమ అభ్యర్థులకు గెలుపు బాటలు వేశాయన్నారు. ఈ సారి అన్ని కులాల సముచ్చిత గౌరవం ఇచ్చామన్నారు. మైనార్టీ, ఎరుకల, నాయీ బ్రాహ్మణలు, దొమ్మర, గౌడ్, యాదవ, ఎస్సీ కులస్తులకు సీట్లను కేటాయించామన్నారు. 12 వార్డు అభ్యర్థిగా దొమ్మర కులానికి చెందిన కంసాని కీర్తికి సీటును ఇచ్చామన్నారు. గతంలో ఏ పార్టీ దొమ్మర కులాన్ని గుర్తించలేదన్నారు. దొమ్మర కులానికి చెందిన మహిళా అభ్యర్థిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అక్కను వెల్లగక్కుకున్నారన్నారు. అర్ధరాత్రి సమయంలో ఆమె ఇంటిని పోలీసులను పెట్టించి సోదాలతో ఇబ్బందులకు గురి చేశారన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబ్బులే లక్ష్యంగా ప్రచారం సాగించారన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారన్నారు. ప్రతి ఓటరుకు డబ్బు, మద్యం సరఫరా చేశారన్నారు. మహిళలకు చీరెలు, వెండి వస్తులను ఇచ్చి ఓట్లను దండుకునే ప్రయత్నం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామా అని ప్రజలు భావిస్తున్నారన్నారు. కేసీఆర్ ఉంటేనే మంచిదన్న భావనలో ప్రజలు ఉన్నారన్నారు. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోస్తే కారుగుర్తుకు ఓటేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తే ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. కేసీఆర్ మార్క్ ఓటు అని వారే తమకు చెప్పడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని డబ్బులు తీసుకున్నా ఈ సారి మాత్రం కారుగుర్తుకే ఓటేస్తామని స్పష్టం చేసిన్నట్లు వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ సర్పంచ్ కసావు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు బీమగాని నర్సింహ్మాగౌడ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ముక్కర్ల సతీశ్ యాదవ్, 5వ వార్డు అభ్యర్థి మానుపాటి పరుశరాం, నాయకులు కల్వకోలను సతీశ్ భట్, లింగం, శారాజీ రాజేశ్ యాదవ్, మిట్ట నర్సింగ్, నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### బోనకల్ లో దేశవ్యాప్త సమ్మె విజయవంతం

### సమ్మెలో పాల్గొన్న సిఐటియు, భవన నిర్మాణ, వ్యవసాయ రంగ కార్మికులు, సిపిఎం, సిపిఐ నాయకులు వివిధ కార్మిక సంఘాలు



బోనకల్, ఫిబ్రవరి 12 ::**(నేటి శుభోదయ):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం బోనకల్ మండల కేంద్రంలో అన్ని కార్మిక సంఘాలు ఏకమై దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేశారు.




ఈ సమ్మెకు సిఐటియు, భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు , వ్యవసాయ రంగ కార్మికులు తదితర కార్మిక రంగాలు పాల్గొని దేశ వ్యాప్త సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, సిపిఐ మండల కార్యదర్శి వెంగల ఆనందరావు, ఐద్వా మధిర డివిజన్ నాయకురాలు జొన్నలగడ్డ సునీత మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మికులపై ఉపయోగిస్తున్న ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకొని, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి విధానాల కారణంగా ప్రజా రవాణా రంగాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని, కార్మికుల జీవనోపాధిని రక్షించడానికి కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు ఇవ్వాలని, పోర్టర్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహకార యాప్ ను వెంటనే అమలు చేయాలని, కార్మికులకు ఉపయోగపడే విధంగా మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలని, ఈఎస్ఐ పీఎఫ్




చట్టాలను సవరించి రోడ్డు రవాణా కార్మికులందరికీ వర్తించేలా చేయాలని, ప్రమాద భీమా 10 లక్షలు ఇవ్వాలని, జాతీయ రహదారులపై డ్రైవర్లకు అన్ని సౌకర్యాలతో రోడ్డు పక్కన వసతి సౌకర్యాలు కల్పించాలని, పెట్రోల్ డీజిల్ ధరలు టోల్ చార్జీలను తగ్గించాలని, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల దోపిడీన్ అరికట్టాలని, జాతీయ బ్యాంకుల ద్వారా చిన్నవాహన యజమానులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ దేశవ్యాప్త సమ్మెలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బోయినపల్లి వీరబాబు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, మండల మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, సిపిఎం నాయకులు బిల్లా విశ్వనాథం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాదర్ బాబా (బుజ్జి), వ్యవసాయ కార్మిక సంఘం మదిర డివిజన్ నాయకులు బంధం శ్రీనివాసరావు, అంగన్వాడీల జిల్లా కోశాధికారి రాయల విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు బానోత్ ఉష, బండి జయమ్మ, సత్తు పాటి రాణి , మిరియాల రమాదేవి, టి ఆలిస్, సునీత, రత్నకుమారి, ఆశా వర్కర్లు రావణ సరోజినీ, గద్దె తులసి, గంగుల విజయలక్ష్మి, మరీదు లీలా కుమారి, భవన నిర్మాణ రంగం మండల నాయకులు గుంటి శ్రీను, పరస గాని శ్రీను, భవన నిర్మాణ కార్మికులు పటాన్ చిన్న సైదా తదితర గ్రామాల నుంచి ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, భవన నిర్మాణ కార్మికులు వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ ఉన్నవారికి మాత్రమే కౌంటింగ్ హాల్ లోకి అనుమతి

### వైరా మున్సిపల్ కమీషనర్ యు గురులింగం



వైరా శుభోదయ: వైరా మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయని అందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులకు మున్సిపల్ కమీషనర్ యు గురులింగం ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జరగనున్న ఎన్నికల లెక్కింపు స్థానిక పశువైద్యశాల ఉన్న రైతు శిక్షణా కేంద్రం లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఫలితాలను ,అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు మీడియా పాయింట్ వద్ద ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ హాల్ లోకి అనుమతి ఇస్తామని కమీషనర్ స్పష్టం చేశారు. మొత్తం 20 వార్డుల లెక్కింపు రెండు రౌండ్లలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.1నుండి 10 వ వార్డు వరకు మొదటి రౌండ్ ,11నుండి 20 వ వార్డు వరకు రెండవ రౌండ్ గా ఉంటుందని తెలిపారు. మొత్తం 10 టేబుల్స్ ఏర్పాటు చేశామని, ఒక్కో టేబుల్ కు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,సూపర్వైజర్,మరొకరు నలుగురు ఉంటారని కమీషనర్ తెలిపారు. కౌంటింగ్ ప్రతి టేబుల్ కు సి సి కెమేరాలు ,స్ట్రాంగ్ రూమ్ కు మూడు సి సి కెమేరాలు అమర్చినట్లు మొత్తం 18సి సి కెమేరాలు అమర్చినట్లు ఆయన తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని వైరా ఎస్ ఐ రామారావు ను కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి,అతని ఏజెంట్ ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి నుండి పొందిన ఐ డి కార్డు ద్వారా మాత్రమే లోపలకు రావాల్సి ఉంటుందని కమీషనర్ తెలిపారు.

## గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

### బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో రాష్ట్ర స్థాయిలో ఎంపిక






బోనకల్, ఫిబ్రవరి 12 ::**(నేటి శుభోదయ):** ఖమ్మం పట్టణంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ క్రీడల్లో బాల్ బ్యాడ్మింటన్ లో మధిర నియోజక వర్గం బోనకల్ మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల కళాశాల, పాఠశాల విద్యార్థులు అండర్ 17 అండర్ 19 విభాగం లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతోపాటు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, పిటి కళా సంధ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన మధులత, మనీషా, ఆకాంక్ష, రాజేశ్వరి లను ప్రత్యేకంగా అభినందించారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 12 నేటి శుభోదయ: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట లో వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు సూచించారు. గురువారం జగ్గంపేట సెంటర్ లో ఎస్సై రఘునాధరావు తన సిబ్బంది తో వాహనాలు తనిఖీ నిర్వహించారు. నిబంధనలు పాటించని పలువురికి జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లే డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా సమ్మక్క సారక్క జాతర



ఏన్కూర్,( నేటి శుభోదయ):: ఏన్కూర్ మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారక్క జాతర భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుల వాయిద్యాలతో కళారూపాల ప్రదర్శనలతో ప్రాంగణమంతా మారు మ్రోగింది. భక్తుల రద్దీ పెరగడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెలంగాణ మెడికల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బొర్ర తిరపయ్య జాతర సందర్శించి సమ్మక్క సారక్క వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.



## విస్సన్నపేట కేవిఆర్ ఒకేషనల్ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ




విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి): విస్సన్నపేట మండలంలోని కెవిఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా త్రిబుల్ ఐటీ ఫ్యాకల్టీ ఆదిశేషు పాల్గొన్నారు కె.వి.ఆర్ విద్యా సంస్థ అధినేత చైర్మన్ వెంకటేశ్వరరావు విద్యారంగంలో దినాభివృద్ధి చెందుతూ కోచింగ్ అకాడమీ నుండి జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయటంతో పాటు దీనిలో భాగంగా ఒకేషనల్ విద్యను భాగస్వామ్యం చేయటం సంతోషకరమని ఆయన అన్నారు. ఒకేషనల్ విద్యతో పాటు పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ జాబ్ ట్రైనింగ్ లైఫ్ సిల్క్ తదితర అంశాలలో అనుభవజ్ఞులైన ప్యాకల్టీలచే సెక్షన్ ఇప్పించటం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థినీ విద్యార్థులకు దగ్గలో ఏర్పాటు చేయటం గొప్ప వరశీ అని చెప్పారు ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత కె.వి.ఆర్ మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో ఈ విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరికి తమ ఆశీస్సులను తెలియచేసారు ప్రతిఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ తద్వారా జన్మనిచ్చిన తల్లితండ్రులకు చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు ప్రాఖ్యాతలు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

## 14 నుంచి తీర్థాల సంగమేశ్వర స్వామి జాతర

### అర్ధరాత్రి సంగమేశ్వర స్వామికి తొలి పూజ
### వివిధ జిల్లాల నుండి లక్షలాది భక్తులు వచ్చే అవకాశం
### ఏర్పాట్లు పూర్తి చేసిన రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోనే సుప్రసిద్ధ శివాలయం అయిన తీర్థాల సంగమేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు కొనసాగుతాయని దేవాలయం ఈఓ వేణుగోపాలాచారి తెలిపారు. ఇప్పటికే ఖమ్మం ఆర్డీఓ జి.నర్సింహారావు అధ్యక్షతన వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, మత్స్యశాఖ, మహిళా సంక్షేమ శాఖ తదితర అధికారులతో రెండు దఫాలుగా సమీక్ష జరిగిందన్నారు. ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హైదరాబాద్ తో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి సైతం వేలాది మంది భక్తులు మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా తీర్థాలకు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఇప్పటికే ఖమ్మం రూరల్



తాసీల్దార్ రాంప్రసాద్ నిరంతరం దేవాలయ ఈఓ తో కలిసి పర్యవేక్షణ చేస్తున్నారు. ట్రాఫిక్ ఇతర సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు గాను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ ముష్కారాజ్ రూట్ మ్యాప్ లను తయారుచేసి సిబ్బందికి అవగాహన కల్పించారు. భక్తులకు అవసరమైన స్నాన ఘట్టాలు, నీటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచినట్లు దేవాలయం సిబ్బంది తెలిపారు. 14వ తేదీ అర్ధరాత్రి తొలి పూజ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 15వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు స్వామివారి కల్యాణం మహోత్సవ ఘట్టం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## లోంక రామలింగేశ్వర స్వామి ఉపా దేవాస్థానంలో దీపోత్సవ కార్యక్రమం ప్రారంభం



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 12.: సిరికొండ మండలంలోని ప్రసిద్ధ మహా క్షేత్రమైన శ్రీ పర్వత వర్ధిని సహిత లోంక రామలింగేశ్వర స్వామి మహాక్షేత్రం యందు మహా శివరాత్రి ఉత్సవాల భాగంగా ఉప దేవస్థానంలో దీపోత్సవంతో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 15,16,17 తేదీలలో శ్రీ పర్వత వర్ధిని సహిత లోంక రామ లింగేశ్వర స్వామి మహాక్షేత్రంలో మూడు రోజులపాటు జాతర మహోత్సవలు నిర్వహించనున్నారు. గ్రామంలో జరిగే పల్లకి సేవలో గ్రామస్తులు పాల్గోని ఉత్సవాలను విజయవంతం చేయలని కోరారు.

## రాజానగరం నియోజకవర్గంలో పలువురికి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్ లను అందజేసిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన పలువురికి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి.. అందజేశారు. గురువారం ఆమె లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్ లను పంపిణీ చేశారు. వాటిలో షేక్ మీరావలికి రూ. 32,541లు, చెరుకూరి చిన్న వీర్రాజుకి రూ. 35,000 లు, పుట్టా సత్యవతికి రూ. 23,920 లు, ఇంకా పలువురికి చెక్ లను అందజేశారు. అలాగే నియోజకవర్గంలో పలు



గ్రామాల్లో పర్యటించి బాధితులకు వెంకటలక్ష్మి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం , బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ భేటీ..!!

### రాజానగరం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రం అందజేత..
### సత్యసాయి డ్రింకింగ్ వాటర్ పథకాన్ని సక్రమంగా నిర్వహించేందుకు నిధుల మంజూరు కొరకు వినతి
### కోరుకొండ రైతుల ఈనాం భూముల సమస్యను పరిష్కరించాలి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ భేటీ అయ్యారు. గురువారం అసెంబ్లీ సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.. మరోసారి రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. రాజానగరం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ పథకం పునరుద్ధరించి ప్రజలకు మంచినీటి సరఫరా అయ్యేలా చూడాలని కోరారు . శ్రీ సత్యసాయి తాగునీటి పథకం (ఎస్.ఎస్.సి. వాటర్ స్కీం) ద్వారా గోదావరి నీటి సరఫరాలో అంతరాయాలు తరచుగా సమస్యగా మారుతున్నాయి. వర్కర్లకు వేతనాలు చెల్లించకపోవడం, నిర్వహణ లోపాలు, మరియు నిధుల కొరత కారణంగా పైపులైన్ల ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరా నిలిచిపోతోంది. పథకం కొనసాగింపునకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని , ఈ పథకం సమర్ధవంతంగా నిర్వహించడానికి ఆల్టర్ నేటివ్ ప్రతిపాదనలు రూపొందించడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సీతానగరం,గోకవరం, కోరుకొండ, రాజానగరం మండలాల్లోని 74 హేబిటేషన్లకు ఈ పథకం ద్వారా మంచినీరు సరఫరా అవుతుంది .రాజానగరం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు, రూ.681.90 కోట్లతో ప్రతిపాదించిన అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును మంజూరు చేయాలని, దీనికోసం =జొ జల జీవన్ మిషన్ ద్వారా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ప్రాజెక్టు మంజూరుతో రాజానగరం నియోజకవర్గంలో తాగునీటి సమస్య పూర్తిగా తీరుతుందని తెలిపారు .నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో అంతర్గత పుంత రోడ్లు మరియు గ్రావెల్ రోడ్ల కోసం రూ.95.5 కోట్లు, అలాగే అంతర్గత జజ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.125 కోట్లు కేటాయించాలని విన్నవించారు. నియోజకవర్గం లో నిలిచిపోయిన ఎం.డి.బి. రోడ్డు ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కోరారు. మొదటి దశలో తక్కువ శాతం పనులు జరిగాయని , మిగిలి పోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని కోరారు. ఎం.డి.బి. పథకం క్రింద కాపవరం- ముగ్గళ్ళ రోడ్డు , చినకొండేపూడి- చీపురుపల్లి రోడ్డు , రాజానగరం-



గాదరాడ రోడ్డు పనులు ఆగిపోవడం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు . కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన సుమారు 1,200 ఎకరాల ఇనాం భూములు 22ఏ (నిషేధిత) జాబితాలో ఉన్నాయి. 72 మంది సేవాదార్లకు అప్పట్లో కేటాయించిన ఈ భూములను ఆలయ ఆస్తులుగా పరిగణిస్తూ, క్రయవిక్రయాలపై నిషేధం విధించారు. ఈ భూముల సమస్య పరిష్కారం చేయాలనీ కోరారు .

## రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

### అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా? అర్హులందరికీ న్యాయం
### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో జి. మల్సూర్లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర, జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ, మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## జోరుగా, హుషారుగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9వ వార్షికోత్సవం

గార్లదిన్నె, నేటి శుభోదయ ::: శింగనమల మండలంలోని లోలూరు గ్రామ సమీపంలో, హర్ష టయోటా ఎదుట ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు, ఉపాధ్యాయులతో





కళకళలాడింది. పండుగ వాతావరణంలో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. సింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య, టూ టౌన్ సీఐ శ్రీకాంత్, ఎస్సై విజయ్ కుమార్, పాఠశాల సీఈఓ ప్రతాప్ రెడ్డి, జీఎం రామసుబ్బారెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### శ్రద్ధతో చదివితేనే విజయం : డీఎస్పీ శ్రీనివాసరావు

విద్యార్థులు శ్రద్ధతో చదివితేనే ప్రయోజకులవుతారని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేలా మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ప్రతి రోజు పాఠశాలకు హాజరవుతూ, స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని పేర్కొన్నారు.

### చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : సీఐ కౌలుట్లయ్య

చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపితే మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

### విలువలతో కూడిన విద్యే నిజమైన విద్య : సీఈఓ ప్రతాప్ రెడ్డి

తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, నైపుణ్యమైన



అధ్యాపక బృందం, సౌకర్యవంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.

### పది ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించాలి

పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పోటీ భావనతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

### విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : ఏజీఎం శంకర్ నారాయణ

క్రమశిక్షణకు నిదర్శనమే హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని పేర్కొన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలవరచుకోవాలని సూచించారు. విద్యను సవాల్గా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి

యాన్యువల్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగు, హిందీ



పాటలకు నృత్యాలు, ఆటపాటలతో ప్రేక్షకులను అలరించారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నగరిలో ర్యాలీ అనంతరం మానవ హారంతో నిరసన

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

నేటి శుభోదయ. చిత్తూరు జిల్లా నగిరి : నగరిలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ల అమలు ప్రక్రియ రద్దు చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంహరించు కోవాలని కోరుతూ నగరి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు మురళి సుజాత హంస కస్తూరి అధ్యక్షతన ర్యాలీ అనంతరం టవర్ క్లాక్ సెంటర్ దగ్గర మానవ హారం నిర్వహించడం జరిగింది. లేబర్ కోడ్లను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఓం శక్తి గుడి దగ్గర నుంచి ర్యాలీగా ప్రారంభించి లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, స్కీం కార్మికులైన ఆశ అంగన్వాడీ మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించి పని భారం తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ల సేవలో నిమగ్నమైన కేంద్ర ప్రభుత్వం కష్టజీవులకు, కార్మికులకు నష్టం చేకూర్చేలా కొత్తగా




4 లేబర్ కోడ్లను ప్రవేశపెట్టిందని, ఇవి అమలు జరిగితే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకై ప్రశ్నించే హక్కు కూడా కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్రోద్యమ కాలం నాటి చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఆర్థిక ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మిక వర్గం కష్టజీవులు అంగీకరించరని హెచ్చరించారు. కార్మికులకు కనీస వేతనం దేశవ్యాప్తంగా ఉన్న స్కీం కార్మికులు (ఆశ అంగన్వాడీ మధ్యాహ్నం భోజనం పథకం) మహిళా కార్మికులకు వేతనాలు పెంచాలని , కనీస వేతనం కింద రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఆటో, హమాలీ, బిల్డింగ్ వంటి అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేసి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పని చేయు శానిటేషన్ కార్మికులను సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలని హాస్పిటల్స్ శానిటేషన్ కార్మికులకు గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జీవోలు 680,, 549 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమారై వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత ఏఐటియుసి పట్టణ నాయకులు మురళి భాష రవి శేఖరు సుబ్రహ్మణ్యం సతీష్ నాగరాజు రాజేంద్ర ఎస్ పాదం విజయ్ సురేష్ మస్తాన్ ఏసు లాజర్ కస్తూరీ నగోమీ హంస సూర్యప్రభ వేణి ఆరంజ్ శాంతి ఉషారాణి పవిత్ర విజయలక్ష్మి కోకిల దివ్యభారతి లోకేశ్వరి పవిత్ర షీబా ఆశాలు మున్సిపల్ కార్మికులు గ్రీన్ అంబాసిడర్ హాస్పిటల్ కార్మికులు అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఆటో వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మాస్టర్ అథ్లెటిక్స్ బ్రిక్స్ వాక్ లో రెండో స్థానం సాధించిన డి.రామకృష్ణ

### రామకృష్ణను ఘనంగా సత్కరించి అభినందించిన (వకీల్ సాబ్) బి. బాబురావు



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ జనవరి 12; నేటిశుభోదయ: జనవరి 29వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో జరిగిన జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో బ్రిస్క్ వాక్ లో జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించిన పలనాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామానికి చెందిన యువకుడు దుబ్బల రామకృష్ణ ని మాచర్ల పట్టణ జనసేన నేత, (వకీల్ సాబ్) బత్తుల బాబూరావు, మాచర్ల పట్టణం లోని తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో జరిగిన మాస్టర్ బ్రిస్క్ వాక్ లో భారతదేశ స్థాయిలో రెండవ స్థానంలో విజయం సాధించిన రామకృష్ణ ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి 8న పంజాబ్ లో జరిగే 42 కిలో వమీటర్ల మారతాన్ రేసులో కూడా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో సింగపూర్లో జరగనున్న డిస్క్ వాక్ పోటీలో కూడా పాల్గొని భారతదేశం యొక్క ప్రతిష్టను పెంపొందించే విధంగా ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత పోకూరి కాశీపతి, జనసేన కార్యకర్తలు బత్తుల శివ, బత్తుల హనుమంతరావు, కొమ్ము రాజు, రాము మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి ఉద్యోగ భద్రత కొరకు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 12.: భీమ్ గల్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడు వల్ల కార్మికులకు కనీస వేతనాలు అమలు జరగడం లేదని జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు ఆరోపించారు. అంగన్ వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించలేదన్నారు. కార్మిక చట్టాలను వర్తింపజేయకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

## తహసిల్దార్ కి మధ్యాహ్న భోజన కార్మికుల వినతి



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి12.: కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 రకాల కార్మిక చట్టాలను పునరుద్దరించి 4 లేబర్ కోడ్ లను రద్దు చేయలని ధర్పల్లి తహసిల్దార్ టి. శాంతకు కార్మికులు వినతిపత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించిన వారిని పనిలో పెట్టుకోవాలన్నారు. పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్స్, స్కావెంజర్స్ కునేరుగా వేతనం ఇవ్వలన్నారు.

## ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు 462.58కోట్లు.. అత్యధికం అమెరికాకే

న్యూఢిల్లీ : గత నాలుగేళ్లుగా (2021-2025)ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల కోసం అక్షరాలా రూ. 462.58కోట్లు ఖర్చు చేసింది. 2021-2025 మధ్య ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శించారు. వీటిలో అత్యధికంగా ఖర్చు చేసింది అమెరికా పర్యటనలకే. మొత్తం వ్యయంలో 16శాతం (74.4కోట్లు) నాలుగుసార్లు అమెరికా సందర్శనలకు ఖర్చు చేశారు. వ్యయం పరంగా జపాన్, ఫ్రాన్స్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్, ఫ్రాన్స్‌ల కోసం మొత్తం వ్యయంలో సుమారు 9శాతం ఖర్చు చేశారు. 2025లో ఫ్రాన్స్ సందర్శన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలవనుంది. ప్రధాని మోడీ ఒక్కరే వెళ్లిన ఈ పర్యటన కోసం సుమారు 25.5కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ.22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ.19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు. దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఈ పర్యటనలు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నప్పటికీ.. దేశంలో ఓ వైపు ఇప్పటికీ ఆహారం, వసతి కోసం ఇబ్బందిపడుతుండటం గమనార్హం. ఈ సందర్శనల కోసం వినియోగించే ప్రభుత్వ వ్యయాన్ని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికోసం ఖర్చు చేయాలని పలువురు మేథావులు, నిపుణులు పేర్కొంటున్నారు.విదేశీ ప్రయాణాల కోసం అత్యధదిక వ్యయంపై ప్రతిపక్షాలు గతంలో ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే.

## వీధుల నుండి పార్లమెంటు వరకు, పోరాటం కొనసాగుతుంది : ఖర్గే

న్యూఢిల్లీ : వీధుల నుండి పార్లమెంటు వరకు, తమ పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హెచ్చరించారు. కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మె కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది సమ్మెలో భాగస్వామ్యమయ్యారు. గురువారం కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. వీధుల నుండి పార్లమెంటు వరకు, తమ పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ వాణిజ్య ఒప్పందం, కార్మిక చట్టాలు, మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని లాక్కోవడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ట్రేడ్ యూనియన్లు, రైతులు, కార్మికులు వీధుల్లో ఆందోళన చేపట్టారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ''లక్షలాది మంది శ్రమిస్తున్న రైతులు, కార్మికులు మరియు కార్మికుల భవిష్యత్తును తాకట్టు పెట్టిన ప్రజా వ్యతిరేక 'ట్రాప్ డీల్'ను మేము గట్టిగా వ్యతిరేకిస్తున్నాము. విదేశీ ఒత్తిడికి లంగి, మోడీ ప్రభుత్వం దేశంలోని కోట్లాది మంది యువత జీవితాలను దెబ్బతీసింది'' అని మండిపడ్డారు. ''అబ్కీ బార్ ట్రంప్ సర్కార్'' అని నినాదాలు చేసిన వారు భారతదేశ జాతీయ ప్రయోజనాలకు హాని కలిగించారని, దీనికి అతిపెద్ద వ్యతిరేకత మన కార్మికులు, చిన్న వ్యాపారులు మరియు సామాన్య ప్రజల నుండి వస్తుందని ఖర్గే అన్నారు. ''వీధుల నుండి పార్లమెంటు వరకు, మా పోరాటం కొనసాగుతుంది'' ఖర్గే హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులను ప్రయోజనాలను విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రధాని వారి గురించి ఆలోచిస్తారా లేదా ఇప్పటికీ కార్మికులు, రైతులు తమ చేతుల్లోనే ఉన్నారంటూ కూర్చుంటారో అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# 'స్టార్ట్'కి చెదలు!



అడిగేవారు లేకపోతే, జవాబుదారీతనం కొరవడితే... ఎక్కడైనా ఇష్టారాజ్యం తప్పదు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు అలాగే వ్యవహరిస్తున్నాయి. ఎవరేమనుకుంటే ఏమిటన్నట్టు రెచ్చిపోతున్నాయి. అణ్వాయుధాల వల్ల భూగోళానికి పెను ముప్పు ఏర్పడుతుందని ప్రపంచ ప్రజానీకం దశాబ్దాల పాటు ఒత్తిళ్లు తెచ్చిన పర్యవసానంగా ఆ రెండింటి మధ్యా 1991లో మొదటిసారి వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు(స్టార్ట్)--1 ఒప్పందం కుదిరింది. దాని స్థానంలో 2010లో 'న్యూ స్టార్ట్' ఒప్పందం సాకారం కాగా, దానికి ఈనెల 5తో నూకలు చెల్లాయి. ఆ విషయంలో మళ్లీ చర్చలు మొదలెట్టాలని, సాధ్యమైనంత త్వరగా ఒప్పందానికి రావాలని రెండేళ్లుగా పలువురు నిపుణులు, ప్రపంచ శాంతిని కాంక్షించేవారు విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. కానీ అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉలుకూ పలుకూ లేకుండా ఉండిపోయారు. ఆయన స్థానంలో నిరుడు జనవరిలో వచ్చిన డోనాల్డ్ ట్రంప్‌కు సైతం ఈ సంగతి తెలుసు. దాన్ని గురించి మీడియా ప్రశ్నిస్తే 'ముగిసిపోతుందా...పోనీయండి. దాని స్థానంలో మరొకటి కుదుర్చుకుంటాం' అన్నారే తప్ప ఇంతవరకూ ఆ దిశగా చర్చల కోసం చేసిందేమీ లేదు. కొత్త ఒప్పందానికి సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ అడపా దడపా చెప్పకపోలేదు. కానీ ఉక్రెయిన్‌లో ఆయన సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం ఆ మాటల్లోని చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేసింది. అమెరికా పోకడలూ దానికి భిన్నంగా ఏమీలేవు. 'న్యూ స్టార్ట్' ముగియటంతో ఇరుపక్షాలనూ కట్టిపడేసే అంతర్జాతీయ ఒప్పందమేదీ ఉనికిలో లేకుండా పోయింది. ఇకపై రెండు అగ్రరాజ్యాలూ ఆయుధాలు పోగేసుకున్నా, పరస్పరం కయ్యానికి కాలు దువ్వుకున్నా, అణ్వాయుధాల్ని ప్రయోగించే సాహసం చేసినా... ప్రపంచమంతా నిస్సహాయంగా చూస్తూ ఉండక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. రెండు దేశాలకూ, వాటిని సమర్థిస్తున్నవాటికీ జవాబుదారీతనం, భయభక్తులు, వెరపు వంటివి మాయ మయ్యాయి. ఒకప్పుడు ప్రపంచం ఇంతకన్నా కాస్తయినా మెరుగ్గా ఉండేదనటానికి వ్యూహాత్మక ఆయుధాల పరిమితి ఒప్పందం(సాల్ట్) గురించిన చర్చలే ఉదాహరణ. ఆ ఒప్పందం సాకారం కాలేదు. ఒకవేళ అలా అయినా దానివల్ల పెద్దగా ప్రయోజనం ఉండేది కాదు. ఎందుకంటే అప్పటికే ఇరు దేశాలూ పోగేసుకున్న ఆయుధాలు ఇక పెరగకుండా చూడటం తప్ప ఆ చర్చలు సాధించేది పెద్దగా ఏమీ ఉండేదికాదు. కానీ అంతకన్నా మెరుగైన 'స్టార్ట్--1' కుదిరింది. అణ్వాయుధం, లేదా వేరే బాంబును మోసుకెళ్లే సామర్థ్యమున్న క్షిపణులను (వార్‌హెడ్‌లను) 6,000కు తగ్గించటం, వాటి లాంచర్ల (వాహనాల) సంఖ్యను 1,600కు కుదించటం అది సాధించిన ఘనవిజయం. 2010లో కుదిరిన 'న్యూ స్టార్ట్' కూడా చెప్పుకోదగ్గ ముందడుగు. దానివల్ల వార్‌హెడ్‌ల సంఖ్య 1,550కి, లాంచర్ల సంఖ్య 700కు తగ్గాయి. పరస్పరం డేటా మార్పిడి, నోటిఫికేషన్ల విడుదల, క్షిపణుల్ని మోహరించిన ప్రాంతాల తనిఖీలకు అనుమతించటం అందులో ఉన్నాయి. నిజానికి ఈ రెండింటికీ మధ్య 1993లో 'స్టార్ట్--2' గురించి చర్చలు సాగాయి. బహుళ సంఖ్యలో వార్‌హెడ్‌లను ప్రయోగించగల క్షిపణులను నిషేధించాలన్నది ఈ చర్చల ఆంతర్యం. కానీ ఎలాంటి ఫలితమూ లేకుండా ముగిసిపోయాయి. ఇప్పటికే అమెరికా, రష్యాల మధ్య చడీచప్పుడూ లేకుండా ఆయుధ పోటీ సాగుతోంది. తమదగ్గరున్న అణ్వాయుధాలకు కృత్రిమ మేధ(ఏఐ)ను జతచేసి, వాటి శక్తిని అనేక రెట్లు పెంచుకుంటున్నాయి. గంటకు 6,437 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగల రకరకాల క్షిపణులు వచ్చేశాయి. వాటిని విడివిడిగా గురిచూసి కొట్టడం అసాధ్యమని తేలాకే ట్రంప్ 'గోల్డెన్ డోమ్' పేరుతో కొత్త పాట అందుకున్నారు. ఆ 'బంగారు గుమ్మటం' అమెరికాను ఎంతవరకూ రక్షిస్తుందో నిజంగా ఏమైనా జరిగితే తప్ప ఎవరికీ తెలియదు. మొత్తానికి ఇద్దరి వద్దా అటూ ఇటూగా చెరో 5,000 అణ్వాయుధాలున్నాయి. మిగతా దేశాలన్నిటివద్దాఅందులో సగం కూడా ఉండవు. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే కొత్త ఒప్పందం కుదుర్చుకోవాలని ప్రపంచ ప్రజానీకం, ముఖ్యంగా ఆ రెండుదేశాల్లోనిప్రజలూతీవ్రంగా ఒత్తిళ్లు తీసుకురావాలి. లేనట్టయితే ప్రపంచం క్షణక్షణ గండంగా బతుకీడ్చక తప్పదు.

## అసమానతలు పెరుగుతున్న ప్రపంచం.. ఇది అభివృద్ధేనా?



'సమాజం ఎంత అభివృద్ధి చెందితే, అసమానత అంత తగ్గాలి' అనేది సాధారణ అంచనా. కానీ 21వ శతాబ్దపు ప్రపంచ వాస్తవం దీనికి విరుద్ధంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అపూర్వంగా విస్త రించినప్పటికీ ఆదాయం, సంపద, అవకాశాలు, సాంకేతికత, రాజకీయ ప్రభావం ఇలా అన్ని రంగాల్లోనూ ధనికులు, పేదల మధ్య అంతరం విస్తరిస్తోంది. ఈ అసమానత కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఇది సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య స్థిరత్వం, మానవ గౌరవంతో ముడిపడిన మౌలిక సమస్య.. ఈ సమస్యలు తీరాలంటే ప్రపంచానికి మానవ గౌరవాన్ని నిలబెట్టే అభివృద్ధి నమూనా అవసరం.. ప్రపంచ అసమానత తీవ్రతను గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం, ప్రపంచ జనాభాలోని 10 శాతం మంది, మొత్తం సంపదలో దాదాపు మూడు వంతులు కలిగి ఉన్నారు.. దిగువ 50 శాతం ప్రజల వద్ద స్వల్ప సంపద మాత్రమే ఉంది. ఇది మార్కెట్ శక్తుల సహజ ఫలితంగా కాకుండా, మూలధన ఆధారిత వ్యవస్థలు శ్రమ ఆధారిత ఆదాయాన్ని మించి వేగంగా పెరు గుతున్నదానికి సంకేతం.

### ప్రపంచ స్థాయి అసమానత..

థామస్ పికెట్టి పేర్కొన్నట్లుగా, మూలధన లాభాల వృద్ధి రేటు, ఆర్థిక వృద్ధి కంటే ఎక్కువగా ఉన్నంత కాలం అసమానత పెరుగుతూనే ఉంటుంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో మూలధనం ప్రధాన శక్తిగా మారింది. భూమి, ఆస్తులు, పెట్టుబడులు కలిగినవారు తమ సంపదను తరతరాలుగా పెంచుకుంటున్నారు. ఇక ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం వంటివి అధిక నైపుణ్యం ఉన్నవారికి లాభం చేకూర్చగా, తక్కువ నైపుణ్యం ఉన్న కార్మికులను వ్యవస్థ నుంచి బయటకు నెట్టేస్తోంది. అనేక దేశాల్లో పన్ను విధానాలు అసమానతను తగ్గించడంలో విఫలమవుతున్నాయి. వినియోగ పన్నులు పేదల ఆదాయాన్ని కుదించగా, మూలధన లాభాలకు ఇచ్చే రాయితీలు ధనికులను మరింత బలపరుస్తున్నాయి. విద్య, ఆరోగ్యం వంటి మానవ మూలధన రంగాల్లో పెట్టుబడి లోపం సామాజిక అభివృద్ధిని పరిమితం చేస్తోంది.

### పేదరికం చారిత్రక మూలాలు..

పేదరికం చరిత్ర మానవ నాగరికత చరిత్రతో సమానంగా ఉండేంత పురాతనమైంది. వ్యవసాయం ప్రారంభమైన తర్వాత భూమి యాజమాన్యం కొద్దిమందిలోనే కేంద్రీకృతమైంది. సామంత విధానం, బానిస వ్యవస్థలు శ్రమ దోపిడీని వ్యవస్థీకృతం చేశాయి. పరిశ్రమల విప్లవం తరువాత ఉత్పత్తి పెరిగినా, లాభాలు మూలధన యజమానులకే చేరాయి. ఇక వలస పాలన దేశాల్లో స్థానిక ఆర్థిక వ్యవస్థలను నాశనం చేసి దీర్ఘకాలిక పేదరికానికి బీజం వేసింది. ఈ చారిత్రక కారణాలన్నీ కలిసి పేదరికాన్ని ఒక తాత్కాలిక సమస్యగా కాకుండా, వ్యవస్థాత్మక సమస్యగా మార్చాయి. పేదలు పేదరికం నుంచి బయటపడలేకపోవడానికి ప్రధాన కారణం అవకాశాలు లేకపోవడం. పేద కుటుంబాల్లో పుట్టినవారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక భద్రత లభించదు.. ఫలితంగా వారు తక్కువ ఆదాయ ఉపాధుల్లోనే పరిమితమవుతారు.. ఇది తరతరాలుగా కొనసాగుతూ 'పేదరిక చక్రం'గా మారుతుంది. కులం, లింగం, ప్రాంతీయ వివక్షలు ఈ పరిస్థితిని మరింత బలపరుస్తున్నాయి. అనధికార రంగాల్లో పనిచేసే కోట్లాది మంది భీమా, పెన్షన్ వంటి రక్షణ లేకుండా జీవిస్తున్నారు. అప్పుల ఉచ్చు కూడా పేదరికం నుంచి బయటపడే మార్గాన్ని మూసేస్తోంది.

### పరిష్కార మార్గాలు..

భారతదేశం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందింది. తీవ్రమైన పేదరికం తగ్గిన ప్పటికీ, గ్రామీణ, పట్టణ విభజన, వ్యవసాయంపై అధిక ఆధారపడటం, విద్యా నాణ్యతలో వ్యత్యాసాలు ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధి హామీ పథకాలు, సంక్షేమ పథకాలు, ఆహార భద్రత పథకాల ద్వారా పేద రికాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచంలోని కొన్ని దేశాలు అసమానతను సమర్థవంతంగా ఎదుర్కొన్నాయి. నార్డిక్ దేశాలు అధిక పన్నులు వసూలు చేసి, ఉచిత విద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ సమాన అవకాశాలను కల్పి స్తున్నాయి. బ్రెజిల్ వంటి దేశాలు పేద కుటుంబాలకు షరతు లతో నగదు సహాయం అందిస్తూ మానవ మూలధనాన్ని బలపరిచాయి. ఈ అనుభవాలు నేర్పేది ఏమిటంటే, మార్కెట్ వృద్ధితో పాటు బలమైన ప్రభుత్వ జోక్యం అవసరం. ప్రగతిశీల పన్నులు, సామాజిక భద్రత, మానవ మూలధనంలో పెట్టుబడి ఇవన్నీ కలిసి పనిచేయాలి.

### ఇది నిజమైన అభివృద్ధి కాదు..

ప్రపంచంలో పేదరికం తగ్గాలంటే మానవ గౌరవాన్ని నిలబెట్టే అభివృద్ధి నమూనా అవసరం. పెరుగుతున్న అసమానత ఆధునిక ప్రపంచానికి అతిపెద్ద ముప్పుల్లో ఒకటి.. ఇది కేవలం ఆర్థిక గణాంకాల సమస్య కాదు.. ఇది సామాజిక స్థిరత్వం, ప్రజాస్వామ్య విశ్వసనీయత, మానవ గౌరవానికి సంబంధించిన సమస్య. సరైన పన్ను విధానం, నాణ్యమైన విద్య, ఆరోగ్యం, విస్తృత ఉపాధి అవకాశాలు, సమర్థవంతమైన సంక్షేమ వ్యవస్థలు అమలైతే అసమానతను తగ్గించవచ్చు. అభివృద్ధి కొద్దిమందికి మాత్రమే పరిమితమైతే అది నిజమైన అభివృద్ధి కాదు. సమానత్వం, న్యాయం, అవకాశాల సమాన పంపిణీతో కూడిన వృద్ధే సుస్థిరమైన అభివృద్ధి. అదే 21వ శతాబ్దపు నిజమైన విజయం.

## యూజీసీ కొత్త నిబంధనలు.. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనా?

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తీసుకొచ్చిన కొత్త 'వివక్ష వ్యతిరేక' (యాంటీ డిస్క్రిమినేషన్) నిబంధనల చుట్టూ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ చర్చ ఒక చట్టం మంచిదా చెడ్డదా? అనే పరిమితిలో లేదు.. ఇది సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ ఉద్దేశాలు, భయాలు, అనుమానాలు అన్నీ కలగలిసిన ఒక పెద్ద వాదనగా మారింది. ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్లు, 24 గంటల్లో విచారణ వంటి నిబంధనలు ఇందులో ఉన్నాయి.. ఈక్వల్ ఆపర్చునిటీ కమిటీల ఏర్పాటు ద్వారా జనరల్ కేటగిరీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, ఇది 'యాంటీ-మెరిట్' చట్టమని వాదనలు ఉన్నాయి. ఒకవైపు, అణగారిన వర్గాల విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఎదుర్కొంటున్న కుల వివక్షను ఎవరూ ఖండించలేరు.. దళిత, ఆదివాసీ, ఓబీసీ విద్యార్థులు ప్రవేశాల నుంచి పరీక్షల జరిగి మూల్యాంకనం వరకు, హాస్టల్ జీవితం నుంచి పరిశోధన మార్గదర్శకత్వం వరకు వివక్షను ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు ఎన్నో ఏళ్లుగా వినిపిస్తున్నాయి. 'రోహిత్ వేముల, పాయల్ తాడ్వీ' వంటి విషాద ఘటనలు ఈ సమస్యను దేశం ముందు ఉంచాయి.




### వివక్షపై పోరులో ఇంత నిబద్ధతా?

ఈ నేపథ్యంలోనే యూజీసీ యాంటీ డిస్క్రిమినేషన్ వ్యవస్థను బలపరచాలనే ఉద్దేశంతో కొత్త నిబంధనలు తీసుకువచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హక్కులను అమలు చేయడానికే ఇవి అవసరమని మద్దతుదారుల వాదన.. రాజకీయ కోణం కూడా ఈ వివాదంలో కీలకం అయింది. రోహిత్ వేముల చట్టం గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వెంటనే, దానికి కౌంటర్‌గా ఈ నిబంధనలు వచ్చాయా? అనే అనుమానాలు ఉన్నాయి. ఇది నిజంగా అణగారిన వర్గాల రక్షణ కోసమా, లేక రాజకీయ 'డైవర్షన్' లో భాగమా ! అనే సందేహం కూడా వ్యక్తమవుతోంది. అయితే, రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హక్కులను వాస్తవంగా అమలు చేయడానికే ఇవి అవసరమని మద్దతుదారులు వాదిస్తున్నారు.

### జనరల్ కేటగిరీ వర్గాల భీతి..

మరోవైపు, ఈ నిబంధనలపై కొంతమంది విద్యార్థులు, అధ్యాపకులు, ముఖ్యంగా జనరల్ కేటగిరీకి చెందిన వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. "వివక్ష" అనే నిర్వచనం చాలా విస్తృతంగా ఉంటే, చిన్న విషయాలకే కేసులు పెట్టే పరిస్థితి వస్తుందా! అనే భయం వారిలో ఉంది. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం విషయంలో తప్పుడు కేసుల దుర్వినియోగంపై చర్చ జరిగిన నేపథ్యం గుర్తుకు తెస్తున్నారు. అదే విధంగా యూజీసీ నిబంధనలు కూడా అమల్లోకి వస్తే, నిరూపణ లేకుండానే చర్యలు, అరెస్టులు జరిగితే విద్యార్థుల భవిష్యత్ ఏమవుతుందనే ప్రశ్నలు వేస్తున్నారు.. ఇది విద్యా వాతావరణాన్ని భయభ్రాంతులకు గురిచేస్తుందా? అనే అనుమానం కూడా ఉంది.

### నిరసన హక్కుపై రివర్స్ గళం..

ఇక్కడ ఇంకొక విరుద్ధత స్పష్టంగా కనిపిస్తుంది. యూజీసీ బిల్లు తీసుకొచ్చినప్పుడు నిరసన తెలిపిన వారిని దేశద్రోహులుగా విమర్శించిన రాజకీయ శక్తులే, ఇప్పుడు ఈ నిబంధనల విషయంలో తమకు నిరసన హక్కు లేదా? అని ప్రశ్నించడంపై విమర్శలు వస్తున్నాయి.. అదే సమయంలో, ప్రభుత్వం స్వయంగా నిబంధనలు రూపొందించి, వాటిపైనే తన మద్దతుదారుల నుంచి నిర సనలు రావడం కూడా గందరగోళాన్ని పెంచుతోంది. 'వాళ్లే చట్టం పెట్టి, వాళ్లే వ్యతిరేకిస్తున్నారా?' అనే ప్రశ్న సహజంగా ఉత్పన్నమవుతోంది.

### కాగితాలకే నిబంధనలు పరిమితమైతే...!

రాజకీయ కోణం కూడా ఈ వివాదంలో కీలకం అయింది. రాహుల్ గాంధీ రోహిత్ వేముల చట్టం గురించి మాట్లాడిన వెంటనే, దానికి కౌంటర్‌గా ఈ నిబంధనలు వచ్చాయా? అనే అనుమానాలు ఉన్నాయి. ఇది నిజంగా అణగారిన వర్గాల రక్షణ కోసమా, లేక రాజకీయ 'డైవర్షన్' లో భాగమా! అనే సందేహం కూడా వ్యక్తమవుతోంది. ఎన్నికల కాలంలో ఇలాంటి అంశాలు తరచూ భావజాల పోరాటాలకు వేదిక అవుతాయన్నది కొత్త విషయం కాదు.. నిజానికి, ఈ సమస్యకు చట్టం ఉందా? లేదా అన్నదానికంటే, అది ఎలా అమలవుతుంది? అన్నదే పెద్ద ప్రశ్న. పాత యూజీసీ నిబంధనలు కూడా కాగితాలకే పరిమితమయ్యాయన్న విమర్శ కూడా ఉంది. ఈ కొత్త నిబంధనలకు కూడా అదే గతి పడితే, వివాదం వృథానే. అదే సమ యంలో, అమలులో అతిగా కఠినత్వం చూపితే, అది మరో రకమైన అన్యాయానికి దారి తీసే ప్రమాదం కూడా ఉంది.

### విద్యావ్యవస్థపై నమ్మకం ప్రధానం..

ఈ నిబంధనలు సమాజాన్ని చీల్చేలా ఉన్నాయని, ర్యాగింగ్ వంటి కీలక అంశాలను చేర్చలేదని, స్పష్టత కొరవడిందని సుప్రీంకోర్టు స్టే విధించింది. 'వివక్ష'కు సంబంధించి నిబంధనలలోని స్పష్టత, కుల ఆధారిత వివక్షను విడిగా నిర్వచించడంపై కోర్టు ప్రశ్నలు లేవనె త్తింది. దీంతో వివాదాస్పద నిబంధనలను సమీక్షించడానికి మోడీ ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రగడకు పరిష్కారం చట్టాన్ని పూర్తిగా తిరస్కరించడంలోనో, సమర్థించడంలోనో లేదు. అణగారిన వర్గాలకు నిజమైన రక్షణ కల్పిస్తూ, నిర్దోషులపై అన్యాయం జరగకుండా సమతుల్యమైన అమలు విధానం అవసరం. స్పష్టమైన నిర్వచనాలు, స్వతంత్ర విచారణ కమిటీలు, అప్పీల్‌కు అవకాశం ఉంటేనే న్యాయం సాధ్యమ వుతుంది. భావోద్వేగాలు, రాజకీయ లాభనష్టాల కన్నా విద్యా వ్యవస్థలో న్యాయం, విశ్వాసం నిలబెట్టడమే అసలైన లక్ష్యం కావాలి. అప్పుడే ఈ నిబంధనలు వివాదానికి కాదు, పరిష్కారానికి దారి తీస్తాయి..

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. ఎప్పటికప్పుడు వీటిని తీసుకోవాల్సిందే..!




మన శరీరంలో కాలేయం అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరం నుండి విషాన్ని బయటకు పంపించడం, శరీర జీవక్రియలను నిర్వహించడం, జీర్ణక్రియకు మద్దతు ఇవ్వడం, శరీరానికి అవసరమైన పోషకాలను నిల్వ చేయడం ఇలా అనేక రకాల విధులను ప్రతిరోజూ నిర్విరామంగా నిర్వర్తిస్తుంది. కాలేయ ఆరోగ్యం ఏ మాత్రం దెబ్బతిన్నా మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. కనుక కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. సరైన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కొన్ని సులభంగా తయారు చేసుకునే పానీయాలను తీసుకోవడం ద్వారా కాలేయాన్ని శుభ్రపరుచుకోవడంతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## నీరు, గ్రీన్ టీ..

కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే నీటిని ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు శరీరం నుండి విషాలు ఎక్కువగా బయటకు తొలగిపోతాయి. అలాగే క్రీమ్, చక్కెర వంటివి లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చేయడంలో సహాయపడతాయి. దీంతో ఫ్యాటీ లివర్, సిర్రోసిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. క్రమం తప్పకుండా గ్రీన్ టీని తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో మనకు దోహదపడతాయి.

## బీట్ రూట్, నిమ్మకాయ..

బీట్‌రూట్ రసం కూడా కాలేయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయానికి ఒక సహజ టానిక్ లాగా పని చేస్తుంది. బీట్‌రూట్ రసంలో ఉండే బీటాలైన్లు, నైట్రేట్లు కాలేయం నిర్విషీకరణ ఎంజైమ్‌లను పెంచుతాయి. బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయ వాపు తగ్గుతుంది. అలాగే ఆకుకూరలు, క్యారెట్లు, సెలెరీ వంటి వాటితో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల కాలేయంలో డీటాక్సిఫికేషన్ ప్రక్రియతో పాటు కాలేయం ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. రోజూ ఒక గ్లాస్ నిమ్మకాయ నీరు తాగడం వల్ల కాలేయం సహజంగా శుభ్రపడుతుంది. నిమ్మకాయ నీరే అని చాలా మంది తేలికగా తీసుకుంటారు. కానీ కాలేయాన్ని శుభ్రపరచడంలో ఇది ప్రభావవంతంగా పని చేస్తుంది. అదే విధంగా ఉసిరికాయ జ్యూస్ కూడా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీనిలో విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మనకు సహాయపడతాయి.

## కొబ్బరి నీళ్లు..

కొబ్బరి నీరు కూడా కాలేయ ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. కొబ్బరి నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది. శరీరానికి కావల్సిన ఎలక్ట్రోలైట్స్, పోషకాలు అందుతాయి. అల్లం శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లం కషాయాన్ని తీసుకోవడం వల్ల వాపు తగ్గి కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీలకర్ర నీరు కూడా కాలేయానికి మేలు చేస్తుంది. జీలకర్ర నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. తద్వారా కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. కాలేయంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ కూడా సమర్థవంతగా జరుగుతుంది. ఇలాంటి సహజసిద్దమైన పానీయాలను తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడడంతో పాటు కాలేయ ఆరోగ్యం కూడా సరిగ్గా ఉంటుంది. ఈ పానీయాలను తాగడం వల్ల మొత్తం శరీరానికి కూడా మేలు కలుగుతుంది.

# బనానా షేక్ లేదా అరటి పండ్లు.. రెండింటిలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?



మన ఆరోగ్యానికి అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయన్న సంగతి మనకు తెలిసిందే. అరటిపండ్లల్లో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు కలుగుతుంది. పేగు ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి సులభంగా జీర్ణమవుతాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అల్పాహారంగా, చిరుతిండిగా లేదా జిమ్ చేసిన తరువాత వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే కొంత మంది అరటిపండును నేరుగా తినడానికి ఇష్టపడరు. అరటిపండ్లతో బనానా షేక్ వంటి వాటిని తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. అయితే అరటిపండ్లను నేరుగా తినడం మంచిదా.. స్నాక్స్ రూపంలో తీసుకోవడం మంచిదా.. అన్న సందేహాలు కూడా మనలో చాలా మందికి వస్తూ ఉంటాయి.

## మిల్క్ షేక్ వద్దు..

అరటిపండును ఏ విధంగా తీసుకోవడం మన ఆరోగ్యానికి, జీర్ణవ్యవస్థకు మంచిదో.. నిపుణులు దీని గురించి ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అరటిపండును ఏ రూపంలో తీసుకోవాలో వ్యక్తి శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అరటిపండును నేరుగా తీసుకోవడం మంచిది. జిమ్ కి వెళ్లే వారు, భారీ వ్యాయామాలు చేసే వారికి క్యాలరీలు ఎక్కువగా అవసరమవుతాయి. కనుక వ్యాయామాలు చేసేవారు అరటిపండును మిల్క్ షేక్ రూపంలో తీసుకోవడం మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఆయుర్వేదం ప్రకారం అరటిపండును నమలి తినడం మంచిదని వారు చెబుతున్నారు. అరటిపండును నమలడం వల్ల లాలాజలంలో ఉండే సమ్మేళనాలు సక్రియం చేయబడతాయి. దీంతో జీర్ణక్రియ సులభతరం అవుతుంది.

## జీర్ణ క్రియకు ఆటంకం..

అరటిపండును నమలడం వల్ల దానిలో ఉండే మొత్తం పోషకాలు శరీరానికి చక్కగా అందుతాయి. అరటిపండుతో స్మూతీ, షేక్ వంటివి చేసి తీసుకోవడం వల్ల దానిని నమలాల్సిన అవసరం లేదు. ఇది జీర్ణవ్యవస్థపై అదనపు భారాన్ని కలిగిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఆయుర్వేదం ప్రకారం రెండు రెండు వేరువేరు పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల శరీర సహజ సమతుల్యం దెబ్బతింటుంది. అరటిపండును పాలతో కలిపి మిక్స్ చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో కఫం పెరుగుతుంది. ఇది సైనస్, జలుబు, అలర్జీ వంటి వాటికి దారి తీస్తుంది. బనానా షేక్ పొట్టలోకి చేరిన తరువాత అరటిపండులో ఉండే మాలిక్, సిట్రిక్ ఆమ్లాలు పాలతో కలిసి పెరుగుగా మారుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. బనానా షేక్ జీర్ణం అవ్వడానికి సమయం పట్టడంతో పాటు పోషకాలను కూడా శరీరం సరిగ్గా గ్రహించదు. కనుక అరటిపండును నేరుగా తీసుకోవడమే మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్యాలరీలు ఎక్కువగా కావాల్సిన వారు అరటిపండును తిన్న రెండు గంటల తరువాత పాలు తాగడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణ సమస్యలు రాకుండా ఉండడంతో పాటు శరీరానికి పోషకాలు కూడా చక్కగా అందుతాయి. పొట్ట సంబంధిత సమస్యలతో బాధపడే వారు బనానా షేక్ ను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# ఐటీ కంపెనీలను వణికిస్తున్న ఆ 'పేరు' మాదే..

అమెరికా ఆధారిత ఏఐ సంస్థ 'ఆంథ్రోపిక్' భారత విస్తరణ ప్రణాళికలు చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అదే పేరుతో పనిచేస్తున్న భారతీయ సంస్థ 'ఆంథ్రోపిక్ సాఫ్ట్‌వేర్'.. తమ బ్రాండ్‌కు గందరగోళం కలుగుతోందని ఆరోపిస్తూ కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం ఈ కేసు భారత కోర్టులో పెండింగ్‌లో ఉండటం వల్ల, దేశంలో ఆంథ్రోపిక్ వ్యూహాత్మక ప్రణాళికలు క్లిష్టతరం అయ్యే అవకాశముంది.

## అమెరికా ఆంథ్రోపిక్ ఎం ఇండియా ఆంథ్రోపిక్

టెక్ క్రంచ్ నివేదిక ప్రకారం.. ఆంథ్రోపిక్ సాఫ్ట్‌వేర్ గత నెలలో కర్ణాటక వాణిజ్య కోర్టులో ఫిర్యాదు దాఖలు చేసింది. 2017 నుంచే తమ సంస్థ "ఆంథ్రోపిక్" పేరును ఉపయోగిస్తోందని, అమెరికా సంస్థ భారత మార్కెట్లో ప్రవేశించడం వల్ల వినియోగదారుల్లో గందరగోళం ఏర్పడుతోందని కంపెనీ పేర్కొంది. స్థానిక సంస్థ తన ముందస్తు వినియోగాన్ని అధికారికంగా గుర్తించాలని, అలాగే మరింత గందరగోళం నివారించేందుకు తగిన ఉపశమనం ఇవ్వాలని కోరుతోంది. అదనంగా, రూ.1 కోటి నష్టపరిహారం కూడా డిమాండ్ చేసినట్లు సమాచారం.





## భారతీయ సంస్థ వాదన ఏమిటంటే..

ఆంథ్రోపిక్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ మొహమ్మద్ అయ్యాజ్ ముల్లా టెక్ క్రంచ్‌తో మాట్లాడుతూ, ఈ ఫిర్యాదు వెనుక ఉద్దేశం ఘర్షణ కాదని, తమ ముందస్తు వినియోగానికి అధికారిక గుర్తింపు పొందడమేనని తెలిపారు. గుర్తింపు లభించకపోతే, చట్టపరమైన పోరాటాన్ని కొనసాగించవచ్చని ఆయన స్పష్టం చేశారు. భారతీయ సంస్థ తమ వెబ్‌సైట్‌లో "ఆంథ్రోపిక్ సాఫ్ట్‌వేర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (అప్లికేషన్ పెండింగ్) ట్రేడ్‌మార్క్" అని పేర్కొంది. ట్రేడ్‌మార్క్ నమోదు ఇంకా పెండింగ్‌లో ఉన్నందున, ఇది నేరుగా ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన కేసుగా పరిగణించబడకపోవచ్చు. అయితే కోర్టు భారతీయ సంస్థకు అనుకూలంగా తీర్పు ఇస్తే, అమెరికా సంస్థ భారతదేశంలో తన పేరును మార్చాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశముంది.

## కేసు ప్రస్తుత స్థితి

జనవరి 20న కోర్టు ఆంథ్రోపిక్ ఇండియాకు సమన్లు జారీ చేసింది. అయితే ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. అంటే, సంస్థ తన కార్యకలాపాలను తక్షణం నిలిపివేయాల్సిన అవసరం లేదు. తదుపరి విచారణ ఫిబ్రవరి 16న జరగనుంది. ఇదిలా ఉండగా, ఆంథ్రోపిక్ ఏఐ భద్రతా విభాగాధిపతి మృణక్ శర్మ రాజీనామా చేశారు. ఇటీవల 'ఎక్స్' (ట్విట్టర్)లో తన రాజీనామాను ప్రకటించారు. తాను వెంటనే కొత్త వెంచర్ ప్రారంభించడం లేదని, తదుపరి నిర్ణయం తీసుకునే ముందు స్వల్ప విరామం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# గుడ్డులోని పచ్చ సొనను తినాలా.. వద్దా.. వైద్యులు ఏమని చెబుతున్నారు..?



మన శరీరానికి కావల్సిన పోషకాలను అందించే ఆహారాల్లో గుడ్డు ఒకటి. దీనిలో ప్రోటీన్స్, ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. గుడ్డును తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. గుడ్డును తీసుకోవడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందని చాలా మంది గుడ్డు తెల్లసొనను మాత్రమే ఆహారంగా తీసుకుంటారు. పచ్చసొనను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వాస్తవమే అయినప్పటికీ గుడ్డు పచ్చసొనను తీసుకోవడం వల్లే మన శరీరానికి ఎక్కువ పోషకాలు అందుతాయని వైద్యులు చెబుతున్నారు. గుడ్డు పచ్చసొనలోనే విటమిన్ ఎ, ఇ, ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు. ఆరోగ్యవంతులు గుడ్డు పచ్చసొనను ఆహారంగా తీసుకోవచ్చని ఇది శరీరానికి శక్తిని అందించే పోషక కేంద్రం లాంటిదని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.

## అనుకున్నంత హానికరం కాదు..

అంతేకాకుండా తాజా పరిశోధనలు గుడ్డు పచ్చసొనలో ఉండే కొలెస్ట్రాల్ మన రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపిస్తుందని తెలియజేస్తున్నాయి. పచ్చసొనను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే అవి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలే అయి ఉంటాయని చెడు కొలెస్ట్రాల్ పై ఇవి ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని వైద్యులు చెబుతున్నారు. గుడ్డు పచ్చసొనను మితంగా తీసుకోవడం వల్ల రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలపై పెద్దగా ప్రభావం ఉండదని గుడ్డు పచ్చసొనలో ఉండే కొలెస్ట్రాల్ అనుకున్నంత హానికరం కాదని వారు తెలియజేస్తున్నారు. పచ్చసొన పోషకాలతో నిండి ఉంటుందని ఇది ఆరోగ్యకరమైనదని వైద్యులు చెబుతున్నారు. గుడ్డు తెల్లసొన ఒక శోథ నిరోధక ప్రోటీన్ అని కేవలం తెల్లసొనను తీసుకోవడం అంత మంచిది కాదని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.

## ఎల్‌డీఎల్, హెచ్‌డీఎల్..

కొలెస్ట్రాల్ గురించి తప్పుడు అభిప్రాయాన్ని కలిగి ఉండడం వల్ల చాలా మంది గుడ్డు పచ్చసొనను ఆహారంగా తీసుకోవడం లేదని వైద్యులు అంటున్నారు. మన శరీరంలో కణ నిర్మాణానికి, హార్మోన్ల ఉత్పత్తికి, మెదడు పనితీరుకు, రోగనిరోధక వ్యవస్థకు కొలెస్ట్రాల్ చాలా అవసరం. దాదాపు 85 శాతం కొలెస్ట్రాల్ ను మన శరీరంలో ఉండే కాలేయమే తయారు చేస్తుంది. కొలెస్ట్రాల్‌లో కూడా తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్ (ఎల్‌డిఎల్), అధిక సాంద్రత కలిగిన లిపో ప్రోటీన్( హెచ్‌డిఎల్) అని రెండు రకాలు ఉంటాయి. ఎల్‌డిఎల్ అధిక స్థాయిల ఉండడం వల్ల ధమనులలో అడ్డంకులు ఏర్పడి, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. కనుక దీనిని చెడు కొలెస్ట్రాల్ అంటారు. హెచ్‌డిఎల్ ని మంచి కొలెస్ట్రాల్ అని అంటారు. ఇది ధమనుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను కాలేయానికి తీసుకెళ్లి శరీరం బయటకు వెళ్లేలా చేస్తుంది.

## ఇవి కూడా అవసరమే..

ఇక శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి గుడ్డు పచ్చసొన కారణం కాదని అధిక సంతృప్త కొవ్వులు ఉండే ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, సరైన ఆహారాన్ని తీసుకోకపోవడం, ధూమపానం వంటి కారణాల వల్లే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని వైద్యులు చెబుతున్నారు. గుడ్డు పచ్చసొనను పూర్తిగా మానేయకుండా దీనిని మితంగా తీసుకుంటూనే సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, శారీరక శ్రమ ఉండేలా చూసుకోవడం, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండడం, ధూమపానం మానేయడం వంటివి చేయడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయని వైద్యులు సలహా ఇస్తున్నారు. గుడ్డు పచ్చసొన ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ దీనిని మితంగా తీసుకోవాలి. అలాగే గుండె జబ్బులు ఉన్న వారు, డయాబెటిస్ రోగులు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు, గౌట్ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు..



మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక డయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

## పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్తాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

## జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. డయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620